

నీ ఉత్తరం అందింది...



కూర్పు: చాగంటి తులసి

చాసో స్ఫూర్తి ప్రచురణలు
విజయనగరం

నీ ఉత్తరం అందింది...

కూర్పు : చాగంటి తులసి

చాసో స్ఫూర్తి ప్రచురణలు

2018

నీ ఉత్తరం అందింది...

Received your letter

- Chaganti Somayajulu

Compiled by Dr. Chaganti Tulasi

మొదటి ముద్రణ : 2018
కాపీలు : 300

ప్రతులకు :

చాగంటి తులసి
పాల్‌నగర్, 3వ వీధి,
విజయనగరం - 535 003, ఆం.ప్ర.
ఫోను : 08922-274787
మొబైల్ : 099633 77672

ఆర్. బాలకృష్ణ
ప్లాట్ నెం. 136, కృష్ణరాజపురం,
విజయనగరం - 535 002, ఆం.ప్ర.
ఫోను : 08922-220465
మొబైల్ : 094401 43488

విశాలాంధ్ర : అన్ని శాఖలు
నవచేతన : అన్ని శాఖలు

ముద్రణ :
ప్రింట్‌పాయింట్,
కోడుగంటివారి వీధి, విజయనగరం.
ఫోన్ : 08922 - 220456

వెల : రూ. **350/-** లు

కలిసి నడిచారు...

చాసో కాగితాల్లో దొరికిన ఈ ఉత్తరాలు చాసో, ఆయన మిత్రులు సాహిత్య సృజనకు చేసిన కృషీ, తపన, పరస్పర సహాయ సహకారాలు, ప్రేమా, గౌరవాభిమానాలు, ప్రోత్సాహ ప్రోద్బలాలు, సమాజంపట్లా తమ రచనల పట్ల నిబద్ధత, దాని బాగోగుల చింతనా, రచనల ప్రచురణకు పడిన తంటాలు, మంచిదారులంట ప్రయాణించిన తీరుతెన్నులు, ఆనాటి వారి భాషా పలుకు బడులు, సరదా చమత్కారాలు, వెటకారాలు వారు సృష్టించిన తెలుగు సాహిత్య చరిత్రకు సాక్ష్యాలు. ఈనాటి యువరచయితలకు మార్గదర్శకాలు.

చాగంటి తులసి

W

నాతోపాటు పుస్తక ముద్రణలో ప్రేమతో శ్రమపడి అందంగా పుస్తకాన్ని తీర్చిదిద్దిన ఆర్. బాలకృష్ణకు,

అనుబంధంలో రచయితల వివరాలు సేకరించడంలో తోడ్పడ్డ జి. ఎస్. చలం, పెనుగొండ లక్ష్మీనారాయణ, కె. మధుసూదన్‌లకు కృతజ్ఞతలు.

– చాగంటి తులసి

M

ఉత్తరాల పేజీలలో కొన్ని...

ఇతరులతో మరి కొన్ని...

No 8 Oliver Road
Mylapore
Madras

Dear [illegible],

[illegible]

No. 8 Olive Road
Mylapore, Madras.

Dear Julu,

నీ ఉత్తరం సంతోషం. నిన్న పోస్టు ఆఫీసుకుపోవడం మనియార్డరు లేదనడం. అప్పలస్వామిగారికి ఉద్యోగం అవటం అధిక సంతోషం. వారికి నా వందనాలు. నాకేమే నా కీర్తి గౌరవం కలుగుతె అదంతా న్యాయంగా నీ నుంచె అని చెప్పి అందుకు నా కృతజ్ఞత వెల్లడి చేసుకుంటున్నా. ఆంగ్లంలో అనేక పుస్తకాలు నాచేత చదివించి నేను వ్రాసేదాన్ని చెప్పగలిగె ఒక విశిష్టత కూర్చావు నీవు నాకు. అమ్మాజికి చదువు చెప్పేందుకు ఎంత శ్రమపడుతున్నావొ, నాచేత పుస్తకాలు ఆంగ్ల పద్యాలు చదివించేందుకు అన్ని తంటాలు పడ్డావు. పడ్డందుకు నీకు నాకు సఫలత కూడా దొరుకుతున్నాది. రేపు బుధవారం నాడు శ్రీశ్రీ పిఠాపురం యువరాజుగారి సమక్షంలో నా 'రుధిరజ్యోతి' చదివి వినిపిస్తున్నా. యువరాజు గారు నా.

(అసంపూర్ణం)

(తర్వాత కాగితాలు దొరకలేదు)

[illegible]

[illegible]

Dear [illegible] garu,

[illegible] And you anticipated [illegible] (R.L.P. [illegible])

All India Radio

15, Alipore Road

Delhi.

[illegible] All India Radio [illegible]

3

[illegible] fondness [illegible]

[illegible]

[illegible]

[illegible]

"Vizianagram has been, and is

the fountain of the much Andhra talent" [illegible]

[illegible] perspective [illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible] announcements [illegible]

[illegible] objective [illegible]

[illegible] Damodar

[illegible]

[illegible]

[illegible]mination [illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

4

[illegible] point [illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible] definite

nothing [illegible] 10-40 [illegible]

[illegible]

[illegible] representative anthology. [illegible]

[illegible]

[illegible] material [illegible]

[illegible]

[illegible]

[illegible] Russian [illegible]

[illegible]

Russian Tass Agency [illegible] Army

[illegible] S.U. [illegible]

[illegible] Soviet Union [illegible]

[illegible]

[illegible]

ఢిల్లీ
నవంబర్ 21

Dear Somayajulu garu,

నేను ఢిల్లీ గ్రామం వచ్చినప్పటి నుంచీ మీకు ఉత్తరం రాయాలని సన్నాహాలు చేశానన్నమాట.

అతిశయోక్తి కానేరదు. నారాయణబాబు చహరా యెలాగైనా సంపాదించండి. నాకు 'నవయుగ' లు ఆలస్యంగానైనా అందుతూనే ఉన్నాయి. ఇటీవల రెండు వారాలవి మిస్సైయాయి. కారణం 'రుచిమానా' (తప్పు చిరునామా) నా సరియైన address

All India Radio
15 Alipore Road
Delhi

న్యూఢిల్లీ అనిగాని All India Radio అని మాత్రమే గాని రాస్తే భూప్రదక్షిణం చేసిగాని ఉత్తరాలు చిరునామాదారుకి అందవు. చేసి కూడా అందవున్నూ. పై అడ్రెసు రామకృష్ణ పరమహంస గారికి అందజెయ్యగోరుతాను. నవయుగ చక్కని ఫక్కీలో నడిపిస్తున్నారు. జర్నలిస్టుగా నేను చెప్పేదేమిటంటే ఇంకా ఎక్కువ వార్తలు (R.DxP. bias తోనే సరి)

Page-2

ఇవ్వాలి. కొంతవరకు విజయనగర జీవితాన్ని కూడా ప్రతిబింబించాలి. నేను వ్రాయవలసిన వ్యాసానికి కొన్ని వాయిదాలు ఇప్పించండి. ఇక్కడ ఇంకా నేను విహ్వాలంగానే వున్నాను. అన్నీ unsettled గా వున్నాయి. బహుశా రెండు మూడు నెలల్లో మా ఆఫీసు న్యూఢిల్లీకి మారవచ్చును. (అప్పుడు మాకు మాస గ్రాసం 200 రూ. కావచ్చు) అప్పలస్వామి గారికి ఇక్కడ external affairs శాఖ (స్వరాజ్యం వస్తే Foreign Office) లో మంచి అవకాశాలు ఉంటవి. ఏ సంగతీ కనుక్కొని విపులంగా వ్రాస్తాను. మొదట్లోనే లేనిపోని ఆశలు కొల్పడం నాకు ఇష్టం లేదు. అవసరమైతే ఆయన ఒక నెల్లాళ్ళపాటు సెలవుపెట్టి ఇక్కడకు

రాగలుగుతారా? మీరు రంగాచార్యులు గారిని కలుసు కుంటున్నారా? నా 'మహాప్రస్థానం' ముద్రణ ఏ స్థితికి వచ్చిందో ? విషయసూచిక జాబితా పంపండని లోగడ ఒక ఉత్తరం ఆయనకి వ్రాశాను. మరి రెండు మూడు Poems ఆయనకి చేర్చాలని, జవాబు లేదు. మీరు కాస్త శ్రమ తీసుకొని పంపుతారా ? వీలయితే పుస్తకమంతా fair copy చేయించి పంపప్రార్ధన. ముద్రణ తగినంత దూరం పురోగమించి ఉన్నట్లయితే చలం గారి

Page-3

"ఉపోద్ఘాతం fair copy చేయించి పంపుతాను. Joyce's ulysses పుస్తకం ఏంచేశారో. నిన్న కపిల కాశీపతి గారితో మన అప్పలస్వామి గారి గురించి అతిగా ఉగ్గడించాను. ఆయన అన్నాడు : Vizianagaram has been, and is the grave of so much Andhra Talent అని. ఈదూరపు Perspective లో నాకు విజయనగరం నిజమైన స్వరూపంతో కనపడుతోంది. ఇక్కడ వాళ్లు ఒకరిద్దరు నాది విశాఖపట్టణం accent అన్నారు. అదే నా సహజ ధోరణి కాబట్టి దాన్ని నేను మార్చుకోదలచుకోలేదు. నా announcements గురించి మీరు objective గా విమర్శ వ్రాసి పంపండి. చెడ్డ సంగతులు నాకూ, మంచివి Director of news కీ (నా పేరు పెట్టక. తారీఖూ, టైమూ ఇచ్చి) వ్రాయవచ్చు. ఇక మీ కథ మాట. narration లో మీరు బాగా స్కోర్ చేశారు. అమ్మలక్కల సంభాషణ చిత్రించడంలో శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిని మించిపోయారనలేను గాని మించిపోయారేమో అనిపించేటంత తెచ్చారు. కొసకి వచ్చేసరికి మీకు కథ మీద control తప్పిపోతోంది. ఇది లోకంలో 90% కథకుల్ని విడవనిలోటు. సవిస్తరంగా దీన్ని గూర్చి

వ్రాయాలనివుంది గాని నా point మీరు గ్రహించారనుకుంటాను. మీకు “ఎలా చెప్పాలో” బాగా తెలుసును కాని “ఏమిటి చెప్పాలో” ఇంకా ఒక నిశ్చయానికి వచ్చినట్టు లేదు.

నవ్యకళా పరిషత్తు నించి నాకో ఆహ్వానం ఆ మధ్య అందింది. అంతే మరే సంగతీ తెలియదు. పద్య సంచయం విషయమై నాకు కొన్ని Definite notions ఉన్నాయి. “10–40” మాట మీతో చెప్పాననుకుంటాను. 1910 నుంచి 1940 దాకా వచ్చిన గీతాల representative anthology అయితే మీరు ఉద్దేశించింది “భావకవిత్వానంతర గీతాలా” యేమిటి ? చాలా material పోగుచేసి జల్లెడ ఉపయోగించాలి.

మీరు చాలా కథలు వ్రాశానన్నారు. అన్నిటినీ పబ్లిష్ చేసినా కత్తెర పిట్ట కథ మాత్రం ప్రకటించవద్దు. “అశాంతి” ఆశ నన్నింకా వదలలేదు. కనీసం ఒక సంచికయినా వేస్తాం. నాకిక్కడ పని చాలా తేలికగా వుంది. కాని ఇచ్చట అసాధారణ Russian Winter పరిస్థితుల్లో తెల్లారగట్ల 5 గంటలకి ఆఫీసుకు వెళ్లడం కష్టంగా వుంది. ముందు ముందు మరీ చలి ముదురుతుందట. అన్నట్టు ఇక్కడ Russian Tass, Agency వుంది. అమెరికన్ Army Head Quarters వుంది. S.U.N. అని వొక మాస పత్రిక వస్తోంది. Soviet Union News... ఎక్కడా ఇంకా నేను contacts పెట్టుకోలేదు. స్తబ్దుగా ఉన్నాను. కాని ఉండను. మీరు తరుచు జాబులు వ్రాస్తూ ఉండండి. నేనూ ఉంటాను.

Yours ever Sri Sri

Krishnayya

47 Gungureddi SE
Egmoor

తమ్ముడా,

నీ ఉత్తరం అందింది. చాలా దిగులుగా కూడా బాధ కలిగింది. ఉక్కుకి చెద బట్టింది. కాని భయం లేదు. నీవు ఆరోగ్యము ఉంటావు. కాని నేను యిప్పుడు అక్కడ లేకపోయానని చాలా విచారిస్తున్నా. నీకు పండ్ల రసమేనా యిచ్చేందుకు నీ sick bed దగ్గర కూర్చొని ధైర్యమిచ్చేందుకు. పెండ్లిపందిట్లో నాకు చోటు లేకపోవచ్చుకాని, నాకు రోగి మంచం దగ్గర న్నాకు మంచి చోటుంది. కాని ఏం చేస్తాం. కాలం మనిద్దరకు మధ్య దూరపు గోడలు నిర్మించింది. నీవు మరొ ప్రపంచం నుండి ఆహ్వానం వచ్చిందన్నావు కాని అది ఉట్టి కల్ల. సార్వభౌములము, మా అన్నదమ్ములము పసికట్టలేకపోము. కవివి. కవి ప్రియుడివి; నీవు కలకాలం ఉండి, కవితాకుమారికబ్రపు పెండ్లి పందిళ్లు కట్టించాలి. నా జీవిత పరిభ్రమణంలో ఉండి నీకు ఉత్తరం వెంటనే

Page-2

వ్రాయలేకపోయాను మన్నించు. తరుచు నీ ఆరోగ్యము విషయమై వ్రాయలేకపోతే ఎవరిచేతనైనా వ్రాయించు. Doc

అప్పలస్వామి ఆంగ్లపద్యం యీమారు వచ్చే త్రివేణిలో వస్తుంది. నీవు డబ్బు పంపినవెంటనే నీకు ఫోటోలు, పుస్తకాలు పంపుతా. 'అశాంతి' కి నీవేమి వ్రాయవు? లేకపోతే నీదొక ఆంగ్లపద్యం వేస్తాం.

Krishayya చిరునామా నాకు వ్రాస్తే అతనికి నేనె వ్రాసి కనుక్కుంటూయుంటా. నాకు పిఠాపురం వారిచ్చిన సొమ్ము, నా పుస్తకం అచ్చు విషయంలొ ఖర్చుపెట్టడం నుంచి, కంపెనీ నన్ను దగా చెయ్యబట్టి, ఆర్థికంగా నేను దీనావస్తలో యున్నాను. సాధ్యమైనంత త్వరలో నా సహాయానికి నీవు రాకపోతే చిక్కులలోపడి యున్నాను.

యిక్కడ ఉన్న పత్రికాధిపతుల దృష్టి ఘాటుగ surrealism పక్క చేరింది. యీమధ్యె ప్ర... వుంది. యాత్రలో బ్రాడ్ వేలో సర్ రియలిస్టులని ఒక వ్యాసం వచ్చిందట. నా మీద, శ్రీశ్రీ ఝురుక్ మీద. యిప్పుడు మళ్లా వాణిలో వచ్చిన చిన్న cutting నీకు పంపుతున్నాను.

అప్పలస్వామిగారికి నా నమస్కారములు. నీ పద్యాలు భారతికి యిచ్చా కాని సొమ్ము భోగట్టాతేలకపోవటం చేత యింకా ప్రకటింపబడలేదు. ఊరికే అయితే వెంటనే ప్రకటిస్తానన్నాడు. ఏం ఏమంటావు.

Tenali
7-6-42

Dear Somayajulu,

... President ... open ... paper ... Anthology ...

POST CARD

Chaganti
Somayajulugaru,
Chimnipilli street
Kuspa
Vizianagram

R.N.R.

Tenali
9-6-42

Dear Somayajulu,

నీ పద్యం, నీ ఉత్తరం చేరాయి. భారతిలో నీ కథ చూచాను. చాలా బాగా వ్రాశావు. సంతోషం. చెన్నపట్టణము జీవనం కష్టమైపోయింది. యుద్ధభయం నుంచి. అంచేత అంతమందితోను పాటు నేను ఖాళీ చేశాను. ప్రస్తుతం తెనాలి స్వగ్రామము చేశా. యిప్పుడు నీకు యీ ఉత్తరం వ్రాయడంలో ఒక ప్రత్యేకత ఉంది. యీ నెల 24, 25 తారీకులలో, గుంటూరులో, నవ్యకళాపరిషత్తు జరుగుతుంది. నేను preside చేస్తాను. పిఠాపురం యువరాజా వారు open చేస్తారు. అంచేత అప్పుడు నీవు దానికి ఏదైనా, నవ్య కవిత్వం మీద, paper వ్రాసి చదువుతానంటె, నీ పేరు వాళ్లకు యిచ్చి, వాళ్ల చేత నీకు ఖర్చులు పంపే ఏర్పాటుచేస్తాను. వస్తావ ? వెంటనే వ్రాయాలి. రెండు, పరిషత్తువాళ్లు నవ్యకవుల Anthology వేస్తున్నారు. దాంట్లోకి నీ పద్యాలు, నీవు వ్రాసి యిచ్చిన తెనుగు పద్యాల పుస్తకం భారతి ఆఫీసులో ఉండిపోయింది. అంచేత మళ్లా అవి వ్రాసి నాపేర పంపుతె మూడు పద్యాలు నీవి సంపుటంలో వచ్చేటట్టు చేస్తాను. పరిషత్తు రెండవ రోజున సినీమా దర్శకుల Conference . అందులో కూడా మాటాడేందుకు వారు ప్రత్యేకం వేసే సంచికలోకి ఒక సినీమా వ్యాసం. నీవు నాకు జవాబు వెంటనే వ్రాయాలి. ఆలశ్యం చేయకు.

మా అమ్మగారు నాన్నగారు ఎక్కడ ఉన్నది, వాళ్ల చిరునామా కూడా తెలియచేయాలి. ఉంటాను. మళ్లా వ్రాస్తాను.

నీ
నారాయణబాబు
అయిస్ పేర్లర్
మెయిన్ రోడ్డు
<u>తెనాలి</u>

The Andhra Patrika

[illegible]

(6) [illegible]

(7) [illegible]

J. Rukmini Natha Sastri
[illegible]
No. Raja Bahadur Mudali St
Thyagaraya Nagar.
Madras

(8) [illegible]

(9) [illegible]

(10) [illegible]

[illegible]

[illegible]

J. Rukhmini Nadha Sastri
7, Thambu Chetty Street
Post Box No. 212

The Andhra Patrika

శ్రీ చాగంటి సోమయాజులు గారికి

నమస్కారం

మీ ఉత్తరం అందింది. చిత్రం 'ఈరా' నిన్నరాత్రి కల్లో కనబడ్డాడు. "పెరియన్న మేస్త్రి వీధీ విహాయసాల్లో – ఉరుముల్ వెలార్చవు పయోదముల్ కటా" అన్న నా పాతపాట పాడాను. ఖులాసాగా ఉంటున్నాడని నా భావన. తెల్లారి 'సశేషం' అనే అతని కథ చదివాను. నేను అతనికి బాకీ లేననడం, పైగా ఎదురు తిరగడం అన్యాయం. ఎన్ని అన్యాయాలు భరిస్తున్నాం కాదూ. (చమత్కారం).

1. నారాయుణబాబు గారు మద్రాసు వచ్చినట్టు తెలీదు. ఎక్కడ ఉన్నాడో అంతకన్నా తెలీదు.
2. కిళాంబి రంగాచార్యులు గారు ఏమీ వ్రాయలేదు.
3. 'నవయుగ' కు వ్యాసం పదిరోజుల్లో పంపుకుంటాను.
4. మీ రచనల్ని జనం మెచ్చుకుంటున్నారన్న సంగతి తెలిసి నేను సంతోషించాను. మీ రచనలు ప్రజా హృదయానికి ఎక్కుతున్నై. బాబా, ప్రచారానికేం కరువు ? భేషుగ్గా అమురుతుంది.
5. 'కర్మసిద్ధాంతం' పేజీలు కట్టకముందు నేను 4సార్లు చదివాను. బావుంది. "ఎక్కడెక్కడ విసుగుదల ఘట్టాలు వొస్తై?" అనే జిజ్ఞాస నా రచనలూ, మిత్రుల రచనలూ చదివేప్పుడు నాకు కలుగుతుంది. ముఖస్తుతీ మొదలైన వాటికింద జమకట్టుకోనంటే చెబుతాను. చక్కగా రాస్తున్న మనతరం రచయితల్లో మీ భవిష్యత్తు అనంతం. మీలో ఒకసారి చిచ్చుబుడ్డి అంటుకుంది. వెలిగింది. ఐపోతోందా అనుమానం నాకు వుంది. శ్రీశ్రీ (ఐపోయింది.) 'నా' బాబు (Do) నేను (అనుమానంలో పడుతున్నాను) చిత్తగించారా "ఈరా" "చాso" మొదలైన విజయనగరం జట్టూ, గోపీచంద్, కృష్ణారావు మొదలైన తెనాలి జట్టూ ఇంకా వెలుగుతున్న తోటాలు. ఇవాళ వాళ్లను కొలవలేం. (అన్ని అర్థాల్లోనూ)

6. మీ రచనలు అనేక విషయాల మీదకి పోతాయి అంటే "ఆనాటి దీక్షితుల" వలె మీరున్నూ అనేక విషయాలను వ్యాఖ్యానించండి. చలం లాగు ఒకే ఇంట్లో కాపరం కంటే – దీక్షితుల లాగు విహరించడం నాకు ఎక్కువ ఇష్టం.

7. నా ప్రైవేటు అడ్రసు :
J. Rukmini Nadha Sastri
C/o. Dr. J.V. Ratnam, No. Raja Bhadur Mudali St., Thyagaroya Nagar, Madras.

Page-2

8. 'ఈరా' మీరూ మాకు ఎన్ని ఎన్ని రాసినా నేను సంతోషిస్తాను. నవల ఎటెమ్ట్ చెయ్యమని మీ ఇద్దరికీ నా సలహా. వినకుంటే నేను యాడవను గాని. వింటే సంతోషిస్తాను.

9. మీ రచనలు నేను ఇక్కడ ఉన్నన్నాళ్లూ ఏం ధోకా లేకుండా పడేట్టు చూస్తాను. పడతై. ఐతే– ఏకారణంచేతనైనా, కొన్ని తిరుగుముఖం పడ్డనాడు, చికాకు పడవద్దని ప్రార్థన.

10. "ఆడకత్తెర" ఇంకా చదవలేదు. టపావిప్పి మీ ఉత్తరం చూచాక, వెంటనే ఇది రాస్తున్నాను. అంచేత వీలులేకపోయింది.

ఉంటాను
మీ
జరుక్మిణీనాథ శాస్త్రి
31–10–42

J. Rukmininath Sastry
Thambu Chetty Street
G.O. Madras

POST CARD

మద్రాసు
24-12-42

సోమయాజులు గారికి
రుక్మిణీనాథశాస్త్రి
నమస్కృతులు ---

మనస్సు కొన్ని కారణాల చేత వికలమై వుంది. అంచేత ఏ ఉత్తరమూ వ్రాయలేకపోతున్నాను.

side-2

క్షమించండి. కాస్త దడ తగ్గగానే కూచ్చుని వ్యాసాలు రాద్దామనీ, మళ్లీ ఓ చిన్న జల్లులాగా దబదబా ప్రచురిద్దామనీ ఆశ. మీరు ఇలా రాసినందుకు మరేమీ అనుకోవద్దు. నేను క్షోభలో ఉన్నాను.

మీ
జరుక్మిణీనాథశాస్త్రి
24-12-42

Delhi
7-1-1943

Dear Somayajulu garu,

మీరు రాసిన ఉత్తరాలన్నీ సకాలానికే అందాయి. వెంటనే జవాబు వ్రాయలేకపోతున్నందుకు క్షమించాలి. ఇక్కడకు వచ్చి నాలుగు నెలలైనప్పటికీ ఇంకా నేను అస్థిరంగానే వున్నాను. ఆంధ్రప్రభతో నాకు గల వెనుకటి సంబంధాన్ని పురస్కరించుకొని పోలీసులు నా ఈ ఉద్యోగానికి అడ్డుతగులుతున్నారు. ఆ పేపరులో నేను కేవలం underdog ననే సంగతి పాపంవారికేం తెలుసును. నా exact position ను మా దొరకి విశదం చేశాను. C.I.D వారికి నచ్చచెప్పే బాధ్యత అతడు వహించాడు. కొన్ని నెలలబాటు ఉత్తరప్రత్యుత్తరాలు సాగుతాయనీ, ఈలోపున నేను త్రిశంకుస్వర్గంలో జీవితం గడపాలనీ తోస్తుంది. మా ఆఫీసులో జైళ్లనించి వచ్చినవారూ, పెద్దకుట్రలలో పాల్గొన్నవారూ ఉన్నారు. సాక్షాత్తూ మన శత్రువులే అయిన విదేశీయులున్నారు. వారివల్ల జరగని ప్రమాదం నా వల్ల జరుగుతుందని పోలీసులు అనుకుంటే అది వారి బుద్ధిమాంద్యానికే నిదర్శనం. Idealogical గా కూడా నేను Pro-British and Anti Axix కాబట్టి బ్రిటిష్ ప్రభుత్వంలో ఉద్యోగం చెయ్యడానికి నాకు objections కూడా లేవు. ఇవి లోకానికి నేను చెప్పిన మాటలు. కాంగ్రెసుతో నాకు సంబంధం ఉన్నదా అని అడిగాడు.

Page-2

కాంగ్రెసుతోనే కాదు ఏ active political party లో కూడా ఎన్నడూ నేను పాల్గొనలేదని చెప్పాను. Everyone who knows me knows this! సంగతులు ఇలా ఉన్నాయి. ఢిల్లీలో నిత్యజీవనం స్వప్నంలో వలె సాగుతోంది. చలికాలపు తీవ్రదశ ఇప్పుడిప్పుడే అంతమవుతోంది. అప్పలస్వామిగారి విషయమై, ప్రయత్నిస్తున్నాను. మళ్లీ ఉత్తరం వ్రాస్తాను. నారాయణబాబు ఎక్కడ వున్నదీ మీకు తెలుసునా ? అడ్రెసు ఇవ్వగలరా? శంకరశాస్త్రి నా పద్యాలు కాపీ చేశాడా? ఈమధ్య 'నవయుగ' మళ్లీ అందలేదు. వ్యాసం వ్రాయాలని కుతూహలం ఉంది. నా వాక్యాలు ఏవయినా కోట్ చెయ్యవచ్చును. సావకాశంగా పెద్ద ఉత్తరం వ్రాస్తాను. వెంటనే విశేషాలతో జవాబు వ్రాయండి. దొరికితే ulysis పంపించండి. ఉంటాను.

Sri Sri

బెజవాడ
3-8-43

సోమయాజులు,

POST CARD

ADDRESS ONLY

INDIA POSTAGE

శ్రీ
చాగంటి సోమయాజులు
కోట,
విజయనగరం.

బెజవాడ
3-8-43

సోమయాజులు,

నా ఉత్తరాలకు జవాబు లేదు. ఇప్పటికైనా సమాధానం రాస్తావన్న ఆశతో యీ ఉత్తరం రాస్తున్నాను.

1. ప్రజాశక్తిలోను, అభ్యుదయ రచయిత ప్రచురణలలోనూ వెలువడ్డ నీ కథలు మేం ప్రచురిస్తున్న కథల సంపుటాల్లో వేస్తున్నా. నీ సమ్మతి వెంటనే తెలియచెయ్యి.
2. తెలుగుతల్లికీ ప్రజాశక్తికీ నీ రచనలు వెంటనే పంపు. ఇతరులు పంపేలా చెయ్యి. మన ఉద్యమానికి యీ మాత్రమేనా సహకారం చేస్తావని ఆశిస్తున్నా.
3. శ్రీ అవసరాల ఎక్కడ ? నాకు ఉత్తరం రాయమని చెప్పు.
4. మాస్టరు గార్లకు యితర మిత్రులకూ నా వందనాలు.

ఈశ్వరరావు

Dear Chandrajee,

[illegible] Pay Section [illegible]

[illegible]

[illegible]

[illegible]

- 3 -

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

- 4 -

[illegible]

-3-

[illegible]

[illegible]

— 6 —

[illegible]

[illegible]

[illegible]

[illegible]

P.S.

[illegible]

Bhagavatula Sankara SASTRI
Civilian clerk.
R.A.F Station
Risalpur Cantt.
N.W.F.P.

1943

Dear Chasojee

నమస్తే, మీ ఉత్తరం (11-9-43) అందింది. మీరు ఎడ్రసు రాయడంలో పొరపాటు చేశారు. B.A.F అని రాయడం మరిచిపోయేరు. ఉత్తరం ఇక్కడికి 18కి చేరినా మూడు రోజులాలశ్యం అయిపోయింది. ఇప్పుడు నేను pay section లో పని చేస్తున్నాను. ఈవారం వచ్చీవారం తీరుబాటు ఉండదు. మధ్యాహ్నం శలవైనా ఆఫీసుకి వెళ్లి పని చేస్తున్నాను. 1st తారీఖికి అందరికి జీతాలు అందిందికి కాగితాలు తయారు చేయాలి. పని అలా ఉంది. జి.యస్. నా (దండుపాటలు) అందచేసే ఉంటాడు. గుడ్డిలో మెల్ల అనే వ్యాసం కూడా. వాటిమీద మీ అభిప్రాయాలు బాహాటంగా వెలిబుచ్చ కోర్తాను. మీరు ఉన్నదున్నట్టూ చెప్పే జాతివారు కాబట్టి మీకు చెప్పక్కర్లేదు గానీ మొహమాటం మాని లోట్లు చెప్తే సర్దుకొంటాను. మీరు అలా చేస్తూ నాకు విజయనగరంలో ఉన్న ఏడాదిలోనూ తరిఫీదు ఇవ్వబట్టే నా కథలు (ఒకవేళ బాగుంటే) ఏమైనా బాగుంటున్నాయి. అసలు మొదట శ్రీశ్రీ నాలో నిద్రపోతున్న కవితా తృష్ణ రేపేడు.

కొన్నాళ్లు వెర్రి మొర్రి రాతలు రాస్తూ ఉండేవాణ్ణి. పేరడీలు అనుకరణలు రాస్తూంటే నన్ను చేరతీసి మీరు స్వతంత్ర రచనలు చేసేవాడిగా తయారుచేశారు. మీ రుణం తీర్చుకోలేను. అందుకే మీ యిద్దరికీ 'నా' భక్తి పూర్వకంగా అంకితం ఇస్తున్నాను.

పసుమర్తి ఏవో కార్డు కథలూ పద్యాలు రాస్తున్నాట్ట. అతను పనికొస్తాడు. తొలి దగ్గరనుండీ అతని నైజం నాకు తెలుసు. మథనపడే మనిషి. చేతులో కళాశక్తి వుంది. ఉపయోగించుకొందికి అవకాశాలు లేక మనిషి మరుగు పడిపోతున్నాడు. మొన్ననే మరిచిపోయిన ఎడ్రసు జ్ఞాపకం తెచ్చుకొని అతనికి ఉత్తరం రాశేను. అయితే గియితే ఆ ఉత్తరం అతడికి అందుతే అతని జవాబు రాగానే మీకు అతనికీ ఉత్తరప్రత్యుత్తరాలు జరిగేటట్టు చేస్తాను. అతడికీ హెచ్చరిక చేయండి. అతడూ నాలాగే 'దండుకవి'.

'కళాశక్తి' కి ప్రత్యేకంగా కూర్చొని కథలు రాస్తాను. ఇప్పుడు నా దగ్గరున్నవి కొత్తగా రాసినవి కళాశక్తికి పంపేకన్నా కొత్తవి మీరు చెప్పిన విషయాల్లా రాయడానికి పూనుకొంటున్నాను.

నేను కాలం వృథా చేయడం లేదు. ఇక్కడ స్టేషన్ లైబ్రరీలో సైకాలజీ మీద పుస్తకాలున్నాయి. తెచ్చుకొని చదువుతున్నాను. 'కళాశక్తి'కి ఒక నెల్లాళ్లు పోయేక సైకాలజీ మీద విపులంగా వ్యాసాలు రాస్తాను. మీరు రెండు మూడు నెలలు పోతేనే గాని చేతులో ఓ వంద రచనలు వివిధ విషయాల్లోవి ఉంటేనేగాని 'కళాశక్తి' ఒదలకండి.

ఇక్కడికి వచ్చేక నేను పూర్తి నిరీశ్వరవాదిగా మారేను. నేను చదివే ప్రతీ పుస్తకం నా నమ్మకాన్ని దృఢపరుస్తున్నాది. గానీ నా చుట్టూరా దేవుడిమీద భారవేసేసేవాళ్లే ఉన్నారు. నా అభిప్రాయాలు ఎక్కడా వెలిపుచ్చుకోలేను. అప్పుడప్పుడు 'నౌ' లో అన్న
"గుడిలోపల దేముడు లేడు
సిలువతనికి చిహ్నం కాదు
నమాజు చెయ్యక్కర్లేదు
మంటలలో మనిషున్నాడు"
అని అనాలనిపిస్తుంది.

అలా అంటే నేను తిరిగి దేశం వస్తాననే నమ్మకం లేదు. అంత విపరీతపు గుడ్డి నమ్మకస్తులు.

ఇక్కడి బతుకు పుస్తకానికి ఎక్కిస్తే ఎంతో రమణీయమయిన స్వప్నంలాగుంటుంది. అరవాడూ, తెలుగువాడూ, పంజాబీ, బెంగాలీ, మరాటీ, మలయాళీ, నానాజాతులు అనుకోకుండా కలుసుకుంటాం. అన్నిమతాల వాళ్లం అంతా ఒకేబల్లమీద తిండితింటాం. ఇది యువకులకి మహోతరుణం. జాతిభేదాలు మతవైషమ్యాలు పోయి జాతీయ ఐక్యత, మత సఖ్యత మిలటరీ లైఫ్ వల్ల చేకూరుతాయి. మొన్న ఒక ఫ్రీ సినీమా షోలో నాపక్క మరో I.O.R (ఇండియన్ గాలి మనిషి) కూర్చున్నాడు. ఈమాటా ఆమాటా అయేక నీ జాతి ఏమిటన్నా. నాజాతేమయితేనేం నేను యిండియన్ని నువ్వు ఇండియన్వి అంతే చాలు అన్నాడు. (చక్కని కథకి చక్కని సంఘటన) ఇక ఇక్కడ అరవవాళ్లనీ, ఆంధ్రుల్నీ కేనరీస్ని మలయాళీలని అందరినీ కట్టగట్టి మదరాసీలని పిలుస్తారు. నువ్వెవడివి అంటే మదరాసీని గాని ఆంధ్రాని కాను. జాతుల ఐక్యత దానంతటదే జరుగుతున్నాది.

భావి బతుకులో దుకాణములముందు తోపులాట ఉండదు. స్నానానికేనా క్యూలో వెళతాం. సినిమా దగ్గర టికెట్లు క్యూలో కొనుక్కుంటాం. తిండి క్యూలో (నాకయితే ఆ నిబంధన లేదు. నేను సివిలియన్ క్లర్కుని. నాకు ప్రత్యేక సౌకర్యాలు ఉన్నాయి).

'నౌ' ప్రచురణకి తగితే ప్రింటు చేయించండి. సర్వసామ్య సంకలితంగా అది మీకు అంకితం. నాకేం ఇక దానిమీద హక్కులేదు. బాగులేదా చెదపురుగుల పాలు చెయ్యండి. అదేమయినా బాగుంటే మీ యిద్దరి తరిపీదు దానికి కారణం. బాగులేకపోతే నాలోపం కారణం. (అంటే నాలో నాకు నమ్మకం, విశ్వాసం లేనట్టు చెప్పడం కాదు)

జి.యస్. భగీరధి ఉత్తరాలు రాసేరు. చాలా సంతోషం. 'అభ్యుదయ' కాపీ పంపితే చదివి తోలేస్తాను. మీ కథలు కొత్తగా ప్రచురణ అయినవి వీలయితే తోలీండి. తెలుగు లిపి అచ్చులో చూసి చాలా రోజులయినట్టు...

సూర్యారావు ఉత్తరం రాశేడు. జవాబు రాశేను. డబ్బు అందుకోని పంపుతాను. శ్రీశ్రీ ఎక్కడ. 'నౌ'కి (ప్రచురిస్తే) నారాయణబాబుచేత తొలిపలుకు రాయించండి. ప్రచురిస్తానంటే రెండు మూడు నెలలో వరసగా ఎంత ఖర్చవుతే అంత పంపిస్తాను. మీరు ఎలా ఏర్పాటుచేస్తే అలాగ అదే ఖాయం.

మా స్టేషన్ బాండు ఇవాళ మమ్మల్ని Entertain చేస్తుంది. ఫ్రీ సినిమా. ఇవాళ వెళతాము. ప్రతీవారం ఉంటుంది.

"అప్పలస్వామి గారికి నమస్కారాలు" S.S. మేష్టరుగారికి వందనాలు. వాళ్ళ ఆశీర్వచనాలు అందుకొంటున్నాను. వారిద్దరికీ నా పాటలూ కథలు చదివి వినిపించండి.

జి.యస్ భగీరధికి తరిఫీదు ఇవ్వండి. చిన్నాజీ నన్ను మరిచిపోయిందా ? ఇవాళ టైపు కొడుతూ ఉంటే నారాయణబాబు పాట జ్ఞాపకం వచ్చింది. నాలుగుసార్లు మీ గదిని మనస్సులో నిర్మించుకొన్నాను.

"మన్ను తినే చిన్న... నాగులయ్య చవితినాడు పుట్ట బంగారం, పూత చుట్ట భూలోకం" ఆగదిలో బల్లమీద నించున్నాయి. మళ్లా ఎన్నాళకి మీ గదిలో కూర్చొని బల్లమీద పుస్తకాలు తిరగేస్తానో.

జి.యస్.కి బుద్ధి చెప్పండి. ఎందుకొచ్చిన సంఘాలు ఏదో ఒకటి ఉండకుండా. చీలికలు చీలికలు.

ఉత్తరం రాయండి. ఎడ్రసులో ఏ ఒక్కటీ మర్చిపోకండి. మీ ప్రచురిత కథలు 'అభ్యుదయ' పంపండి.

మీ

శంకరశాస్త్రి

P.S.

నిన్న 'వినోదిని'కి పిల్లికూన కథ పంపేను.

శం ....

Bhagavatula Sankara SASTRI
Civilian Clerk
R.A.F. Station
Risalpur Cantt.
N.W.F.P

[illegible]

చాసోజీ !

ఏం ఇన్నాళ్ళయినా ఉత్తరం రాసేరు కాదు. వ్యాసం, పాటలూ అందేయా? ఇందుతో కథ పంపుతున్నా. కొన్నాళ్ళ పాటు నా కథలు పబ్లిష్ చేయకండి. కళాశక్తికి దాచండి. వరసగా పంపుతాను. అప్పలస్వామి గారి opinions రాసి పంపండి. S.S ని ఉత్తరం రాయమనండి. ఏమైనా కతలూ పద్యాలు పబ్లిష్ అయినవి పంపండి. ఉత్తరాలు వస్తూ ఉంటే హుషారుగా ఉంటుంది. లేకపోతే హెక్తారీ ఉండదు. వారానికోసారేనా రాయకూడదా ?

నాకు త్వరలో అటేపు బదిలీ అవుతుంది. శ్రీశ్రీ ఎడ్రసు మా వాళ్ళు రాసేరు. లక్నోలో ఉంటున్నాడు. ఉత్తరం రాసేను.

పసుమర్తి సుబ్బారావు కమ్టీలో ఉన్నాడు. ఉత్తరం రాసేడు. మీ ఎడ్రసు ఇచ్చేను. మీతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతాడు. అతని ఎడ్రసు

P.C. Subba Rao, Local Audit Office
Kamptee, Nagapur Dist. C.P
-Post

దండుపాటల మీద అభిప్రాయం రాయండి. సుబ్బారావు కథలెలా ఉన్నాయి. 'ఈరా' ఎక్కడ ? సూర్యారావుకి ఉత్తరం రెండురోజులలో రాస్తాను. జి.యస్. కి తీరుబాటు

Page-2

లేదు. మీరేనా తిట్టి ఉత్తరం రాయమనండి. ఏం చేస్తాను. నేనంత మరిచిపోదగ్గ వాణ్ణి. అవుతే మరి అది నా ఖర్మం అనుకుంటాను.

నా భావి ఒక పాడు బావిలాగ నన్ను భయపెడుతున్నాది. ఉన్నాయి ఎన్నో ఉద్దేశాలు నెరవేరే అవకాశాలకి ఎదురుచూస్తున్నాను.

మీరు నన్ను మర్చిపోయేరా ! అభ్యుదయ పంపుతారా ! నన్ను జ్ఞాపకం పెట్టుకోండి.

శంకర శాస్త్రి
Risalpur 8-10-43

SRI. NARAYANA BABU
POET : ACTOR

Dated 13-11-1943

[illegible]

[illegible] copy right [illegible]

[illegible]

[illegible]

[illegible] Andhrapatrika weekly [illegible]

No. 20 Kuchari Road,
Mylapoor
Dated 13-11-1943

Sri Narayana Babu
POET - ACTOR
Dear Somayajulu,

నీపేర నేను యింతకాలం జాబు వ్రాయలేకపోయాను. నీవు పోస్టు బిళ్లలు పంపినా. ఎంచేత ? కేవలం బద్ధకం!!! అంతే నీవు నాకు పంపిన పద్యాలు 'భారతి'కి యీయలేదు. ఎంచేతంటే, గుంటూరులో దేశరాజు కృష్ణశర్మ నవ్యకవుల Anthology వేస్తున్నాడు. నాపేర జాబు వ్రాస్తే నా పద్యాలు పంపుతూ నీవి కూడా పంపేశాను. అంచేత యీయలేకపోయాను. నీ జమీందారు మీద పద్యం కూడా పంపుతే అది కూడా యిస్తాను. నీవు మళ్లా వ్రాసి పంపుతే భారతి కూడా యిస్తాను. Anthology అచ్చుప్రారంభమైంది. నిన్న రంగాచారిగారు కనపడి నీవు ఉత్తరం వ్రాసావని చెప్పారు.

ఆంధ్రపత్రిక Weekly క్రిందటివారం దాంట్లో అంటే నా కవితా నుభవాలు పడిన పత్రికలో రుక్మిణీనాధశాస్త్రి 'జాబాలి' అనే నామంతో ఏది అభ్యుదయ సాహిత్యము అని వ్రాసిన దాంట్లో నీకు చాలా compliments pay చేసేటట్టు చేశాను. చూడకపోతే చూడు.

యిఖ అసలు విషయంలోకి వస్తాను చక్రపాణిని నీకు తెలిసే ఉంటుంది. ఆయన కొక గ్రంథమాల ఉంది. అదే 'యువ గ్రంథమాల' తెనాలి. ఆయన యిక్కడ వాహినిలో story department లో పని చేస్తున్నాడు. నాకు మంచి స్నేహితుడు. వారితో నీ కథల సంపుటి వేయమని చెప్పి వప్పించాను. నీవి చక్కనివి పదికథలు ఎంచి నాపేర పంపు. ఆయన పుస్తకం వేస్తానన్నాడు. నేను పరిచయము వ్రాస్తాను. యీ రోజులలో పుస్తకం వేయడం బహుకష్టం. కాని ఆయనకు copy right యీయాలి. అందుకొ తృణమొ పణమొ ముట్ట చెబుతాడు. యీ విషయమై నీ ఉద్దేశం తెలియచేస్తూ పది చక్కని కథలు నాపేర పంపు. వచ్చే నెలలో నీ పుస్తకం బయటికి వస్తుంది.

నీకు పారితోషకము గురించి నాపేర నిక్కచ్చిగా వ్రాయి. తరువాత నన్ను నిష్ఠోర పెట్టకు. పారితోషికం ఎంతిచ్చినా నీవు పుస్తకం వచ్చే అవకాశం వదలుకోవద్దని నా హితవు. తరువాత నీ యిష్టం. వెంటనే జవాబు వ్రాయాలి. కథలు కూడా రావాలి.

'పెంకిపిల్ల' వాడు ఘనమైన పుట్టినరోజు సంచిక వేస్తాడట. నీ పేర వ్రాయమన్నాను. వాడికి కథ ఏదైనా పంపు. వాడేమి యిచ్చుకోలేడు. నీవి వరసగా అయిదు కథలు Andhrapatrika Weekly లో వచ్చేటట్టు డబ్బు యిచ్చేటట్టు శ్రీ శంభుప్రసాద్ గారితో మాట్లాడాను. అక్కడనుంచి కూడా నీకు ఉత్తరం వస్తుంది. జవాబు వెంటనే వ్రాయి. ఉంటాను.

శ్రీ॥నా

SRI. NARAYANA BABU

Sri Narayana Babu
Poet - Actor

No. 20 Kucheri Road
Mylapoor
21-11-1943

Dear Somayajulu,


నీ ఉత్తరం నీ పద్యం చేరాయి. పద్యం యీరోజునే గుంటూరు పంపుతున్నా. 'వినోదిని' వాడు నీవు ప్రకటించిన వ్యాసానికి డబ్బు యిస్తానని అనలేదట. అంచేత యీయనన్నాడు నీ పుస్తకం ప్రకటన విషయాలలో నేడో, రేపో చక్రపాణిని కలిసి మాట్లాడుతాను. కాని నీవు copy right యీయనంటున్నావు కాబట్టి ప్రయోజనం ఉంటుందని అనుకోను. అయినా మాట్లాడి చూస్తాను. కీర్తికాంక్ష లేదని వ్రాశావు. చాలా బాగుంది. కాని చెడ్డ రచనకు కీర్తి ఆశించడం ఎంత తప్పో మంచి రచనకు ఆశించకపోవడం అంతే తప్పు. కీర్తి కూడా ఆశించినంత మాత్రాన రాదు, రావలసి ఉంటె ఆశించక పోయినా వస్తుంది. దానికి మనం బాధ్యులము కాము. యిఖ అభ్యుదయ రచనలు గురించి కొన్ని పేచీలు కనపడుతున్నాయి. మొదట కొంతమంది అధినాధలు చేరి ఏది అభ్యుదయ రచన, ఏదికాదు, అవుతే ఎంచేత, కాకపోతే ఎంచేత కాదు అనే విషయం తేల్చుకోవాలి. యిప్పుడు అభ్యుదయ రచన అని stamp వేయబడిన ప్రతి రచనా reactionary అని నాకు తోస్తున్నాది. లోగడ నీకొకమారు నేను వ్రాసాను కూడాను reactionary కాందే అభ్యుదయ రచయిత కాలేడు కాని reactionary అయిఅక్కడే భైటక్ వేసి కూర్చుంటే వాణ్ణి ఎలా అభ్యుదయ రచయిత అని అనమంటావు. నేను వ్రాస్తున్నది అభ్యుదయ రచన అని నాకు తెలుసు. నీవు అభ్యుదయ రచనల సమావేశం విజయనగరంలో చేద్దామని వ్రాసినందుకు నాకు చాలా సంతోషం. నన్ను అధ్యక్షుడుగా పిలిచే ఏర్పాటు చేయగలిగితే తప్పక వస్తాను. కుతూహలం కూడా ఉంది.

Page-2

నేను ఆ స్థానానికి అర్హుడనని మీ అభ్యుదయ రచయితలు తలుస్తేనే. యిఖ surrealism గురించి అతివాస్తవికత సాహిత్యంలో ఒక దృక్పథం (view point) దాన్ని కూడా కేవలం మనం విస్మరించేందుకు వీలులేదు. అది కూడా సాహిత్యంలో ఒక శాఖ. అదోమార్గం, దానిగుండానే అందరూ నడవాలని, నేననను. నేను అవకాశమున్నంతవరకు అన్నిమార్గాలలాగే దాన్ని కూడా వాడుతున్నాను. అంతకంటె ఎక్కువ అనుబంధం లేదు. యిఖ మంచి చెడ్డల గురించి యిప్పుడు ఉత్తరంలో వ్రాయడానికి అవకాశం లేదు. మనం కలుసుకున్నప్పుడు విపులంగా చర్చిద్దాము. నేను యీ మధ్య అతివాస్తవికత మీద ఉపన్యాసాలు చేశాను. అవి పత్రికలలో వచ్చాయి. నీకు అవకాశం ఉంటే సంపాయించి పంపుతాను. చదువు. వ్యవహారం తేలిపోతుంది.


నిన్నరాత్రి చక్రపాణి యిక్కడకు వచ్చాడు. అప్పుడు నీ కథల అచ్చు విషయంలో మాట్లాడాము. copy right యివ్వకపోతే అచ్చువేయడంలో లాభం లేదని అన్నాడు. అంచేత నీకు copy right కూడా యీయాలని ఉంటేనే నాపేర వ్రాయి. యిష్టం లేకపోతే వద్దు. ఆంధ్రపత్రికకు కథలు పంపడం విషయంలో, ఆ పత్రికకు పనికివచ్చే కథలుంటేను లేకపోతే మనకోసం వారు ఆదర్శాలను మార్చుకోరు. అప్పలస్వామి గారికి నా వందనాలు. కొద్దిరోజులలో నా పద్యాలు నీకు పంపుతాను. వారిని దయతో ఆంగ్లంలోకి తర్జుమా చేయమను. ఆ బాధ్యత నీ మీద పెడుతున్నాను. నా పద్యాల అరవ translations యిక్కడ కొన్ని తమిళ పత్రికలలో వస్తున్నాయి. రాగానే పంపుతాను.

శ్రీ।। నా



POST CARD
REPLY.
ADDRESS ONLY

Sri Chaganti
Somayajulu garu
Programme writer
Visagapatam
B. N. Ry.



Y. SATYANARAYANA RAO,
ALL INDIA RADIO,
New Delhi.

My dear Somayajulu garu,

22-11

Y. SATYANARAYANA RAO
ALL INDIA RADIO NEWS
4 Parliament St.
New Delhi

My dear Somayajulu garu,

Excuse me this un welcome self - introduction to you. I hope you know me through శ్రీశ్రీ as 'శ్రీవాత్సవ' I am happy to hear so much about our Andhra progressive writers activities. I read in the Andhra Weekly a criticism about your story by జాబాలి . I would like to read the story myself. As I am so very far away from our homeland I am out of touch with the latest books. I would like to see some of the latest progressive writing brought by our young men. I wrote to Mr. T. Siva Rao of Rjy.

to send some books. I could not get any response. I shall be very much obliged if you can kindly send any of the progressive booklets to me. I wish you would often write to me about your literary activities. I deamed it a great privilege to make your acquaintance at least through the post.

Thanking you

yours

YS Rao

St. Thomas Mt.
Madras.
6-3-44.

My Dear [illegible],

[illegible]

[illegible]

[illegible] Tomorrow would [illegible] a novel of today [illegible] Narayana Babu, a poet of the people [illegible]

[illegible]

[illegible]

St Thomas Mt
Madras
23-2-44

My Dear చాసోజీ !

మౌనశంఖం పూరిస్తున్నారేం ? నెల్లాళ్లవస్తున్నాది కదూ..

నారాయణబాబు బొంబాయి నుంచి తిరిగి వచ్చేడు. సంగతులు చాలా వున్నాయి. అబ్బాస్‌ని చూశేడు. అక్కడి పెద్దలంతా నారాయణబాబు వాదాన్ని ఒప్పుకొన్నారు. (అబ్బాస్ సయితం) సర్రియలిజం కూడా అభ్యుదయపు దార్శనికత అని బొంబాయి సభలో హారీం ఒప్పుకొన్నాడు. ఇండియాలో అభ్యుదయ రచయితలు వారి పరమావధిని నిశ్చయించుకోలేదని సదరు సభలో హారీం చెప్పేడు.. అబ్బాస్ నారాయణబాబుని ఒప్పుకోడమే కాకుండా నారాయణబాబంటే అతనికి regard. అతడు రాసిన Tomorrow is ours అనే a novel of today ని నారాయణబాబుకి ఇస్తూ దానిమీద To Mr. Narayana Babu, a poet of the people అని సంతకం పెట్టేడు.

ఆంధ్ర అభ్యుదయ సంఘంలో నాకు నమ్మకం ఎందుకు పోయిందో మీకు విపులంగా రాస్తాను. (ఇంకో ఉత్తరంలో) సర్రియలిజం మీదా

Page-2

అభ్యుదయం మీద నారాయణబాబు విపులంగా రాస్తాడు.

G.S. భగీరధి మొదలయినవాళ్లు పరీక్షలకి పద్మాసనం వేసుకొని ఉగ్రతపస్సు చేస్తున్నట్టు దివ్యదృష్టితో చూశేను. నా లేఖా అప్సరసని పంపి తపోభంగం చేయడం నాకిష్టం లేదు.

ఈరా ఎక్కడ ? సూర్యారావుకి నేను ఇప్పుడు ఒక్క స్నేహితుడిగా మాత్రమే లేఖ రాయగలను. నాలో స్వార్ధం గడ్డకట్టుకొంటున్నాది.

శ్రీశ్రీ ఆచోకీ ఏమయినా చెప్పగలరా ? అన్నట్టు పసుమర్తి సుబ్బారావు ఉనికి నాకు తెలియపరిస్తే సంతోషం. అతని దగ్గర నా ఒకానొక అసంపూర్ణ నవల ఉండిపోయింది. ఆ కాగితాలు దగ్గర లేనందున హెక్తారీగా లేక కలం నడవలేదు.

పజ్యాలు చాలా రాస్తున్నాను. 1950లో గాని పబ్లిష్ కావు. అయినా నిశ్చింతగా ఉన్నా. నాకు 20 కచేరీ రోడు ఎడ్రసుతో ఉత్తరం రాయండి.

Yours

శంకర శాస్త్రి

18-3-44

[illegible] Progressive [illegible]

writing [illegible]

[illegible] P.W.A. [illegible]

World Changes

[illegible]

నకలు

MADRAS
18-3-44

Dear Somayajulu,

నేను బొంబాయి నుంచి వచ్చేసరికి నీ పెద్ద కవరుత్తరం టేబిలు మీద పడి ఉంది. చాలా ఓపికతో చదివేను. సర్రియలిజం మీద నీకు ఇంకా సరియైన దృక్పథం ఏర్పడలేదు. ఒక్క Andre Breton. TristanT2ara ని చదువుకొంటే సమగ్రం బోధపడదు. సైకిక్ ఆటోమేటిజమ్ అతివాస్తవికతలో ఒక అంతస్తు. ఒక అంతస్తుతో యింటి పరిమాణాన్ని కొలవడం అన్యాయం. అతివాస్తవికత వల్ల ప్రజలకు ఉపయోగం ఉంది. అయితే ఈ ఉపయోగాన్ని అతివాస్తవికతను చదివే పాఠకులు గుర్తెరగకపోవచ్చు. Benzene Ring తెలియకపోయినా సల్ఫామేట్ పనిచేస్తుంది. అయితే ప్రయోగించే వాళ్లు దానివల్ల సాధకబాధకాలు తెలుసుకొంటారు. లోకంలో ప్రతి వస్తువునీ మంచి చెడ్డలాశ్రయించి ఉంటాయి. కళాకోవిదులు ఒక వస్తువు నాశ్రయించే ఉండే చెడ్డ గుణాల్నే విస్తరించుకుంటూ మంచిగుణాల్నే కొన్నాళ్లకో పద్యమాత్రంగా తయారు చేయగలుతాడు. అంతవరకూ విజుయల్ ప్రయోగాలు (?) ఇస్తూ వినియోగిస్తాడు.

సంఘటన నుంచి శిధిలమైన మానవ అంతఃకరణములో కలిగిన అనారోగ్యాన్ని అతివాస్తవికత కడిగిపారేస్తుంది. At present surrealism can only be used by literary Doctors. సాహిత్యంలో అతివాస్తవికతతో సావాసం చేశామంటే బోగం దానితో చేసినట్టు కాదు. యదార్థంగా నీకూ నాకూ తెలుసు. ఇంత సంస్కరణగల మన హృదయాల్లో ఎంతటి అనారోగ్యం ప్రాబల్యం వహించి యివతల జీవితానికి అవతల రచనకీ అడ్డు తగులుతున్నాదో ఇది ఎలా పోగొట్టగోడం నీలోనూ నాలోనూ యింతుంటే సాధారణమైన ప్రజలు ఎంత విషాదకరమైన మానసిక ఆరోగ్యంతో ఉన్నారో అవగాహన చేసుకోగలవా? ఒకప్పుడు ఎరిస్టోటల్ అనుకొంటా చెప్పిన “కెథారిసిస్” ఇప్పుడు సైకోఎనలిటికల్‌గా అతివాస్తవికత అయింది. ఈ విషయాన్ని కూడా ఛటోపాధ్యాయ, అబ్బాస్ మొదలయిన ప్రముఖుల దగ్గర విపులంగా విశదీకరించాను. వారంతా నాతో ఏకీభవించారు. అతి వాస్తవికత కూడా progressive writing ఏ. ఆంధ్రదేశంలో ఉండే అభ్యుదయ రచయితలు నిజమైన అభ్యుదయ రచన ఏదో తెలిసికోకుండా అతి వాస్తవికత మీద చెప్పేందికి తగిన స్థితిలో లేరని నా నమ్మకం. నేను బొంబాయిలో P.W.A లో మాట్లాడిననాడు ఛటోపాధ్యాయ అధ్యక్షత వహించాడు. ఆయన మాటల ధోరణిలో కొసకి తేల్చింది ఏమిటంటే అంతర్జాతీయ అభ్యుదయ రచయితల ఆదర్శాలు రచనలు ఉత్కృష్టాలని వప్పుకొని హిందూదేశంలో అభ్యుదయ రచయితలు మాత్రం గమ్యస్థానం తెలియకుండా అయోమయంగా రచిస్తున్నమాట నిజమని నారాయణబాబు చెప్పిన

అనేక విషయాలతో వప్పుకొంటున్నానన్నాడు. యింతకూ ఎంతని రాయగలను ఉత్తరంలో. నువ్వొకమారు యిక్కడికి వస్తే మనం ముఖాముఖి మాట్లాడుకొని అతివాస్తవికత విషయంలో శృంగభంగమో శిరచ్ఛేదమో చేయించుకొందాం.

అభ్యుదయ రచన సాహిత్యంలో ఒక మార్గం. కళాద్రష్ట అయినవాడు సాహిత్యాన్ని పరమావధిగా పెట్టుకొంటాడు గానీ ఒక మార్గాన్ని కాదు. ప్రచారానికి కవిత్వానికి ఒక సంబంధం లేకపోలేదు కాని కేవలం ప్రచారంకోసం రచనగాని కవిత్వం గాని అంటే వప్పుకోలేను. కవిత్వానికి ప్రయోజనం ఉండి తీరాలి. ప్రయోజనం లేదు అని గుర్తెరిగినపుడు రచనకే స్వస్తి చెప్తాం. కేవలం బాహ్య ప్రయోజనమే కాకుండా మానసిక ప్రయోజనం కూడా ఉంటే మరీ మంచిది. కవిత్వం ద్వారా ఒక సోల్జరుకి డ్రిల్లు చెప్పలేకపోవచ్చు. తెలియకపోవచ్చు గానీ ఒక ఊహ్యం బద్దలకొట్టించగలం. ఉత్సాహం యిచ్చి రక్తంలో వేడినధికం చేసి. ఎన్నెన్నో ఉన్నాయి. తేల్చుకోవలసినది, అణాపరక ఏం చాల్తుంది చెప్పు. అంచేత ఈ నెలాఖరికి యిక్కడికి చేరుకో. యిక్కడ Hotel Charges ఎలా ఉన్నాయని రాయమన్నావు. సెబాస్ అభ్యుదయ రచయితా ! మేం తాగుతున్న గంజో కదుగో సగపాలు ఇయ్యకపోము. హొటేళ్లలో దిగేవాడు స్నేహితుడికి రాయకూడదు. ముండనుంచుకున్నవాడు పెళ్లి ఊసెత్తకూడదు. పదిరోజులు నాకతిథిగా ఉండు. నెలాఖరు అనడంలో అర్ధభూయిష్టంగా రాసాను. అంచేత తప్పకుండా రా. నిన్ననే శ్రీశ్రీ లక్నో నుంచి దిగేడు. dis-charge అయిపోయేడు. నువ్వు కూడా వస్తే అక్కడికి మంద పూర్తవుతుంది. కృష్ణశాస్త్రి మొదలయిన కాకినాడ కవులకి నా కవిత్వం తెలియకపోడంలో వింత లేదు. నవ్యకవిత్వంలో వారొట్టి స్తనంధయులు. నా పద్యాలు నిజంగా ఆనందించేందికి ఏ Spender ఓ, Andre ఓ అయితే నా స్థానాన్ని గుర్తెరగ్గలుగుతారు. కనీసం ఓ ఛటోపాధ్యాయ, అబ్బాస్ అయి ఉండాలి. అహంచేత అంటున్న మాటలు కావు. బంగారం Modesty చేత నేను బంగారాన్ని కానంటే అది ఆత్మవంచన అవుతుంది. నెలాఖరులోపున మట్టుకు రావొద్దు. నెలాఖరికి రాక తప్పదు.

More in person

తప్పకుండా రా

Yours

నారాయణబాబు

(దస్తూరీ (సంతకం కూడా) శంకరశాస్త్రిది)

[illegible]

- 4 -

[illegible]

[illegible]

No/[illegible] Sarty. Sgt.
RAF Record Office
ANDHERI Bombay.

[illegible]

అంధేరీ 8-8-88 (!)

అయ్యా - సోమయాజులు గారూ మీరు ఉత్తరం రాయనందుకు నమస్కారాల మిరియాలు నూరు నూరుతున్నాను. గుండెల అమాందస్తా' వేజుల్లో వే జి (సి). మీరు నా మీద ఇంత చిన్నచూపు చూస్తే భరించగలనా చెప్పండీ; మీ చేత రాయబడి నాకు అందని ఉత్తరానికి సమాధానం నేను ఉత్తరించకపోతే నేను ఎలా ఉత్తరవాదినవాలో శెలవివ్వండి. మదరాసు విడిచేస్తూ నేను రాసిన ఉత్తరం అందిందా?

అందులో ఈ మధ్య మీరు తెలుగు పత్రికలు చూస్తూ ఉంటే శ్రీ పురిపండా పులిపంజా విప్పి చెడి స(్రియలిజం చెడ రాస్తూ ఉండటం చిత్తగించే ఉంటారు - నేను పులిపంజా బూతు స్వజేళజం రాస్తున్నారని నేరారోపణ చేసేను. ఈ విశ్వాస రాహిత్య తీర్మానం బలపరించిందికి పురిపండాని వెలివేసిందికి నా వోటు సిద్ధంగానే ఉంది. శ్రీశ్రీ సిద్ధాంతాలకి విడాకులు ఇచ్చేందుకు ఇంకా నేను ఆయత్త పడలేదు. చాలావరకు ఏకీభవించడం జరుగలేదు. నమ్మకాలు ఒకదాని నుండి ఒకటి (అనగా నా, అతని) దూరదూరంగా...

Page-2

జరిగిజరిగి వెళిపోతున్నాయి. నారాయణబాబు కవిత్వం కూడా పూర్వ గాధాలహరి సాయంలేందే నాబోటి సాహిత్య మాధ్యమిక తరగతివాడికి బోధపడటం లేదు. అతని రచన రుద్రాక్షపాకంలో ఉంటున్నాది. అనుభవించలేకపోవడం నా తప్పుకాదని నేను పిడికిలి పట్టి చెప్పగలను. గంగ కడుపులో, సింధు గర్భమున లవణసాగరపు లోతుల్లోపల దాగిన నేత్రాగ్ని కథ నాకు తెలియకపోడం క్షమింపరాని అపరాధమా? లేక శ్వేత పర్వతపు శిఖరాంచలముల కదలిన కనకభాండం కథ ఒక ఆచార్యుడు శ్వేత-తెల్లని, పర్వతపు-కొండలయొక్క, శిఖర-శిఖరముల యొక్క అని ప్రతిపదార్థం, తాత్పర్యం చెపితే గాని బోధపడనట్టు రాయడం నారాయణబాబు గొప్పా! ఇరవయ్యో శతాబ్దంలో వాణ్ణి. పఠాబి ప్రభాతరేజరు, లోకంపుటియర్ అన్నా బోధ పర్చుకోగలను, నేను పూర్వం చూసిన చిత్రపఠాల పురాణగాథల నుపయోగిస్తే...

Page-3

అర్థం చేసుకోగలను. అందుకే శ్రీశ్రీ నేనూ కలసిరాసిన ఒక పజ్యంలో

పాడుకలల పాలకడలిలో

పాలపీక నోట్లో పెట్టుకొని

మద్రాసు మీద

పడుక్కుంది కాలం. అని అన్నా

ప్రళయం, శ్రీకృష్ణ పరమాత్మ ఇవన్నీ పాఠకుడికి వెంటనే స్ఫురించే అవకాశా లున్నాయి.

కుర్రాళ్ళ నినాదాలే కవిత్వం అంటున్నారు. సహించగలరా? శ్రీశ్రీ కొంత చెత్త రాస్తున్నాడు. ఏవేనా అంటే

కుర్చీలు విరిగిపోతే

కూర్చోడం మాననట్లు కొత్త రచనల్

కూర్చెడి శక్తి నశిస్తే

చేర్చదగు నొకింత చెత్త సిరిసిరి మువ్వా !

అంటాడు. నేనూ వప్పుకొంటూ సాహిత్య రేఖాగణితంలో సంవిధానం, సామగ్రి అనేవి x, y అక్షాలు, సాహిత్యం రచన వాటి ధర్మాలని అనుసరించి ప్రసాదించ బడగా మహారచన ఉద్భవిస్తుందనే T.S. ఇలియట్...

Page-4

పండితుడి వేదాంతం. గానీ చెత్తంతా ప్రచురించాలా ? నేనైతే ప్రచురించి ప్రజలను మోసగించను.

మదరాసులో ఉన్నప్పుడు పిఠాపురం నుండి ఒక సాహిత్య మండలి కళాకేళీ నికేతనం కుర్రాళ్లు, పిచ్చి కుర్రాళ్లు మదరాసు యాత్ర కొచ్చేరు, వాళ్ల తో అన్నాను. కృష్ణశాస్త్రి మీద కాదు, శ్రీశ్రీ మీద ఇప్పుడు మనం తిరగబడాలని. శ్రీశ్రీ నాకు ఆప్తబంధువు, దగ్గర స్నేహితుడు కావచ్చు. గానీ అతని సాహిత్యం తో విసుగెత్తిపోతున్నాను. ఎందుకూ ఉపయోగ పడకుండా.

నిజవేఁ ఉద్రేకం కలక్కపోడం కవి తప్పు కాదు అనడం తప్పు. ప్రతి సంఘటనకీ జలదరించి ఆలాపించని వాడిని కవి అని ఎలా అన్ను !

ఉత్తరం రాస్తారా ?

IN9/46929AC, Sastri Bs
R.t. Act Record Office
ANDHERI Bombay

4-4-44 తేదీని చమత్కారంగా
8-8-88 అని ఆరుద్ర మార్చి రాసారు.

SRI. NARAYANA BABU

Sri Narayana Babu
Poet - Actor

Hurrini Hadagulli
Dated 4-Ma 19

Dear Somayajulu,

నీ ఉత్తరం చేరింది. చాలా సంతోషము. ఆత్మహత్య రోజులు పోయాయి. భావకవిత్వంతోపాటు. డాక్టరు X-ray Photo చూచినట్లు జరిగిపోయిన జీవితాన్ని దర్శిస్తున్నా. ఆరుమాసాలు అయింది, నేను ఒకరికి వ్రాసిగాని నాకొకరు వ్రాసి కాని. అంచేత నీ ఉత్తరం కొంత ఆనందం యిచ్చింది. నీవు తెనాలి వచ్చావని, సభలో పద్యాలు చదివావని తెలుసుకొని సంతోషిస్తున్నా. నేతిబీరకాయలన్నట్లు ఏమిటీ అభ్యుదయ రచయితల సంఘం. కవిత్వం గురించే చెప్పుకుందాం, ప్రోగ్రెసివ్ రైటర్స్ వద్దు. రైటర్ ఎవరేనా ఉన్నార, ఒక్కడు తప్ప ఆయన ఎవరు? పేరు చెప్పగలవు? Reactionary's ఉన్నారు, అయితె రిఏక్షనరీ అవందే Progressive Writer అవలేదు, రిఏక్షనరీగానె ఉండిపోతే, వాడి బ్రతుకు అంతే. నాకు అంతా అల్లాగె కనపడుతున్నారు. రచయిత క్రింద, సానుభూతిపరుడు అని ఉంది. అంటె, అనుభూతి లేకుండా, రచిస్తున్నవారు, సభ్యులుగా చేరేటప్పుడు చూసేది, యీ సానుభూతి? అక్కడికది చాలు.

భారతి నా మౌనశంఖం ప్రకటిస్తె ఆశ్చర్యపడాలి గాని లేకపోతే కాదు. భారతి ప్రకటిస్తుందన్న నమ్మకము నాకు ఎప్పుడూ లేదు. కాని కొన్ని కారణాలచేత పంపవలసి వచ్చింది. విశ్వనాథ సత్యనారాయణ అంతటివాడిచేత, మాకొక నవల ఫలానా మోస్తరుగా కావాలి అని చెప్పి వ్రాసి పంపిస్తె తిరగకొట్టింది. యిక్కడ నేను ప్రవాసంలో ఉంటున్నా. పత్రికలు ఏవిరావు. అంచేత నీ కథలు నేను చూచె అవకాశం లేదు.

Page-2

నీవు పంపుతె చదువుతా. నాకు చిన్న ఉపకారం చేసిపెట్టాలి. గోఖలెగారు తెనాలిలో pen & ink లో నా sketch వేసి యిచ్చారు. దాన్ని నీకు పంపుతా. ఒక బ్లాకు చేయించి పంపే బాధ్యత పెడుతున్నా. బ్లాకు కాపరు ప్లేటు అయి ఉండాలి. ఎంచేతంటె చిరస్థాయిగా ఉండేందుకు యిది చేసిపెట్టాలి. తప్పదు.

యిఖ సంఘం పుచ్చుకోడం గురించి నీవు చేరు అంటె చేరుతా. లేకపోతె నాకు అట్టె పట్టింపు లేదు. నీవు personal గా చాలా interest తీసుకుంటున్నావు. కాబట్టి సంతకం చేసి పంపిస్తున్నా. నీ యిష్టము వచ్చినట్లు చేయవచ్చు. ఏదొ పేపరు తెనాలి ప్రకటన అని వ్రాశావు. దానికి కూడా నీకోసం పంపుతా పద్యం.

శ్రీశ్రీ రేడియోలొ పని చేస్తున్నాడని విన్నా చేయలేద, ఆంధ్రప్రభలోనైనా యీయరా? ఒక్కడు ఉన్నాడ, కుటుంబంతొ ఉన్నాడా? రుక్మిణీనాధుడు అక్కడ ఆంధ్ర వారపత్రికలో ఉన్నాడ?

శ్రీ కుటుంబరావు, గోఖలె మొదలైన స్నేహితులనందరిని అడిగానని చెప్పు. నీవు తరచు నాపేర వ్రాస్తూ ఉండాలి. మళ్లా వ్రాస్తాను. నా చిరునామా మార్చాను. మీద నిచ్చా చూడు. వెంటనే వ్రాయి బహుశా నేను యిప్పుడు చిన్న ఊరు వెళుతున్నా. మళ్లా మూడు నాలుగు రోజులలో యిక్కడికి వచ్చేస్తా.

శ్రీ।। నా।।

శ్రీ [illegible] గారికి

నమస్కారములు.

[illegible]

మద్రాసు
4-5-44

శ్రీ సోమయాజులు గారికి
నమస్కారములు

కథల ఎన్థాలజీ వొకటి వేయాలని అన్ని ఏర్పాట్లు చేసుకున్నాము. మీ 'ఎంపు' అనే కథను వేయాలని కోరిక. తాము అంగీకరించాలి. తమ వార్తలు ఏమీ తెలీటం లేదు. శ్రీరంగం సోదరులు యిక్కడ వేసవి విహారం చేస్తున్నారు. ఈశ్వర సెట్టి కులాసాగా ఉన్నాడా ? తమ ఉత్తరం కోసం ఎదురు చూస్తుంటాను

మిత్రుడు
జ రుక్మిణీనాధశాస్త్రి
4-5-44

ఆంధ్ర అభ్యుదయ రచయితల సంఘం.

కార్యదర్శి :
[illegible]

[illegible]

[illegible]

ఆంధ్ర అభ్యుదయ రచయితల సంఘం

కార్యదర్శి బెజవాడ

చదలవాడ పిచ్చయ్య 23–5–44

ప్రియమైన సోమయాజులుగారు !

వందనాలు

మీ లేఖ చేరింది. సంగతులు గ్రహించాను. చాలా కాలానికి వార్త పంపిన మీకివే నా ధన్యవాదాలు.

మీరు పంపిన గేయాలు రాకపూర్వమే సంచిక అచ్చయింది. అదీగాక ఒక్క వీరేశలింగం గారి జీవిత అనుభవాల్ని తెలుపువాటికే సంచికలో స్థానం యివ్వాలనుకున్నాం. అంతే చేశాం. సంచిక నర్సాపూర్ అడ్రసుకు ఒక కాపీ పంపాను. అది లేఖ కన్నాముందే చేరవచ్చు.

ఈమధ్య నేను, కోదండరామశాస్త్రి కల్సి ఒక నాటిక వ్రాశాం. నీవెక్కడ ఉంటుందీ తెలియక పంపలేకపోయాం. ఈరోజు ఒక కాపీ పంపుతున్నా. చదివి అభిప్రాయం వ్రాయండి.

బెంగాల్ కరువు ప్రదేశాలు చూచి రావడానికి మన కమిటీ తరపున కొందరిని పంపవలెనని వుంది.

Page-2

బహుశా మీరు మీ ఖర్చులతో అంగీకరించమని కోరుతున్నా విశ్వనాథ సత్యనారాయణ పోవడానికి అంగీకరిస్తారనే నమ్మకంతో వ్రాస్తున్నాం తప్పకుండా అంగీకరించాడు. యింకా కృష్ణశాస్త్రిని కూడా కల్సుకుందావను కుంటున్నా. కృష్ణశాస్త్రి కూడా వస్తాడని నమ్మకం వుంది. అయితే అప్పుడు మీరు, నేను, విశ్వనాథ, కృష్ణశాస్త్రి, ప్రయాగ కోదండ రామశాస్త్రి కల్సి వెళ్లడం జరుగుతుంది.

మీరు వెంటనే జవాబు యిస్తే యెప్పుడు బయలుదేరవల్సిందీ సమాధానం వ్రాస్తాను. జాబుకోసం యెదురు చూస్తూంటా. సెలవు.......

ఇట్లు

చదలవాడ పిచ్చయ్య

Madras
27-5-1944

Dear Mr Chaso,

I hope this letter finds you at Vzm hale and healthy. If you have not already known it let me inform you that I am working with Mr A. Ramakrishna Rao for his Natali Players. I am being paid Rs 150 Per mensem. The following is my residential address —

Avanti Niketan
19, Ponnuswami Naicken St.
Srinivasapuram
Royapettah

I am making serious efforts to publish "Avanti" as well as my Mahaprasthanam group of poems. I have decided to be my own publisher. If I am not able to collect a thousand rupees

2

I had better not write poems at all and think of doing something else. I have thought of a scheme to collect the money. I have many dependable friends in many places. You are one such friend. Can you collect some money at Vizia-nagram. 5 Rs. shall be mini-mum contribution. I shall print a limited number of copies of SSS (500) & sell each copy for 5 Rs. I request you to furnish me with a list of all the donors so that I can send a copy each to every one of them. Can I count upon you to collect a hundred rupees at Vizianagaram? I am out to collect 500 Rs at Madras. All the money so realised will

3

go to printing suffering so much error. This time I am determined to do it. And I will do it.

Do send your S.D. & Engl. immediately to my above address. I believe Mr. Appala Swami has rendered some of your stories into English. Do send them also to me. May I say that your latest story in The Bharati impressed me profoundly? You know I am not saying this just to please you. If possible get this story translated by R.A.S. Have you seen "Tomorrow" a PADMA publication from Bombay. I have written to its Editors offering my cooperation in editing the Telugu Section. I am awaiting a reply from them.

4

Com. Kumbhampati Satyanarayana invited me to FSU congress to be held at Bombay. Com. Alla Pitchaiah suggested that I should come Bengal on behalf of PWA Andhra. I had reluctantly to turn down both the offers because my presence at Chirala is absolutely necessary in connection with my present activities. Please don't think that I am converted to Roy-ism because I am working with Mr. Ramakrishna Rao. I assure you that my heart is sound. Convey please my regards to 'RAS'. Please take from him certain French copy of poem Great Masturbator etc & if possible their English translation which he promised to do for me. Write to me at your earliest convenience.

I am!
Yours fraternally
Sri Sri

Madras

27-5-1944

Dear Mr. Cha So,

I hope this letter finds you at VZM hale and healthy. If you have not already known it let me inform you that I am working with Mr. A. Rama Krishna Rao for his Natali Players. I am beeing paid Rs. 150 per mensum.

The following is my residential address...

Asanti Niketan,
19, Ponnusami Naiker St.,
Srinivaspuram,
Royapettah.

I am making serious efforts to publish Asanti as much as my మహాప్రస్థానం group of poems. I have decided to be my own publisher. If I am not able to collect a thousand rupees

Page-2

I had better not write poems at all and think of doing something else. I have thought of a scheme to collect the money. I have many dependable friends in many places. You are one such friend. Can you collect some money at Vizianagaram. 5 Rs. shall be minimum contribution. I shall print a limited number of copies of మహాప్రస్థానం and sell each copy for 5 Rs. I request you to furnish me with a list of all the doners so that I can send a copy each to every one of them. Can I count upon you to collect a hundred rupees at Vizianagaram? I am out to collect 500 Rs. at madras. All the money so realised will

Page-3

go printing మహాప్రస్థానం and అశాంతి . This time I am determined to do it. And I will do it.

Do send your కత్తెరపిట్ట immediately to my above address. I believe Mr. Appala Swami has rendered some of your stories in to English. Do send them also to me. May I say that your latest story in Bharati impressed me profoundly and you know I am not saying this just to please you. If possible get this story translated by RAS. Have you seen 'Tomorrow' AIMA publication from Bombay ? I have written to its Editors extending my cooperation in editing the Telugu Section. I am awaiting a reply from them.


Page-4

Com. Kambhampati Satyanarayana invited me to 7s u congress to be held at Bombay com. Alla Pitchaiah suggested that I should tour Bengal on behalf of PWA andhra. I had reluctanly to turn down both the offers because my presence at Chirala is absolutely necessary in connection with my present activities. Please don't think that I am converted to Royism because I am working with Mr. Ramakrishna Rao. I assure you that my heart is sound. Convey please my regards to RAS. Please take from him certain French texts of poems great masterbator etc. and if possible their English translation which he promised to do for me. Write to me at your earliest convenience

I am,

yours sincerely

Sri sri


POST CARD
REPLY.
ADDRESS

మిత్రులు చాసో గారికి నమస్కారాలు. ఉభయకుశలోపరి. మీకు ఉత్తరం రాద్దామని నిన్న-మొన్న-యివాళా అనుకున్నాను. రాయబోతూ, కార్డు తెస్తుండగా మీ యీ జమిలి కార్డు వచ్చింది. భాయి, బద్ధకిస్తున్నాను గదా అని కోప్పడకండి. నొప్పి కలుగుతుంది బాబా !

మీ కథలు

నేను ఎంత సంతోషిస్తున్నానో, వుప్పొంగుతున్నానో – ఎలా రాయడం. ఆంధ్ర విజ్ఞానసమితిలో 'అభ్యుదయ రచనల' మీద నా, బాబును ఢీకొని పోరాడాను. ఉదాహరణ – వాడికీ నాకూ – మీ పిల్లాడు బడికి పోయిన కథ (ఎందుకు పారేస్తాను నాన్నా !) అనేది మీరు రాస్తున్న కథలు – వీటిని గురించి – నన్ను రాయమంటారా ? రాస్తే స్తుతి అని కోప్పడరు కద ?

Page-2

శ్రీశ్రీ ప్రస్తుతం మద్రాసు నివాసి నాతో మాట్లాడడు. ద్వేషిస్తాడు. నా బాబు 20 కచేరీ రోడ్డు, మైలాపురం, మదరాసు.

నరసింహం (ఎర్రతేలు కావ్యకంతుల సోదర పుత్రుడు వాడేనా ?) వ్యాసాలు పడుతూన్నై. మంచిది.

'జయంతి కుమారస్వామి' అన్నది – మీరు ఊహించినట్లు
'జలసూత్రం రుక్మిణీనాథశాస్త్రి' అనే వాడి Pen - name.
'కుమారస్వామి జయంతి' అనే పండగ (పోనీండి వో తిథి) నాకు తోచినది.
అంచేత అల్లా మార్చాను. ఇదీ కథ.

ఈ నెలాఖరున శ్రీ నా. బాబును మద్రాసులో సన్మానిద్దామని 'పర్స్' ప్రజెంట్ చేద్దామనీ – ఇక్కడి రచయితలమగు మిత్రులం ప్రయత్నిస్తున్నాము. 116 లు యిద్దామని 'సర్ రియలిజాన్ని' (వాడిలోని దాన్ని) సమూల నాశనం చేశాను. దాన్ని వదలి వాడు ప్రొగ్రెసివ్ రైటర్ అవుతాడు. పైగా యిక్కడ ఇబ్బంది పడుతున్నాడు. మీరు మీకు తోచిన చందా పంపప్రార్థన. ఇందుకే

రాద్దామనుకుంటున్నది. ఇది శ్రీశ్రీ కి కిట్టనట్టు వార్తలు. నిజమో. అబద్ధమో ! ఏమైనా రచయితల సన్మానం చేస్తాం. 116 యిస్తాం. వాడు ఎందుకూ కాక సఫర్‌కావటం – సుతరామూ ఉపేక్షించతగింది కాదు. మీ సహాయమును మీరు చెయ్యండి. మీ ఉత్తరానికీ దానికీ ఎదురు చూస్తూవుంటాను. నెలనెలా
కథలు పంపండి. లేటెస్ట్ భారతిలో కథ ఇంకా చదవలేదు. వొక్కటి మాత్రం ఖాయం. రకరకాల జీవితాన్ని అన్ని భాషల్లో అన్ని ఎక్స్‌ప్రెషన్స్‌తో చెప్పటం మీకే చెల్లింది. ఇందుకు నా నమస్సులు.

మీ
జరుక్మిణీనాథశాస్త్రి
18–8–44

Madras
19-8-1980

Dear Chala,

Janakiraman was telling me about your letter. Did you not receive mine posted a few centuries ago? At present I am living on Moon's equator meaning

19. Ponnusamy Naicken St.
Srinivasapuram
Royapettah

I have translated more than ½ Dozen Saroyan stories, then two or three days I am in a mood to do more. Wanted a publisher who coughs down some cash.

Pl. convey my pranams to RAS (Tyagam; [illegible])

([illegible])

The above in parenthesis. At my leisure I shall translate into English broad case per BDC into Tamil out to Trichy etc

TO LET

Time

Sri Sri

Madras
19-8-1980

Dear Chaso,

Jarukmin was telling me about your letter. Did you not receive mine posted a few centuries ago ? At present I am living on noon's equator meaning -

19 Ponuswami Naiker st., Srinivasapuram, Royapettah

I have translated more than ½ dozen saroyan stories these two or three days and I am in a mood to do more. Wanted a publisher who coughs down some cash. pl. convey my pronouns to RAS (Tafari, Hail Se LASKI).

Page - 2

హరిద్వారంలో ఒక మఠం కట్టిస్తున్నాను. దాని పేరు అశాంతి నికేతనం. గడ్డిపరకలు ఏరుకుందామని ఆంధ్రదేశ పర్యటన చెయ్యదలచుకున్నాను. నా 'మహాప్రస్థానం' గీతాలు అచ్చువెయ్యని 'ఆంబోతు'లై తిరుగుతున్నాయి. వాటికొక పుస్తెకం కట్టించాలి. 1200 రూపాయలు కావాలని ముద్రాక్షసులు కోరుతున్నారు.

The above in parenthesis. At my leisure I shall translate into English broadcast per BBC in to Tamil out to Trichy etc.

yrs a verse.

Sri Sri

శ్రీశ్రీ 1944లో రాసిన ఉత్తరానికి
కావాలనే 1980 అని చమత్కారంగా రాసారు.

[illegible]

[illegible]

1. [illegible]

2. [illegible]

[illegible]

The pronouns of Sri Sri' are accepted

చిన్నిపల్లి వీధి
21-8-4491

శ్రీశ్రీ జీ,

చంద్రలోకంలోంచి ఈ మధ్య కబుర్లు వొచ్చాయి. చంద్రలోకవాసులు చుట్టూ ఎక్కువగా ఉన్నారు. క్రీ.శ. 2000 జనవరిలో కాబోలు శ్రీశ్రీ గారు పన్నెండు వందల రూపాయిల ప్రణాళిక పంపుకున్నారు. నటాలివాళ్లు మెడ్రాసు మొదలు పై వూళ్లలో నటనా చమత్కారం చూపిస్తునందున చిరునామాలు దొరక్క వితంతువార్త అయినా పంపలేకపోయాను (వితంతు = wireless)

మహాప్రస్థానం ఆవుల్లోని ఆంబోత్తై పైరులు మేస్తున్నాదని పట్టపగ్గాలు తెప్పించాలని ప్రయత్నం చేశాను. అభ్యుదయ రచయిత సంఘం దసరాకే వీలైతే మహాప్రస్థానం ముద్రారాక్షసుల బారి నుంచి తప్పించి పుస్తకంలో బంధనం చేయిద్దామని నిర్ణయం చేశాను. ఆపై రచయితల సంఘం తరపున పుస్తకం అచ్చై వొచ్చేస్తుంది. తప్పులు తడకలు లేకుండా ఉచితమైన బైండింగుతో పుస్తకం అచ్చు వేయించే పూచీ "చాసో" మీదుంది. మాకు అచ్చు వేయనిచ్చే అధికారం (ఒక ముద్రణానికి మాత్రమే) ఇస్తే బహుజన ప్రీతికరం. ఇక్కడ రంగాచారిగారి కిచ్చిన కాపీ అంతా అచ్చైపోయింది. 1200ల పేచీ తీరిపోతుంది. పుస్తెకం కట్టించొచ్చు. ఏటంటారు ? పల్లెటూళ్లో పరిస్థితులు బాగు లేవండి.

హరిద్వారంలో అశాంతి నికేతనానికి ప్రయాణించుదామని హోల్డాలు తీసీసరికి అశాంతి నికేతనం ఇండియా అంతా కట్టబడి ఏనాడో అయిందని తెలిసింది. ఇండియాలో ఒక్కొక్క వూరు ఆ నికేతనంలో చంద్రశాలలై ప్రజ్వలిస్తున్నాయి. హరిద్వారం ప్రయాణం ఆపేసి వీధి కాలువ అరుగుమీద దశమహావిద్యలు గురించి రాస్తున్న అనశర్మగారితో నిన్నరాత్రల్లా కూచున్నాను.

పిచ్చి ప్రపంచంలోకి దిగిచూస్తే రెండు ప్రశ్నలు వొచ్చాయి. రెండు జవాబులు తక్షణం - సహేంద్ర తక్షకాయ స్వాహా - దిగిరావాలి.

1. అభ్యుదయ రచయితల సంఘం తరపున ఒక ప్రచురణకి మహాప్రస్థానం కృతిని ఇప్పిస్తారా ? వెంటనే అచ్చు ప్రారంభం అవుతుంది.

2. అంగీకారమైన తక్షణం ఈ సంగతి గురించి అభిప్రాయం ఇక్కడ్కి జవాబించుతారా ?

3. టపారీకే లాస్కీ మళ్లా సింహాసనాసీనుడై పిల్లకాయిల్తో ట్యూటరు కుర్చీలో కూచున్నాడు.

The pronouns of Sri Sri are accepted. But the grammarian called them relative

Yours
"चाso"

శ్రీశ్రీ ఉత్తరానికి చాసో అంతే చమత్కారంతో 1944 లో రాసిన ఉత్తరానికి 44-91 అని రాస్తూ జవాబునిచ్చారు.

Madras
August 25th

Dear [illegible],

[illegible]

[illegible]

1. [illegible] De luxe Edition [illegible]

2. [illegible]

2

[illegible] Andhra [illegible]
[illegible]. [illegible] black & white [illegible].

[illegible] (I am subject to correction.)

[illegible]

[illegible]

[illegible] 4 [redacted] [illegible]

3

[illegible]

Saroyan [illegible] 1 2 3 4 5 6 7 8 [illegible] little story [illegible]

[illegible]

[illegible]

[illegible] English Journalism [illegible] English Daily [illegible]

Saroyan [illegible]

4 [illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible] project [illegible]

[illegible] point [illegible] point blank [illegible]

[illegible] point [illegible] blank [illegible]

Madras
august 25th

Dear 'గంటి' యాజులు గారు,

మీ ఇంటిపేరులోని , " **चा** " పేరులోని సోమ (రసం) నేను తాగేశాను. మీ ఉత్తరం Imp గా వుంది. నా గత ఉత్తరంలో మీకు చెప్పడం మరిచిపోయాననుకుంటా. Natali తో నన్ను బంధించిన సిల్కుదారం తెగిపోయిందని, ఇప్పుడు ఎప్పట్లాగ గాలిలో తేలుతున్నానని.

అసలు సంగతి : అభ్యుదయ రచయితల సంఘం నా poems ని అచ్చువేస్తుందని నేననుకోను. ఎందువల్లనంటే నేను విధించే షరతులు చేదుగా వుండవచ్చు కాబట్టి.

1. ప్రతి ఒక్కంటికి 5 రూ. ఖరీదు చొప్పున అమ్మడానికి వీలయిన De Luxe Edition వెయ్యాలి. (ఇది బూర్జువా వ్యవహారం అని మీరు గొణగడం నాకు వినబడుతోంది).

2. గుడిపాటి వెంకటచలం గారి ఉపోద్ఘాతం, నా టీకా తాత్పర్యాలు,
ఇద్దరు ముగ్గురు Andhra artists వెయ్యగల త్రివర్ణ లేదా black &white చిత్రాలు ఇవన్నీ కలిపి అచ్చు వెయ్యాలి.

3. మహాప్రస్థానం మీద trade చేసి నాకు బతకాలని లేదు. కాని కొంత డబ్బు చేసి నాకు "అశాంతి" అచ్చు వెయ్యాలని మాత్రం వుంది. అభ్యుదయ రచయితలు గ్రంథం ప్రకటిస్తారు గాని నాకు డబ్బేమీ ఇవ్వరు. (I am subject to correction).

ఇవీ ప్రధానమైన అభ్యంతరాలు. సుమారు 3 నెలల కిందట నేను రాసిన ఉత్తరం అందినట్టు రాశారు కాదు. అందులో మహాప్రస్థానం సంగతి ఉల్లేఖించాను టూకీగా –

కొంతడబ్బు సంపాయిస్తాను. ఇక్కడ దామెర్ల వెంకట్రావు గారు కొంత cash కీ కొంత credit కీ పుస్తకం అచ్చువేస్తారు. ఆంధ్రదేశం మొత్తం మీద 500 కాపీలైనా అమ్మలేకపోతానా అని ధైర్యం.

పైన చెప్పిన షరతుల్లో మొదటి రెండూ అభ్యుదయ రచయితలు satisfy చేస్తే మూడోది withdraw చేసుకుంటాను.
మీరు కూడా తిరుగు టపాలోనే జవాబు రాయండి.

Saroyan కథలు అరడజను దాకా తర్జుమా చేశాను. ఇంకో రెండు కూడా చేస్తాను. 12345678 అనే అతని కథని title story గా చేసి ఎనిమిది కథల సంపుటం వేయిద్దామని చూస్తున్నాను.

సొంతంగా కొన్ని కథలు రాశాను. అయితే ఒక సంపుటానికి త్వరలోనే అట్టి సిద్ధి చేపడవచ్చు.

శంకరశాస్త్రి మీకెమైనా ఉత్తరం రాశాడా ? నాకు రెండుత్తరాలు బాకీ.

అప్పలస్వామి గారికి English Journalism లోకి రావాలనే కుతూహలం వుందా ? త్వరలో ఒక English Daily వెలుగు చూడవచ్చు. అంచేత అడుగుతున్నాను. ఇప్పటిమట్టుకి అంతా హేజీగా వుంది. మరోమాటు సవిస్తరంగా రాస్తాను.

Saroyan కథలు ప్రకటించడం విషయమై అభ్యుదయ రచయితల ఉద్దేశం ఎలా వుంటుంది ? అనుకూలంగా వుంటే ఈ క్షణం సంపుటి సిద్ధం చేస్తాను.

రామకృష్ణారావుగారితో నాకు గల స్నేహాన్ని పురస్కరించుకొని చాలామంది నేను రాయిస్తునని భ్రమపడ్డారు. అది యధార్ధం కాదన్న సంగతి తెలియవలసిన వాళ్లకి మాత్రం తెలిస్తే చాలు.

బహుశా వచ్చే నెలలో నేను బెజవాడ వెళ్ళి నాలుగు రోజులుంటానని తోస్తుంది. తేదీ మొదలైన వివరాలు ముమ్ముందు మీకు తెలియజేస్తాను.

మీ కథల సంపుటి వేస్తానని చాలాకాలం కిందటే అన్నారు. ఆ project ప్రస్తుతం ఏ దశలో వుంది.

ఈ ఉత్తరం దగ్గరపెట్టుకొని point వారీగా point blank గా రిప్లయించండి.

మీ చంద్రలేఖ స్త్రీ లింగమా పుంలింగమా? ఈ point కి మాత్రం blankగా జవాబిస్తే చాలు

Yrs ever Sri Sri

బెజవాడ

ఆశీస్సు 21-8-1944

చదలవాడ పిచ్చయ్య

ప్రియమైన సోమయాజులు గారు !

మీరు కార్య నిర్వాహక సమావేశానికి వస్తారని ఆశతో 12వ తేదీ సాయంకాలం వరకు యెదురు చూచుకొని, మీరాక యెందువల్లో తప్పిపోయింది. ఎంతో వుత్సాహంతో వున్న మా ఆశలు ఒక్కసారి కూలిపోయాయి. మీరే కారణంవల్ల నిలచిపోయింది బోధపడక విచారించాం. విచారం అలానే మాలోనే తిరిగింది గాని వెంటనే మీకు తెల్పలేకపోయాం. చాలా విషయాలు చర్చించబోతూ తప్పకుండా మీరు కూడా వుండాలనే అభిప్రాయంతో విజయనగరం వచ్చి మిమ్మల్ని తప్పకుండా రమ్మనమని కోరి వున్నాను. ఏవో అవాంతరమైన కారణాలవల్ల వుండిపోయి ఉంటారని నాలో నేను సమాధానం చెప్పుకున్నాను. అంతకన్నా ఏం చెయ్యగలను ?

తీర్మానాలు పంపుతున్నాను. ఈ తీర్మానాలలోనివి మీవంతు కార్యక్రమాన్ని పూర్తి చేస్తారని విశ్వసిస్తున్నాను. జాబు చేరుతూనే మీ కార్యవర్గ సమావేశం జరిపి విషయాలన్నీ చర్చించి మీవంతు కార్యక్రమాన్ని పంచుకుని సమాధానం వ్రాయండి. మీకు రాష్ట్రసంఘం కార్యక్రమం కన్నా హెచ్చుగా చేయడానికి పూనుకుంటారని నమ్మిక.

రంగాచారిగారు యిస్తానన్న పుస్తకాలు వెంటనే తీసుకుని పంపండి. అప్పారావుగారి నోట్సు, వుత్తరాలు (ఇంగ్లీషు వాటిలోనివి) కాపీలు వెంటనే పంపితే చాలా ప్రయోజనం వుంటుంది. తప్పకుండా పై పనులన్నీ పూర్తి చేస్తూ వెంటనే జవాబు వ్రాస్తారని నమ్ముతున్నాను.

పెద్దమ్మాయికి, చిన్నమ్మాయికి నా ఆశీస్సులు. మంచి పాటలు నేర్చుకొని మహాసభలో పాడటానికి తయారుగా వుండమని చెప్పండి. తప్పకుండా యిద్దర్నీ మహాసభకు తీసుకురావాలి.

మీ అమ్మగారికి వందనాలు చెప్పండి. అంతా కులాసాగా వున్నారని ఆశిస్తున్నాను. సమాధానం కోసం యెదురు చూస్తుంటా. సెలవు.

ఇట్లు

చదలవాడ పిచ్చయ్య

[illegible]

14/11/44

బెజవాడ
3-11-44

ప్రియమైన సోమయాజులు గారు
వందనాలు

రెండు మాసాల నుంచి మనం లేఖల ద్వారా కూడా పరిచయం లేకుండా వున్నాం. ఇలా లేఖల ద్వారా కూడా సంబంధం లేకుండ వుండటం చాలా నష్టం వస్తుందనుకొంటా.

నైజాం వెళ్లాను. హైదరాబాద్‌లో అభ్యుదయ రచయితల సంఘాన్నేర్పరచాను. 'తెలుగుతల్లి' అనే పత్రికను అభ్యుదయ రచయితల సంఘ ఆధ్వర్యాన నడుపడానికి అన్ని యేర్పాట్లు చేశాను. ప్రథమంగా లక్ష్మణరాయ సంచికను తెలుగుతల్లి ప్రత్యేక సంచికగా తెచ్చాను. ఇకముందు తెలుగుతల్లిని ప్రతిమాసం తేవాలి. మనం దగ్గర సంబంధం పెట్టుకొని అన్ని సంఘాలు తప్పకుండా ప్రతినెలా వ్రాత సంచికలు తెచ్చేలా చేస్తేనే పత్రికను చక్కగా అందర్నీ ఆకర్షించేలా చేయగలం. అభ్యుదయ సాహిత్యానికి రూపానివ్వగలం. ఆ పని చేస్తేనే అభ్యుదయ రచయితల సంఘంలోకి ఇంకా దూరంగా వున్న రచయితలు కూడా రాగలరు. మనం కృషి చేస్తే తప్పకుండా త్వరలోనే అభివృద్ధికి సంఘాన్ని తీసుకుపోగలం.

మహాసభ డిసెంబరు ఆఖరువారంలో బెజవాడలో జరుపుటకు ఆహ్వాన సంఘాన్ని యేర్పరచుటకు నిర్ణయం చేశారు. 10-11-44వ తేదీన ఆహ్వాన సంఘాన్ని

Page-2

యేర్పరుస్తారు. మహాసభ నాటికి మీ కమిటీ తరపున యింకా రెండు సంచికలు తయారుచేసేలా చూడండి. ఇప్పుడు తెచ్చిన సంచికను వెంటనే పంపండి. చిత్ర రచన పోటీకి మీ సంఘంలోని చిత్రకారులను పాల్గొనేలా చేయండి. మహాసభకు ప్రతినిధులుగా రావడంలో క్రిందిటి యేడాది కన్నా అభివృద్ధిని చూపడంలో ప్రయత్నం చేయండి.


సభ్యుల్ని చేర్పించారా? అయితే యెంతమంది ? ఇంకా చేర్పించు చున్నారా ? ఈరెండు మాసాలలో మీరు చేసిన పని వివరాలను గురించిన రిపోర్టు పంపండి. యెంత త్వరలో పంపితే అంత మంచిది. తప్పకుండా పంపుతారనే ఆశతో ఎదురుచూస్తుంటా


అందరికీ అభివందనాలు చెప్పండి. మీ బిడ్డల్నిద్దర్నీ మహాసభకు తీసుకువస్తానన్నారు. వాళ్లచేత పాటలు పాడిస్తామన్నారు. ఆ విషయం జ్ఞాపకం చేస్తున్నాను. వాళ్లకు నా ఆశీస్సులు. మీ అమ్మగారికి వందనాలు.

సెలవు

ఇట్లు

చదలవాడ పిచ్చయ్య


POST CARD
ADDRESS ONLY
INDIA POSTAGE


Madras
5-11-44
Dear friend,

Madras
5-11-44

Dear Friend,

ఇది తాత్కాలిక ఉత్తరం. ఉత్తరోత్తరా పెద్ద ఉత్తరం రాస్తాను. ఇది ఇన్నాళ్ల ఆలస్యానికి క్షమార్పణ పత్రం. ఒక ఉత్తరం బాకీ ఉన్నట్లు అప్పు పత్రం కూడాను. (శంకరశాస్త్రి నాకు ఇటువంటి అప్పు ఎక్నాలెడ్జి చేస్తూ లోగడ ఒక ఉత్తరం రాశాడు) నిన్న సాయంత్రం నేనూ నారాయణబాబూ ధంకాచారి గారూ Charles laughton ఫిల్ముకి వెళ్లాము. సారోయన్ కథలు నేను తర్జుమా చేసినవన్నీ అచ్చయి పోయాయి. మరేదైనా రాసి పంపిస్తాను. విజయనగరం కాలేజినించి Sonty Krishnamurti అనే III B.Sc విద్యార్థి తమ 'సంధ్య' లిఖిత పత్రికకు గురజాడ అప్పారావుగారి మీద వ్యాసం రాయమని స్టాంపుల సమేతంగా ఉత్తరం వేశాడు. Before the imaginary statue of Gurazada Appa Rao

Page-2

అని రాయాలనుకుంటున్నాను. అభ్యుదయ సంచయం కూడా లిఖితంగానే వస్తుందా లేక ముద్రితంగానా? అప్పలస్వామిగారికి నా 'ఉత్తమ–కోరికలు' best wishes అందియ్యండి. ఈ మధ్య కవితా సమితికి ప్రాణప్రతిష్ఠ చేసే ప్రయత్నాలు జరిగాయి. 'వైశాఖి' లిఖిత పత్రిక వెలువరిస్తున్నట్లు యలమంచిలి నుంచి ఉత్తరం వచ్చింది. ఇంకా జవాబేదీ రాయలేదు. పురిపండా ఆప్రాంతాల్లోనే ఉన్నాడట. కలుసుకున్నారా? నా పెద్ద ఉత్తరానికి ఆగకుండా వెంటనే జవాబు రాయండి మీరు

Sri Sri

Madras.
16-11-1944

Dear Chaso,

[illegible] technical [illegible] mechanical [illegible] Subeditor [illegible]

[illegible]

Saroyan [illegible]

[illegible]

2

[illegible]

Sri Sri.

Madras
16-11-1944

My Dear Cha So,

మీరు నాకూ, నారాయణబాబుకూ రాసిన ఉత్తరాలు అందినవి. ఇంగ్లీషు పత్రికలో మీరనుకుంటున్న రకం కష్టాలుండవు. స్వయంగా రచన సాగించవలసిన అగత్యం కూడా ఉండదు. పత్రికా నిర్వహణకి సంబంధించిన technicalities మీరు త్వరలోనే ఆకళించగలుగుతారు. ఆ పిమ్మట Machanical గా పని సాగిపోతుంది. Sub editor అనే జంతువుకి కోరలుండవు. చాలా సాధువు.

సంధ్యకి వ్యాసం వార్చలేదు. "నరకంలో నేనూ గురజాడా" అని ఓ రచన ప్రారంభించాను. లిఖిత పత్రిక కాబట్టి నాలుగైదు పుటలు తెల్లగా వుంచేస్తే ఐదారు రోజుల్లో వ్యాసం పంపుతాను.

Saroyan కథలన్నీ ప్రకటితమైపోయాయి, వివిధ పత్రికలలో మళ్లీ కూర్చొని రాయాలి.

అప్పలస్వామి గారిని గురించి మేము

Page-2

ఆలోచించనియ్యకుండా చేసింది మీ ఉత్తరం. ఆలోచించడం మానం.

అప్పారాయ వర్ధంతిని ఒక జాతీయోద్యమంగా చెయ్యాలి గాని తద్దినంలాగ కాదు. ఎవడికివాడు మమ అనుకుంటే సరిపోదు.

మహాప్రస్థానం అచ్చువేస్తామని నవ్య సాహిత్య పరిషత్తువారు అడుగుతున్నారు. అంతకుముందు రాసిన వృత్తాలు వగైరా కూడా ఇంకో పుస్తకం వేస్తారట. నేను జవాబేదీ రాయలేదు.

ఉభయకుశలోపాలుకారీ

Sri Sri

ONLY

CARD

23-11-44
పాలతేరు

మహారాజశ్రీ బ్రహ్మశ్రీ చాగంటి సోమయాజ్లు పంతులు గారి సన్నిధికి,

విధేయుడు వఝ్ఝుల చిన సీతారామస్వామి శాస్త్రి నమస్కారములు

ఆర్యవర్యా తమ దయగల జాబందినది. తాము నిర్వ్యాజముగా నాకొనరింపదలcచిన గౌరవమును బొందcజాలకున్నాననియు శ్రీ అప్పారావు పంతులు వారి యెడల నాంధ్రలోకము చూపవలసిన కృతజ్ఞతలోc బాల్గొనc జాలకున్నాననియు వ్రాయుట కెంతయు లజ్జించుచున్నాను. నేను వయోవృద్ధుcడనైతిని. కాళ్లు మిణుకులు పట్లు. కనులంట నీరు ద్రవించు చుండును. ఇట్టి స్థితిలో సైతమిప్పుడు కూడా పాలతేరిలో నుండవలసిన వ్యావహారికపు చిక్కులు గల్గుట చె వచ్చియున్నాను. నేనింక నిప్పటి రయిలు ప్రయాణములు బండ్ల ప్రయాణములు చేయcజాలను.

Page-2

నన్నుక్షమింప వేడుకొనుచున్నాను. శ్రీ అప్పారావు పంతులు గారి లోకోత్తర జీవితచరిత్ర విశేషములలో నాకు దెల్సినవి చాల యల్పము. 1912 సం॥ మొదలుకుని మాత్రమె నాకు వారి పరిచయము కల్గినదని జ్ఞప్తి అయినను నాకు జ్ఞప్తి యందున్న విషయములు వ్రాయుదును. ముఖ్యముగా భాషా విషయమున ప్రాచీనులు వ్యావహారిక భాషతో మహాకావ్యములు వ్రాసిరని కాని, వ్రాయనగునని కాని వారి యుద్దేశము కాదు. కన్యాశుల్కము ప్రవాసనమగుటచే వ్యావహారిక భాషనుపయోగించిరి. చిత్తగింపుడు.

విధేయుడు
వఝుల చిన సీతారామస్వామి శాస్త్రి
పాలతేరు

The Variety Agencies

PUBLISHERS, BOOK-SELLERS & REPRESENTATIVES

Date

The Variety Agencies,

PUBLISHERS BOOK-SELLERS & REPRESENTATIVES

Proprietor: [illegible]

[illegible]
BEZWADA

Date 14-3-45
19-3-45

[illegible]

[illegible]

[illegible]

The Variety Agencies
Publishers Book-Sellers & Representatives

Governorpet
BEZWADA
Date 14-3-45

Proprietors :
Arunaprachuranalu

శ్రీ చా. సోమయాజులు గారి సముఖమునకు

నమస్కారములు,

తమరు దయతో వ్రాయించిన ఉత్తరము చేరినది. సంగతులు గ్రహించినాము. యింతవరకు మేము వేసిన పుస్తకములకు గ్రంథకర్తలకు ఏమియూ యివ్వకుండ వేసి యుండలేదు. మేము ప్రచురించు యీ సంపుటికి పెద్ద ఆదర్శమేమియూ లేదు. మా ప్రచురణల తరపున కవులందరి కథలు కలసిన సంపుటివేసి ఒక మంచి ప్రచురణ మావి ప్రచురణల తరపున యివ్వడమే నా ముఖ్య వుద్దేశ్యము.

షుమారూ 20–25 కవులవి శ్రీ విశ్వనాథ, శ్రీ పాప, శ్రీ బుచ్చిబాబు, శ్రీ వేలూరి, శ్రీ మొక్కపాటి, శ్రీ నోరి, శ్రీ ముద్దుకృష్ణ, చలం, శ్రీ మల్లాది రామకృష్ణశాస్త్రి, శ్రీశ్రీ, శిరోమణి యిత్యాదులు, చక్రపాణి, కుటుంబరావు, గోపీచంద్ యిత్యాదులవి వేయవలయునని సంకల్పము.

కథకులను శ్రీరామకృష్ణశాస్త్రిగారు, సూరిగారు పేర్కొన్నారు. అడ్రసులు కూడా వారే యిచ్చినారు.

మీరు వ్రాసినట్లు ఒకటి రెండు ప్రచురణలకే అనుమతి కావలయును గాని యీ పుస్తకమునందు వేసుకొనుటకే గాని తతిమా హక్కులు – రేడియోకు గాని, స్క్రీనుకుగాని, యిత్యాది విషయములతో – అనగా తర్జుమాలకు గ్రామ్ ఫోను రికార్డులు వగైరా యావత్తు విషయములలోనూ హక్కులు గ్రంథకర్తలవేనని స్పష్టముగా ప్రచురించుతాము. శ్రీకవి కొండల వెంకట్రావుగారు మాత్రముమాకు కథ పంపుతూ వ్రాసినది. ఏమనగా ప్రస్తుతపు ముద్రణకు 5.0.0 పంపవలసినదినిన్నీ సంకలనములో వేసుకొనుటకు తప్ప కథ యొక్క తతిమ్మా హక్కులు యావత్తు వారివేననిన్నీ వ్రాసినారు. గాన తెలుపుతున్నాను. మాకూ యీ విషయములో చాలా క్రొత్త.

శ్రీ సూరిగారు, శ్రీ మల్లాది రామకృష్ణ శాస్త్రి గారి సహాయము వల్లనే యీ సంకలనమునకు తలపెట్టినాము. శ్రీమ. శాస్త్రిగారి కథకు రూ 10-0-0 యిచ్చినాము. ఆలాగుననే తమకు కూడా పంపుచున్నాము.

చిత్తగించవలెను
కంభంమెట్టు సత్యనారాయణ


Rs.

పండగలగాయితూ యింతవరకూ జ్వరపడినాము. కొంచెము మశూచి పడవచ్చునని నా తలంపు. పథ్యము పుచ్చుకున్నాము. భగవత్ కృపవలన మరల తమ జవాబు చూచి తమకు మరల వుత్తరము వ్రాసుకుందుము.

చిత్తగించవలెను
K. Satyanarayana

Madras
5 - ? - 45

Narsapur


POST CARD
ADDRESS ONLY

Chaganti Somaya Garu
c/o Poduri Surya-narayana Garu
Araden,
Narasapur
W. Godavari Dt.

Madras
5-4-45

శ్రీ చాగంటి సోమయాజులు
Narasapur

మిత్రమా !

మీ లేఖలన్నీ అందినవి. జవాబు వ్రాయుటకు ఆలస్యానికి కారణం – ఆలస్యమే. (బద్ధకం, ఒంట్లో బాగులేకపోవడం) "అభ్యుదయ రచయితలు" వ్యాసాన్ని చూసి మీ అభిప్రాయం వ్రాసారు. కాని నా వుద్దేశం, కొంచెం కదలిక పుట్టించాలనే మంచి, వాదోపవాదాలు అప్పుడప్పుడు ప్రచురిస్తుండటం pep మాగజీనులకు అలవాటేగా. అంతేగాని, అంతకంటే మీరు వేరేవిధంగా తలచకండి. నారాయణబాబు కలిసినప్పుడల్లా మిమ్మల్ని తలచుకొంటూనే వుంటాం. మీ రచనలు పంపండి.

చిత్తగించండి.

ఇట్లు
?....

M. SURI
MADRAS

శ్రీ [illegible]

[illegible]

K. Kadambarao garu,
765 Parsi colony
Dadar - Bombay 14

[illegible]

[illegible]

18.4.45

M. Suri
Madras
శ్రీ సోమయాజులు గారికి నమస్కారములు.

క్షమించాలి ఆలస్యానికి. మీరు రూపవాణి ఆఫీసుకు వ్రాసిన నేను ఇవాళే చూడటం తటస్థించింది.

శ్రీ కొడవటిగంటి కుటుంబరావుగారి అడ్రసు :

K. Kutumba Rao garu

765, Parsi Colony, Dadar, Bombay-14

మీకు ఈ ఉత్తరం సరి అయిన అవసరానికి వ్రాయలేక పోయానేమో అని చింతిస్తున్నాను.

ఢంకా ప్రత్యేక సంచికలోని "లేడీ కరుణాకరం" ఎంతో బావుంది.

మీరు దయవుంచితరచు రూపవాణికి కథలు పంపవలసినదిగా ప్రార్థన

భవదీయుడు
Suri
18-4-45

POST CARD

ADDRESS ONLY

M.R.Ry.

Chaganti

garu

Kalpa

Vizianagaram

via B.N.R.

25-6-45 నక్కలతోట
బందరు

సోమయాజులుగారికి నమస్కారములు.


మా అబ్బాయి నెంబరు జాగ్రత్తపెట్టి, జ్ఞాపకం ఉంచుకొని, ప్యాసు అయినట్లు తెలుసుకొన్నారు. మీరు నాయందు చూపుతూ ఉన్న అభిమానానికి నేను ఎంతో సంతోషిస్తున్నాను. జమదగ్ని ఈ వూళ్లో లేడు. "ఋషి లోయల్లో" ఉద్యోగం అయింది. బహుశః ఈసరికి వెళ్లి ఉంటాడు. అసలు అతని స్వగ్రామం నూజివీడు. సూరిగారికి మీ ఉత్తరం చూపినాను. సంతోషించారు.

నా రచనలను గురించి నరసింహశర్మ (శాస్త్రి?) గారు ఏమంటారో వినాలని ఉంది. మీ మిత్రులందరికీ నాయందు అభిమానం ఉందని మీ ఉత్తరం వల్ల తెలుసుకొని సంతోషించాను. మా పెద్దవాడు కాలేజీలో ప్రవేశిస్తాడు. రెండోవాడు స్కూలు ఫైనలులోకి వచ్చినాడు. వచ్చే డిసెంబరు నెలలో అమ్మాయి పెండ్లి చేస్తాను. మిత్రులందరూ కట్నాలు లావుగా తేవాలి. జాగ్రత్త చెయ్యండి. మీ పిల్లలూ మీరు కులాసాగా ఉన్నట్లు అప్పుడప్పుడు వ్రాస్తూంటే సంతోషం. నిన్న ముట్నూరు కృష్ణారావు గారు పోయినారు. ఇవ్వాళ కొట్లన్నీ మూసారు. కాఫీ, సిగరెట్లు ఏమీ దొరకలేదు. చాలా చికాకుగా ఉంది.

మా గురువుగారు విశ్వనాథ శర్మ గారికి నా నమస్కారాలు చెప్పండి.

ఉంటాను.

ము.న.



POST CARD
ADDRESS ONLY

Chaganti Somayajulu
KASPA
Vizianagram
Viz. Dt.

weakness which you may perhaps not induce yourself to excuse. Why did you not tell me something about RAS of neighbor fabbro? He has told him he Grand Masturbatua which he promised to render into English for me. Mind, you remind him please! That's all for the present.
Sincerely yours Sri Sri

Madras
29-6-45

Dear Chaos,
Your letter. Contents noted, contented. Condone delay in replying. Arudra is here. "Send my [illegible]" says he. Where is Narayana Babu? I throw back the question in yr face. He is last heard at Pithapur.
News — I am on the staff of Anandavani. Send some stuff by way of contribution. Puripanda has been here. [illegible] is at Bezwada preparing to prepare a 2nd edition of [illegible].
I am at work on [illegible]. It is a bourgeois

Madras
29-6-1945

Dear Chaos,

Your letter contents noted, contended. condone delay in replying. Arudra is here.

"send my దండు పాటలు "says he. Where is Narayana babu? I throw back the question in yr face. He is last heard at pithapur. News -- I am on the staff of Anandavani. Send some stuff by way of contribution. Puripanda has been here. Muddu krishna is at Bezavada. Preparing to prepare a 2nd edition of వైతాళికులు.

I am at work on సిరిసిరిమువ్వ శతకం. It is a bourgeoi's weakness which you may perhaps not induce your self to excuse. Why did you not tell me something about RAS. Il miglior fabb'ro ? He has with him the grand masterbateur which he promised to render into english for me. Mind, you remind him please !

That's all for the present

Sincerely yours Sri Sri

ఉద్యమం వర్ధిల్లాలి!

[illegible]

Madras
11-7-45

Dear Mr. చాసో

మీకు ఉత్తరం రాసి ఆర్నెల్లూ, ముఖాముఖిని మాట్లాడి ఏణ్ణర్ధం అవవస్తున్నాది. శ్రీశ్రీ ద్వారా నేనెలాగున్నానో మీకు తెలుస్తూనే ఉందను కొంటున్నాని అనుకొందికి అవకాశం యిది ఉండిందికి అవకాశం ఉందా ?

మల్లాది రామకృష్ణశాస్త్రి గారు ఈ ఊళ్లో ఉన్నారు. ఆయనికి మీ కథలు చదివి వినిపిస్తున్నా రేపు. లేడీ కరుణాకరం అనే కథ ఆయన చదివేరట. narration బావుంది. చాలా బావుంది అన్నారు.

కొడవటిగంటి కుటుంబరావుజీ బొంబాయిలో ఓసారి చాసోని ఇక్కడికి (బొంబాయి) తెప్పించే ప్రయత్నం చేద్దామా అని ప్రశ్నించారు. శుభస్య శీఘ్రం అన్నా. బొంబాయి రాకూడదూ ?

మద్రాసు కులాసాగానే ఉంది. నారాయణబాబు అక్కడ తేలేడా? అప్పలస్వామి గార్కి నా కృజ్ఞతాభివందనాలని తెలియచెయ్యండి. బొంబాయి నుంచి ఈరాకి ఉత్తరం రాశాను. మహాకవి మహా-గురుజాడ పంపమని. బొంబాయిలో కామ్రేడ్సుతో నాకున్న పరిచయం విజైనగ్రంలోని బాంధవ్యం తెగిపోకుండా ముడి వేస్తున్నాది. శక్తిని ప్రతివారం చదువుతున్నా. నెలకి P.W. కి శక్తికి చందా కాక 3 నుండి 5 దాకా యథాశక్తి చందా ఇస్తున్నా కు.రావు తనొక కుర్రాడు కాకపోయినా కామ్రేడంతవాడు. మీలాగే అన్నివిషయాల్లో చేయూత యిస్తున్నాడు. భగీరథరావు యిక్కడ లా చదువుకొందికి వచ్చేడష. ఇవాళ రాత్రి కలుసుకొంటా. ఉత్తరం రాస్తారా ?

ఎప్పుడో ఒకనాడు పార్కులో అకస్మాత్తుగా కలుసుకోవచ్చు అని ఆశిస్తున్నా. చిన్నాజీ కళ్లని అడిగేనని చెప్పండి. మీ కొబ్బరిచెట్టు నుండి దింపిన బొండాల్లో ఒకటి కురిడీ చేసి దాచండి. వచ్చి తింటాను.

ఎర్ర పెన్సిలుతో రాసిన ఈ లేఖ నా లాల్ సలామ్స్ అందిస్తున్నాది. అందుకోండి.

C/o.
శ్రీశ్రీ

Arudra

4.1.46.

Speaking

quickly.

start.

The Widow Christian
Convert comes
back to
village

సోమయాజులుగారూ !

మీకోసం నేను వచ్చాను. నాకోసం మీరు వెళ్లారని విన్నాను. మరి నేను త్వరగా వెనక్కి వెళ్లి ట్రయినువేళకి సిద్ధం కావాలి కదా ! మీరూ గణపతిశాస్త్రీ కలిసి గోదావరి స్టేషనుకి వచ్చెయ్యండి. రావాలని చెప్పడానికే వచ్చాను. అక్కడ నుంచి మీకున్నూ ఏర్పాటులన్నీ చేసాం సమ్మతమా !

4-1-46 వ్రా కృష్ణశాస్త్రి

[illegible] 17.

[illegible]!

[illegible] nacontua [illegible]

[illegible]

[illegible]

[illegible] Titles [illegible]

Titles are somewhat clumsy.

[illegible]

[illegible]

POST CARD

18 FEB 46

ADDRESS ONLY

[illegible]

Vizianagaram

(B. Rly)

‘విద్యామందిరము’ వీరభద్రపురం
రాజమహేంద్రవరము, ఫిబ్రవరి 17–1946

ఆశీర్వచనములు,

మీ కథల సంపుటి పూర్తిగా చదివాను. అన్నింటిలో చమత్కారము కనిపిస్తున్నది. మీలో ఎక్కువగా raconteur

లక్షణాలు కనబడుతున్నవి. ఇక కథకులు మీరు అవుతారని నా విశ్వాసము. రచన మీద బాగా నిగా ఉంచండి.

కథానిక అని చెప్పడానికి వీలున్నది “మొక్కుబడి” అందులోనూ ఎక్కువ పాత్రలున్నవి. అన్నీ sketches వలె కనిపిస్తవి.

Titles are somewhat clumsy.

భాష బాగున్నది. పాత్ర పోషణ ఉచితముగా ఉన్నది. మాండలీయక పదాలవల్ల మజా హెచ్చింది. రచనలు ఇంకా దీర్ఘంగా ఉంటే సంతృప్తి కలుగుతుంది.

మీరు కుశలమని తలుస్తాను. మిత్రులు అప్పలస్వామి గారిని, డాక్టరు R.L. నరసింహం గారిని, వసంతరావు వెంకటరావు గారిని, విశ్వనాధ కవిరాజు గారిని, మేడూరి శ్రీరామమూర్తి గారినీ నమస్కారపూర్వకముగా చాలా చాలా అడిగానని చెప్పండి. తమ్ముడు నారాయణబాబు ఎక్కడ ఉన్నదీ తెలియదు.

మేమంతా కుశలము.

ఇతిశివమ్ !

శివశంకరశాస్త్రి

Bhagavati Somayajulu garu

Kuchimanchi Agrah…

AMALAPURAM

14.3.47.

19A Mosque St.
Saidapet
14-3-47

సోమయాజులు గారూ,

నేనూ, చక్రపాణి గారూ మీ కథ కోసం ఎదురుచూస్తున్నాం.

నేను రాసిన ప్రకారం నార్లగారికి రాసి చూశారా ?

మీరు తెలుగులో చిన్న కథ గురించి పాశ్చాత్య సాహిత్యం గురించి పాఠాలు చెబుతారని రాస్తున్నాను.

విశేషాలు రాయండి. ఎక్కువ టైము లేదు, కథ వెంటనే పంపండి.

Editor ఆంధ్రజ్యోతి, 37, ఆచారప్పన్ వీధి, Madras - 1

ఉంటాను

కొడవటిగంటి కుటుంబరావు

Sri Chaganti Somayajulu garu
Kuchimanchi Agraharam
AMALAPURAM

వివరణ

ఖర్చు లెక్క – చాసోది కార్డు వెనక పక్క

0-5-0	Bundy
0-1-0	soda
1-8-0	bus
0-3-6	cofee
1-4-0	meal
0-2-3	---
0-2-0	---
0-12-0	bus
0-2-0	coffee
0-2-0	coffee
0-1-6	repair
0-1-0	cig
0-1-0	k
0-1-0	soda
4-15-3	

POST CARD

ADDRESS ONLY

INDIA POSTAGE

Kasba

Vizianagram

(B.N.Ry)


ఆంధ్ర సాహిత్యమండలి
బరంపురం

మిత్రమా,

తమ ఆదేశానుసారముగా గత నవంబరు 30వ తేదీ నందు ఇచ్చట గురజాడ అప్పరాయ వర్ధంతి విజయప్రదంగా జరిపించినాము. మహాకవి అప్పారావు గారు గావించియుండిన సాంఘిక వాఙ్మయ భాషాసేవ గురించి అనేక వక్తలు ఉగ్గడించి యుండిరి.

నేను మరి వారం పదిరోజులలో విజయనగరం స్వకార్యముపై రావలసియున్నది. అప్పుడు మిమ్ముల కలిసికొని కొన్ని ముఖ్య విషయములు ముచ్చటించవలసియున్నది. ఇచ్చట మేము గత 30వ తేదీన "Gurazada Appa Rao Society" నొకటి నెలకొల్పితిమి. దాని ఆశయం కవిగారి జీవిత రహస్యములను, వారి లేఖలు మూలమున కనుగొనుటయే. ఈ సందర్భములో తామేమైనను కృషి చేసినారా? - జవాబు వ్రాయించండి.

=/వెం/రామమూర్తి
6-12
కార్యదర్శి - సాహిత్య మండలి



POST CARD
ADDRESS ONLY

Mr.
Chaganti Somayajulu Gar
Short Story writer

Vizianagaram
Vizag Dt

బందరు
8-9-50

Dear Somayajulu gar

మీరు విజయనగరంలో ఉన్నదీ, మద్రాసులో ఉన్నదీ తెలియక రెండు ఊళ్లకూ ఉత్తరాలు వ్రాస్తున్నాను. సంబంధం విషయమై మీ ప్రయత్నం ఏమైంది? ఆ విషయమై ఏమైనా చెపుతారని ఆదుర్దాగా ఉన్నాను. వెంటనే జాబు వ్రాయండి. మీరూ పిల్లలూ అంతా కులాసాగా ఉన్నారని తలుస్తాను. మద్రాసు వెళ్లుతారా? మా అబ్బాయిని కూడా పంపుతాను. మీవద్ద ఉంచుకొని కనిపెట్టి చూస్తూ ఉండండి. ఆ సంగతి ఏమైనది ముందు వ్రాయండి. శక్తినంతా పలుకుబడినంతా ఉపయోగించి ప్రయత్నం చెయ్యండి. మీ జాబు కోసం ఎదురుచూస్తుంటాను.

మునిమాణిక్యం . .

2nd side

మీరు మద్రాసు వెళ్లేటప్పుడు దారిలో ఉంది కాబట్టి ఒకసారి మచిలీపట్టణం రండి. తప్పకుండారండి.

మున

51

RAMSHA,
Samalkot

Dear friend,

POST CARD

ADDRESS ONLY

Ramsha
Samalkot

Dear friend,

మీ ఉత్తరం. తిట్టటమూ (........) నా ముఖ్యవృత్తి కనుక నన్ను మీ ఉత్తరం గాయపరచలేదు. అందులో బాధపడే విశేషమేమీ లేదు. "గాంధీజీ...." కథ మీద మీ విమర్శతో ఏకీభవిస్తున్నాను. నన్ను పొగడేవాళ్లను చూస్తే నాకసహ్యమే. నేను ఎవళ్లనీ పొగడను; హర్షిస్తాను కాని. ఎందుకంటే, పొగడటం పొగడ్తను ఆశించటమే.

ఈ కథల్లో మీరు చూపించిన లోపాలన్నీ నేను ఎరిగున్నవే. మరికొన్ని పెద్ద లోపాలు మీరు చూపించవలసిందని కోరుతున్నాను.

విశేషాలు వ్రాయండి

రాంషా

KALAKELI
A PROGRESSIVE BI-MONTHLY

Editor:
SOMASUNDER

PITHAPURAM
EAST GODAVARI
15-4-52.

Dear Sri Chari,

[illegible]

SRI Chaganti
SOMAYAJULU
Author.
KASPA.
x. Vizianagaram.

Editor
Somasundar

PITHAPURAM
East Godavari
18-4-52

Dear Sri Chaso,

మీ 15వ తేదీ ఉత్తరం. ఆనందం. మీ "కుక్కుటేశ్వరం" (ము?) కథ వెంటనే చదివాను. మొదటి సంచికలో ప్రకటిస్తున్నాను. నాకు బాగుండడం వల్ల మాత్రమే. మీరు పేద్ద రచయితలని గౌరవం వల్ల, చూడకుండానే, పేరు చూడగానే ప్రెస్‌కి పంపుతున్నాని అపోహపడకండేం? నచ్చకపోతే దయతో తిప్పి పంపినప్పుడు కోపగించడం కూడా భావ్యం కాదు సుమండీ! ఎందుకేనా మంచిదని ఇప్పుడే మనవి చేసుకుంటున్నాను. సరే, కళాకేళికి వ్యాపారదృష్టి లేదు కనుక తలో 116 లు పంపమన్నారు. అవశ్యం అలాగే చేదాం. వెధవది. నూట పదహార్లేమిటి! సోషలిజం రానివ్వండి. అక్షరలక్షలిప్పిస్తానుగా!

ఇంతకీ వేళాకోలాలకేంగాని – నా పత్రికలో రచయితల జీవిత చరిత్రలు సంక్షిప్తంగా వేసే సాంప్రదాయం ప్రవేశపెడుతున్నాను. మీ జీవితచరిత్ర క్లుప్తంగా వ్రాసి పంపగలరా? ఆవిధంగానే శ్రీ నా. బాబు గారి జీవితచరిత్ర కూడా– వారికి రాస్తే పొందడం కష్టమని మీకే విన్నపాలు పంపుకుంటున్నాను.

second side

ఇంకా డబ్బు జతపడలేదు. మే 15 నాటికి ప్రథమ సంపుటి తెద్దామని ప్రయత్నం. చాలామంది ముఖ్యులు దయతో కోరగానే రచనలు పంపారు. అదేం పాపమో శ్రీ అ.న. శర్మ గారు కనీసం ఉత్తరం ముక్క కూడా రాయలేదమండీ – నా మీద అంత కోపమెందుకు చెప్మా! సరేనండి. ఏం చేస్తాం. సెలవా? జవాబిస్తారా? విశేషాలు తెలుపుతారా? నా పత్రికలో ప్ర.జ. అనే శీర్షిక ఉంటుంది. ఇందు సాహిత్య కళా సాంస్కృతిక సమస్యలపై సంపాదకులు గాని – సంపాదకులు కోరిన ప్రముఖ రచయితలు గాని పాఠకుల ప్రశ్నలకు సమాధానాలిస్తారు. అక్కడి యువ సాహితీపరుల్ని ప్రశ్నల పరంపర పంపమని నా మాటగా చెప్పండి. మరిచిపోయాను. ఉంటా

సోసు

POST CARD

ADDRESS ONLY

INDIA

విశాలాంధ్ర
22-8-52

చాసో నిర్దయమయా!

నీ ఉత్తరం. బకిరిన, నలిగిపోయిన కార్డుముక్క అందింది. పొరపాటున అడ్రసు సరిగ్గా వ్రాశావు కనుక; నీ చుట్ట కాల్పులానే కాలిపోతుందనుకున్నాను: కాని ఫరవాలేదు శాంతిసభలు ఈ నెల 30, 31 సెప్టెంబరు 1లో ఏలూరులో జరుగబోతున్నాయి. రచయిత సంఘ నిర్మాణం కోసం ప్రయత్నం అక్కడే. కనక నిన్ను పిల్వలేదని భావించక, తప్పక ఏతెంతువని అస్మదాదుల యాశ; విధిగా నువ్వు రావాలి తప్పదు. నేనూ వస్తాను. నువ్వు వచ్చేటప్పుడు ఒక ఉత్తరం రాయి. 'మగువ పొలపు తెల్పు మలయమారుతము' కదా నీ కార్డు ముక్క; కాదు చుట్టముక్క. కుంకుడాకు పంపు. కథానికకై ఎదురు. రచయితల సంఘ నిర్మాణంలో వెనకబడడం మనకు మంచిది కాదు. అందువల్ల నీ రాక. అప్పలస్వామి గారికి ఉత్తరం రాశాను. ఇంకా జవాబు లేదు. కారణం తెలియదు. నా బాబుగారికి వందనాలు

అమ్మాజీ తులసీల క్షేమం వ్రాయి. ఏదో అంటావు. అన్నీ అబద్ధాలే; నేనక్కడున్నన్నాళ్లూ ఏ పనీ కలసి చేసిన పాపాన పోలేదు. ఇక్కడకొచ్చాక నీకు పుట్టుకొస్తున్నాయి. plans అన్నీ గాలికే.

2nd side

పైడిరాజుగారికి ఉత్తరం రాస్తున్నాను. ఆయన కులాసా రాయి. త్వరలో ఒకసారి విజయనగరం వస్తాను.

మిత్రుడు

అవసరాల

22/8/52

దసరాకు ప్రత్యేకం
ఒక కథానిక పంపు
reality లేకపోతోందని
అనే రచయితలు రాసి పంపాలి
కదా స్వామీ! అన్నట్లు వీరభద్రరావుగారు college లో join అయినారా?
ఏలూరు నిన్ను expect చేస్తున్నాను. ఏలూరెళ్లాలి; కాదు. రావాలి.

[illegible] [redacted] [illegible] [redacted] [illegible]

[illegible] [redacted] [illegible]

POST CARD

ADDRESS ONLY

INDIA

[illegible] (Post & Writing) [illegible]

VIZIANAGARAM

[illegible]

C/o. వెప్పల్లి రాధాకృష్ణమూర్తి
ఎగ్రికల్చరల్ డిమానిస్ట్రేటరు ఆఫీసు వద్ద
దుర్గా అగ్రహారం, విజయవాడ-2
(8 Sep 1952)

సోదరుడు చా.సోకు :

నీకుక్కుటేశ్వరం కథ భారతిలో తిరిగి చదువుకున్నాను; అభిప్రాయాలు అలాగవుంచు. ఏలూరు ఈ మధ్య వెళ్ళడం నుంచి నీకుత్తరం రాయలేకపోయాను. జవాబు ఈయనందుకు అన్యథా భావించకు. కథలు నీవి వరసగా భారతి, ఆంధ్రపత్రికలలో వస్తాయనుకుంటాను. నేను కోరిన ప్రకారం ఒక కథ దసరాకు పంపలేదేమి? పంపు. టైము లేదు. ఏలూరు సభలలో కవితాగానం నువ్వు నా॥ బాబు చేయలేదని నొచ్చుకున్నాను. ఆ సభల విషయాలన్నీ తరవాత విపులంగా చెప్తాను. అంతవరకు కొంచెం ఓపిక పట్టు; రచనల ప్రకటనలు మాత్రం ఎన్నడూ మానకు. వెంటవెంటనే ప్రారంభించు. ఈ డిసెంబరులో నా కథల సంపుటి తెస్తాను. రుధిరజ్యోతి అచ్చు ఒకటి తీసి రిజిస్టర్డ్ post లో పంపుతావా? అన్నట్లు అప్పలస్వామిగారిని ఒక సంగతి కనుక్కొని నాకు వెంటనే ఉత్తరం రాయి; ఆయనను వెంటనే కలుసుకోవలసింది. ఏమీ ఆలస్యం చేయకు. భారతిలో వ్యాసం వస్తుందో రాదో చూశాక దాని సంగతి, తర్వాత రాస్తాను. అంతకుముందు వ్రాసిన వ్యాసం కళాకేళి నుంచి తెచ్చివేశాను. అది నాదగ్గరే ప్రస్తుతానికి వుంది. దానిని విశాలాంధ్రలో వేసుకుంటే అభ్యంతరం ఆయనకేమన్నా వుంటుందా? నేను ప్రకటించుకోవచ్చునా? వెంటనే వ్రాయి.

అమ్మాజీ, తులసి కులాసాగా వున్నారా? ఇప్పుడు రాలేను. ఏమి చేయడం? డిసెంబరు కాన్వొకేషన్‌కు వస్తాను. అ.న. గారు ఉత్తరం వ్రాయరు కదూ! పండిత శబ్దం వ్యర్థంగా పోదులే. అందరికీ నమస్కృతులు.

yours,
As Rao

[illegible]
18-2-53

[illegible]

[illegible]

మద్రాసు
18-2-53

మిత్రమా,

అభ్యుదయ రచయితలు తమ భవిష్యత్ కార్యక్రమం గురించి చర్చించుకోవడానికి అ.భా. అభ్యుదయ రచయితల మహాసభ జరుగనున్న సందర్భంలో దానికి ప్రతినిధులను పంపడానికి వీలుగా మార్చి 1వ తేదీ ఉదయం విజయవాడలో ఆంధ్రాభ్యుదయ రచయితల సమావేశం జరుగుతుంది.

ఇదే సమావేశంలో ఇటీవల ఆలంపూర్‌లో ఏర్పడ్డ ఆంధ్ర కళా పరిషత్‌ను గురించి కూడ చర్చిద్దాము.

మీరు మీ ప్రాంతపు అభ్యుదయ రచయితలతో ఈ సమావేశానికి విచ్చేసి కార్యక్రమంలో తోడ్పడ ప్రార్థన.

సెలవు

తుమ్మల

14/5/53

10 Sadulla Street
T.Nagar
MADRAS-17

GORA SASTRI
Assistant Editor,
TELUGU SWATANTRA

4, Brodies Road, Mylapore,
MADRAS-4.

ఆరుద్ర
C/o. Gora Sastri
Associate Editor
Telugu Swatantra

2 Brodies Road,
Mylapore
Madras-4

సోమయాజులు గారూ!

తెలుగు స్వతంత్రకి కతలు కావాలి.

మీ కథలు ఎందులోనేనా అచ్చు కావాలి. ఈ రెండు అవసరాలని ఒకటి చేయడం నా సత్సంకల్పం.

మీరు పంపిన కథలని ఏనుగులకి కావలిసినంత రొడ్డతో కశ్మలంగా అచ్చువేయ్యడం ఈ పత్రికలో సంభవించదు. కనుక దీనికే పంపించమని నా సలహా. యథాశక్తి పారితోషికం తదితర పత్రికలవాళ్లకి తీసిపోకుండా తెలుగు స్వతంత్ర ఇవ్వగలుగుతుంది.

పంపండి.

నేను ఆమధ్య ఫిబ్రవరిలో విశాఖపట్నం వచ్చాను. పనిలోపని విజయనగరం కూడా దర్శించి అప్పలస్వామిగారినీ కూడా చూసి రెండు మూడు టన్నుల మనశ్శాంతీ, పాత జ్ఞాపకాల తియ్యదనాన్నీ ఊరగాయ పెట్టుకొని మళ్లా ఆప్రాంతాలకి వచ్చేదాకా వాడుకొందామనుకొన్నా. వీలుపడలేదు. మీరు చెన్నపట్నం ఎప్పుడొస్తారు.

ఉత్తరం నా ఎడ్రసుకీ, కథలు ఈ లేఖా శిరస్సున గల చిరునామాకి పంపండి.

ఆరుద్ర
16/5/53

ఆరుద్ర
10 Sadulla Street
T. Nagar
Madras - 17

Telephone: 8177

SWATANTRA

(Editor: Khasa Subba Rau)

Telegrams: SWATANTRA

~~Please quote~~
~~Subscr. No.~~

2, Brodies Road, Mylapore.
Madras, [illegible] 1953.

[illegible]

"SWATANTRA"
English & Telugu Weeklies
2, Brodies Road, Mylapore, Madras-4.

Subscription Rates

	ENGLISH	TELUGU
Annual ...	Rs. 20	Rs. 12
Half-yearly ...	" 10	" 6
Single copy ...	As. 6	As. 4

To

Sri Chaganti Somayajulu,
Kaspa,
VIZIANAGARAM
Vizag Dist.

SWATANTRA

(Editor : Khasa Subba Rao)

Telephone
8177

2 Bcodies Road,
Mylapore
Madras

జూన్ 2 1953

మిత్రులు చాగంటి సోమయాజులుగారికి

మీ పోస్టుకార్డుకి కృతజ్ఞుణ్ణి. నిన్నరాత్రే ఆరుద్ర వచ్చి మీరు ఉత్తరం రాశారని చెప్పాడు. మీరన్నది నిజం. నేనే మీకు ఉత్తరం రాయవలసింది. ఆమాత్రం చనువు నాకులేదా? ఉన్నదనీ అనుకుంటూ వచ్చాను. కాని... కాని... నిజం చెప్పెయమంటారా? ఆమధ్య ఒక మిత్రుడు వచ్చి అదీయిదీ చెప్పి మనిద్దరి మధ్యా కొన్ని పొగ మబ్బులు సృష్టించాడు. నేను నమ్మలేదనుకోండి. నమ్మితే ఆరుద్ర చేత ఉత్తరం రాయించేవాడిని కాదు. నేను strong loyalties ఉన్నవాడిని. మీకూ తెలుసు. సరే వివరాలు తరవాత రాస్తాను. ముఖ్యం ఏమిటంటే మనం మరెవరి మాటో విని బాధపడకండా ఉండడం. మనం ఒకరికొకరం ఆప్తవర్గంలోని వారం. Adult Education వ్యాసం తప్పకుండా పంపండి. Return Post లో ఉత్తరం రాయమన్నారు కాబట్టి యీ కార్డు. అంచేత మన్నించండి. వివరంగా మళ్లీ రాస్తాను.

మీ గోరా శాస్త్రి

38, Habibullah Road,
Thyagarayanagar,
Madras

మద్రాసు
18-6-53

ప్రియమిత్రులు శ్రీ సోమయాజులు గారికి,

మీ ఉత్తరం అందింది. 'వాహిని' లో నాని నాని, రెండు రోజుల క్రితం నాకు అందింది.

ఈలోగా శ్రీ అప్పలస్వామి గారు వ్రాసిన ఉత్తరం అందింది. వారికి కూడా ఈరోజునే జవాబు వ్రాస్తున్నాను.

నా పద్యాలు శ్రీ అప్పలస్వామి గారంతటివారు అనువదించడమనేది నాకు గర్వకారణం; ఆ ప్రయత్నం వారి అభిమానం సూచిస్తుంది కాని నా అర్హతని నిరూపించదు. అయితే అట్టి విజ్ఞులు ఊరకే నా కావ్యాలు ఏరుకుంటారా అనే ధీమా కూడా నాలో లేకపోలేదు.

ఇక - వారు ఏరిన కృతులలో 'పల్లకీ' చాలా ఉత్తమమైనదని నా అభిప్రాయమున్నూ మిగిలిన రెండూ వారు ఏ కారణము వల్ల ఏరుకున్నారో నాకు తెలియదు.

నా ఫోటో పంపమన్నారు; పంపుతాను. నన్ను గూర్చిన విశేషాలు ఏవయినా వ్రాయమన్నారు.నలుగురి నోటిలో పడ్డవే ఉన్నాయి; అయినా వ్రాస్తాను.

మీరూ మీ చిరంజీవులు క్షేమమే కదా! నారాయణబాబు ఇక్కడికి ఒక్కసారీ రాడు. చూసి ఎన్నాళ్లయిందో ! అంత మెత్తని హృదయము వాడు అంతతేలికగా ఎలాగ మరచిపోతాడో ఆప్తుల్ని ! నా చిరంజీవులు కూడా అతని కోసం తపిస్తూంటారు.

జవాబు వ్రాయించండి.

కవరు మీద చిరునామా "శ్రీ సోమయాజులు, Poet & Story Writer అని వ్రాశాను, ఈమధ్య తెనుగు స్వతంత్రలో మీ పద్యం కూడా చూశాను కనుక!

జవాబు వ్రాయించండి. 'సరిగ్గా' నా చిరునామాకే.

మీ మిత్రుడు,
కృష్ణశాస్త్రి
18-6-53

38, Habibullah Road
Thyagarayanagar
Madras

Visalaandhra

TELUGU NATIONAL DAILY

Post Box: 83

Buckinghampet P. O. VIJAYAWADA

Books

To

Sri

Chaganti Somayajulu garu

Poet

Chinnapalli vari veedhi

High School Road

VIZIANAGRAM

కల్పన మీద ఆంగ్లములో ఒక వ్యాసం పంపమని RAS కు రాశాను. ఆయన ఊరుకున్నారు. త్రివేణిలో వేద్దామనుకున్నాను.

Vijayawada
2-7-53

Visalandhra
Telugu National Daily
Buckinghampet P.O.

చానో! నమస్తే. నీ ఉత్తరం అందింది. నిన్ననే R.A.P గారికి ఉత్తరం రాశాను. ఈమధ్య సభల సందడివల్ల ఉత్తరం లేదు. ఎవరిమీద ఎందుకు ఆగ్రహం. నేను చిన్నవాడినని నీకు తెలియదా? నా బాబుగారికి చాలాకాలము రాసినా జాబులేదు. మంచి కథ పంపు. గీతాలని అప్పలస్వామిగారు ఆంగ్లీకరిస్తున్నారని విశ్వనాథ వలన తెలిసింది. మంచిది. మన గేయాలలో ఎవరెవరివి వేస్తున్నారు? నా proposals తరవాత రాస్తాను. అన్నట్టు వెంటనే ఎలాగైనా కొండుభట్టీయం; సుభద్ర, మాటామంతీ వెంటనే రేపటి post లో Regd. Book Post ద్వారా పంపుతావా? ఇక్కడ ఆ కాపీలు దొరకలేదు. వెంటనే పని ప్రారంభించాలి. నీదే ఆలశ్యం. ఆ కాపీలను పంపే కాస్త శ్రమ తీసుకోవలసిన వాడివి నువ్వే. నీ కథ అచ్చుకి పంపు. దసరాకు ఒకసారి రా. అమ్మాజీ తులసి క్షేమమేనా? నీ activities ఏమిటి? ఇక్కడ press విషయం ప్రస్తుతానికి విరమించుకో. వెంటనే books పంపు.

వుంటాను

నీ
అవసరాల సూర్యారావు
2/7/53

1953

Visalaandhra

TELUGU NATIONAL DAILY

BUCKINGHAMPET P.O. VIJAYAWADA-1

Visalandhra
Telugu National Daily

Grams Visalandhra
Office Phone No. 39
Phone No. 376
Post Box No. 83
Viajayawada - 2

Buckinghampet P.O.

5-8-53

మిత్రమా !

నీ ఉత్తరమందింది. చాలా సంతసము. నిజముగా నీ ప్రేమకు మేరలేదు. విశాలాంధ్రకు వెంటనే కథానిక పంపు. మళ్లీ మళ్లీ రాయను. పైడిరాజు బొమ్మలు special లో వేయాలి. Editor లేడు. నాల్గయిదు రోజుల్లో వచ్చాక సొమ్ము పంపేటట్టు చేస్తాను. Photo లను పంపించమను. అప్పుడతని ఫోటోతో వేస్తే బాగుంటుందని వుంచాను. కనక ఇప్పుడది పంపను.

త్రివేణీలో article వేసే పూచీ నాది. ఆయన ప్రత్యేకం అన్నారు కనక అప్పలస్వామిగారిని రాయమన్నాను. పంపించు అదీని.

(1) గురజాడ కొండు భట్టీయం ఎక్కడవున్నాసరే వెంటనే టెలిగ్రాం లాగ పంపగలవా? మాటామంతీ కూడా. ఇక్కడ లేవు. మనం అచ్చువేద్దాం. ఇది కూడా జరుగును.

ప్రస్తుతం మా అబ్బాయికి బాగులేదు. అందువల్ల నేనింత క్లుప్తం. నెలనుంచి జ్వరాదులు. కూలీ అచ్చు అవుతోంది. కథానికల సంపుటి తెస్తున్నాను. ఏమి వ్రాయడానికీ పూర్తి కావడం లేదు. సగంలో వుండిపోయాయి. అప్పలస్వామిగారికి నా బాబుకీ నమస్కారములు. నారాయణబాబుగార్ని గీతం పంపమనవూ? నేనూ రాస్తాను.

ఇంతే

అవసరాల

Madras
17.8.53

Dear Cha.So.

… poem … Peace Review … October issue … poem …



Madras
17-8-53

Dear CHA.So

మీ ఉత్తరం. అలాగే పంపించండి కథ. ఫిలిం బజారులో అజాగ్రత్తగా ఉంటే పాకుడులోపడి కాలుజారే ప్రమాదం ఉంది. మీరే స్వయంగా వేస్తే మంచిది. అప్పలస్వామి గారు చేసిన తర్జుమాలు చూడాలని వుంది. నేను గురజాడ "పెరిగి విరిగితి", నా "బహుళపంచమి" ఆంగ్లంలోకి అనువదించాను. గురజాడ poem ఢిల్లీ నుంచి వెచ్చే Peace Review కి పంపించాను. october issue లో వేస్తానన్నారు. నా poem ఇంగ్లీషు స్వతంత్రకిస్తున్నాను. అప్పలస్వామి గారు నా "కవితా ఓ కవితా" అనువదించారా? భాస్కరమూర్తి గారి యత్నం తృప్తికరంగా లేదని చెప్పడానికి విచారిస్తున్నాను. చట్టోపాధ్యాయ నా రచనలు కొన్ని తర్జుమా చేస్తానన్నాడు. కాని ఇద్దరికీ తీరుబాటు లేక (పని కూడా లేక) పోయింది. తరుచు జాబులు వ్రాస్తూంటారని నమ్ముతూ

Yrs
Sri Sri

2-11-53

POST CARD

Sri Chaganti
Somayajulu
Kaspa
Vijayanagaram
(Andhra)

Osmania University
A-Hostel, Room No. 47
Hyderabad (Dn)


హై'బాదు
2-11-53

మిత్రులు చాగంటి వారికి

నమస్కృతులు

1 జనవరి నుండి తెలంగాణా రచయితల సంఘం పక్షాన "మంజీర" అనే మాసపత్రికను తెస్తున్నా. సాహితీ మిత్రులందరూ ఈ పత్రికా నిర్వహణలో సహకరిస్తున్నారు. దాశరధి సంపాదకుడుగా వుంటాడు. తాము ఒక చక్కని కథానిక పంపించవలసిందిగా కోరుతున్నాను. దాశరధి మీకో లేఖ వ్రాయమన్నాడు. నాటిక గాని కథానిక గాని సాధ్యమైనంత తొందరగా పంపిస్తే కృతజ్ఞులం. అనువదితమైన కథానికలను కన్నుకద్దుకొని స్వీకరిస్తాం. కాబట్టి తెలంగాణం నుండి ప్రప్రథమంగా వెలువరిస్తున్న పత్రికా పుత్రికను అభ్యుదయ పథంలో నడపడంలో మీ సహకారం అత్యవసరం. సాహిత్యకారులుగా, మిత్రులుగా మిమ్మల్ని అర్థిస్తున్నాం. ఇతర అభ్యుదయ రచయితలందరినీ ఇట్లాగే అర్థిస్తున్నాం. తమ అభిప్రాయాన్ని త్వరలో తెలుప ప్రార్ధన -

సి. నారాయణరెడ్డి
Osmaniya University
AOStei(A) Room No.47
Hyderabad


VIZIANAGARAM
15 JAN 54
PM
INDIA

విజయనగరం

15-1-54

శ్రీ "చాగంటి సోమయాజులు" గారు

సంక్రాంతి వచ్చింది. అందర్నీ తీసుకొచ్చి ఉత్తరాయణ పుణ్యకాలంలో పడేసింది. కాళ్లూ చేతులూ వాటంతటవి అంపశయ్య మీద నుండి లేచి పని చేసుకుపోతున్నాయి. శరీరం మాత్రం బాణాలకు గుచ్చుకుని, మీ అవసరం మాకు లేదని నిద్రపోతుంది. నిద్రపోతూ పోతూ చా.సో.ని అడిగానూ చెప్పమంది ఒక దీర్ఘ నిశ్వాసంతో. యింత బ్రహ్మ ప్రళయంలో

second side

చాసో అవుపించలేదేమా ? అని నాలోనుండి ఒక ఆశ్చర్యం ఘనపదార్థం అయి పోస్టాఫీసు మేడమీద నుండి క్రిందకు జారి మందం కొంచెం తగ్గి అట్టముక్కగా మారి సిరా పూసుకుని మీ దగ్గరకొచ్చింది. కథ ఏవఁయిందీ?! బాగున్నారా?

పూసపాటి కృష్ణంరాజు

15-1-54

ARUDRA

[illegible] ST.,
MADRAS-17.

Written on 4·8·57.
Posting 9·12·57.

My dear Chatterji,

Long long ago there lived a desire, in an undesirable heart, to write regarding to his mentors and guides in the literary journey of mine. As [illegible], it lost its way and [illegible] from the [illegible] [illegible] of [illegible] and hence this letter.

Not quite recently, Narayana Reddy (yes, the poet who goes all the way to have a brand new tattoo on his poetic arm, only to hide it when the Aravind [illegible] [illegible]) told me that you are in good old [illegible] 550. From then on, I was thinking of writing to you; but neither an excuse nor a cause could be found to snatch a handful of licence to pen a few lines to you.

– 2 –

A friend of mine from Bagwan is bringing out a collection of my Slokas, Sketches etc in a ~~[illegible]~~ respectable manner form. This one will be dedicated to you. The following will be the actual dedicating lines.

[illegible]

So that's that.

By separate post, I am sending my own publications (eight). Please tell me your frank (of course you are always frank with me) opinion about them.

I wish to publish your books. Have you ~~[illegible]~~ anything either to offer or object?

Please write to me immediately.

ARUDRA

1, SIVAPRAKASA MUDALI ST.,
MADRAS - 17.

- 3 -

All these days though I was uncommunicative with you, I haven't forgotten either you or R.A.S. who are the basic factors for my blossoming into a full fledged writer. But for your correct guidance I would have been nothing as a third rate ~~[illegible]~~ cheap ~~[illegible]~~ manipulator, posing as poet and dogging as a damn fool.

~~[illegible]~~ all the days and nights I spent in your company ; ... I am home sick for your cooling companionship. Hope I can come out of this [illegible] [illegible] of Cine world for a few days and spend a soothing ~~[illegible]~~ week with you and R.A.S.

At last, I paid heed to your advice and saved a bit of moneys for the rainy day.

How is your and our [illegible]. I, think she is quite a [illegible]

- 4 -

this time.

Kindly pass on my regards to N.A.S.

to you my respects.

yours
ever

[illegible]

Arudra

SIVA PRAKASH
Mudali St., Madras - 17
4-8-57

My Dear Sri Cha.so.ji

long long ago there lived a a desire in an undesirable heart, to write regularly to his mentors and guides in the literary Journey : gone astray, it lost its way and back it came, when fired from the un guided missiles of gratefulness, and hence this letter.

Not quite recently, Narayana reddy (Yes, the poet who goes all the way to have a brand new tatoo on his poetic arm, only to hide it when the grand old పట్టుపంచె of పాత ఛందస్సు) told me that you are in good old విజైనగరం. From then on, I was thinking of writing to you, but neither an excuse nor a cause could be found to snatch a handfull of liesure to pen a few lines to you.

A friend of mine from Bezwada is bringing out a collection of my stories, sketches etc. in a respectable book form. This one will be dedicated to you. The following will be the actual dedicating lines.

అంకితం

సాహిత్య యాత్రలో

అరటికెట్టు మీద ప్రయాణం చేస్తున్నప్పుడు

నిండు టికెట్టు కొనుక్కోమని చెప్పిన

శ్రీ చాగంటి సోమయాజులు గారికి

So that's that

By seperate post, I am sending my own publications to you. Please tell me your frank (of course you are always frank with me) opinion about them.

I wish to publish your books. Have you anything either to offer or to object?

Please write to me immediately.

All these days though I was un communicative with you, I have not forgotten either you or R.A.S who are the basic factors for my blosoming into a full pledged writer. But for your correct guidence I would have been nothing as a third rate trash manufacturer, posing as poet and dozing as a damn fool.

As I write this, I recollect all the days and nights I spent in your company. I am homesick for your cooling companionship. Hope I can come out of this profitable పద్మవ్యూహం of cine world for a few days and spend a soothing week with you and R.A.S.

At last I paid heed to your advise and saved a bit of money for the rainy day.

How is your and our chinnaji. I think she is quite a పెద్దాజీ by this time.

Kindly pass on my regards to RAS - to you my respects,

Yours
ever
శంకరశాస్త్రి

Madras –
2.10.61

My dear Chasoji

[illegible] 7.30 [illegible]
[illegible]
[illegible]

[illegible]
[illegible]
[illegible]

[illegible]
[illegible]

[illegible]
[illegible]

MADRAS
2-10-61

My dear Chasoji

ఈరోజు ప్రొద్దుట 6-30 గం॥ రాయపేట ఆస్పత్రిలో నారాయణబాబు చనిపోయాడు.

నేనూ శ్రీశ్రీ పూసపాటి కృష్ణంరాజు దగ్గరుండి దహనం జరిపించాం. అక్కడి స్నేహితులకి ఈ విషాద వార్త తెలియచేయండి

భవదీయుడు
ఆరుద్ర

విజయనగరం–2
5–4–1967

మిత్రులు శ్రీ

చాగంటి సోమయాజులు గారికి,

పురాణం సుబ్రహ్మణ్య శర్మ నమస్కారములు.

నేనెవరో మీకు గుర్తుకు తేవాలంటే బొమ్మిరెడ్డిపల్లి సూర్యారావుగారూ నేనూ ఒకమారు మీ ప్రెస్సుకి వచ్చి మిమ్మల్ని కలిసేము. అప్పుడు నేను అరకులో ఉండేవాడిని. కథల గురించి కాసేపు మాట్లాడుకున్నాము. ఆ సందర్భము గుర్తు చేస్తాను.

ఇప్పుడు నేను విజయవాడలో ఉంటున్నాను. ఆంధ్రజ్యోతి వారపత్రిక కోసం నన్ను పిలిపించారు.

మీ కథల గురించి యిప్పటి యువతరం వారికేమీ తెలియదు.

మీరు మళ్లీ కథలు వ్రాయటం ప్రారంభించాలి.

మీ కోసం కాకపోయినా మా కోసం.

అసలయిన సిసలైన తెలుగు కథ మీరే రాయాలి. రాయగలరు. రాస్తారు.

నాకొక కథ వచ్చే నెలలో పంపండి.

మీ 'వాయులీనం' – 'ఎంపిక' (?) వగైరా కథలను గుర్తుకు తెచ్చుకుని మీకీ Personal letter వ్రాస్తున్నాను.

మీ

పురాణం సుబ్రహ్మణ్య శర్మ

Address :

Puranam Subrahmanya Sarma
Andhra Jyoti Weekly
Post Box No. 334
Vijayawada -2

K. V. Ramana Reddy M.A.,
Jawahar Bharati,
KAVALI (Nellore Dist)

[illegible]
17.[illegible].68

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

Chaganti Somayajulu garu
Chinnipalliwari Veedhi,
VIZIANAGARAM
Viskhapatnam Dist.

K.V. Ramana Reddy M.A.,
Jawahar Bharati
Kavali, Nellore Dist.

కావలి
17–9–68

శ్రీ చాసో గారికి,

వందనాలండీ, లోగడ రెండు జాబులు రాసి ఉన్నాను. కాని మీరు నా మీద దయజూపారు కాదు. నేను రాసింది కన్యాశుల్కం నాటకంలోని మాండలిక పదాల అర్థాల విషయంలో మీ సాయం గురించి మీ అనుమతైతే, పదాల పట్టీ రాసి పంపుతాను. మీ జవాబు కోసం ఎదురుచూస్తున్నాను.

ఎన్నాళ్లకు మళ్లీ మీ కథలు చదవగలుగుతున్నాము! మీ పాతకథ "ఎంపు" ప్రతిభ పత్రికలో వచ్చింది. దానికి ముందు ఆంధ్రజ్యోతి వారపత్రికలో "బ్బబ్బబ్బబ్బ"! ఇప్పుడు లేఖారూపంలో మరొకటి. మళ్లీ మీరు కలం పట్టుకొన్నందుకు సంతోషం.

అన్నట్టు మద్రాసులో ఎమెస్కో సంస్థ వాళ్లు తమ ప్రచురణ కార్యక్రమ విషయమై నా సలహా అడగ్గా మీరు రాసిన కథలు పుస్తకరూపం ధరించాయని గుర్తు. అది మీవద్ద లభ్యమవుతుందా? మీ కథలలో బహుమంచి వాటిని మీరు నాకు సూచించగలరా?

చాసో గారూ, నన్ను మీ అభిమానుల్లో ఒకణ్ణిగా భావించండి. దయయుంచి జవాబివ్వండి.

భవదీయుడు

కె.వి. రమణారెడ్డి

[illegible]

మద్రాసు
31-5-69

సోమయాజులూ

నీ ఉత్తరం అందింది. బెజవాడ వారితో సంప్రదించాను. వారు అదనపు మనిషిని భరాయించే స్థితిలో యిప్పుడు లేకున్నారు. అయినా యీ విషయం ఆలోచించి చెబుతామన్నారు. నీ విషయమై వాళ్లు సుముఖంగా వున్నారు గాని అదనపు ఖర్చుకు జంకుతున్నారు. ఈ విషయం నేనక్కడికి వెళ్లడం పడితే, మళ్లా ప్రస్తావిస్తాను. నువ్వు విజయనగరంలో నిర్వ్యాపారంగా వుంటూ బూజెక్కడం బాగులేదు. నేను గట్టిగా ప్రయత్నిస్తాను. ఇది సాధ్యపడుతుందన్న ఆశ నాకుంది. ఈలోగా నువ్వేదేనా వాళ్లకి వ్రాసి పంపరాదా? కథలే అవ్వక్కరలేదు. నీకు తోచింది వ్రాస్తూ వుండు.

నీ కథల పుస్తకం చూశాక చాలా కోపం వచ్చింది. ప్రొడక్షన్ ఎంత పాడుగా వుండాలో అంత పాడుగా వుంది. తొందర్లోనే చెల్లిపోతాయి. వచ్చేసారి వాటి క్వాలిటీకి తగ్గట్టుగా అచ్చు వగైరా వుండేలాగా ప్రయత్నించు. రెవ్యూలు చూశాను. కుటుంబరావు ఆకాశానికి కెత్తాడు. అతిశయోక్తి ఏమీ లేదు. అవ్వన్నీ చదివినవే అయినా మళ్లీ చదివినప్పుడు, కథలు కళ్లముందు కనిపించాయి. నన్నూ రివ్యూ రాయమన్నావుట. యింకేవో పుస్తకాల గురించీ, కథలు రాయించు అనీ అడిగాడు. కాని దీని గురించి అడగలేదు. అడిగితే సంతోషంగా చేసి వుండే వాణ్ని.

'బండపాటు' చదివాను. బాగానే వుంది. కాని నువ్వు రాసిన గొప్ప కథల్లాంటిది కాదు. దాన్ని చూసి ఎందుకు ఉబలాటపడుతున్నావో నాకర్థం కాలేదు. ఆ కూలి జనం అక్కడక్కడా చదువుకున్న పై కులాలవాళ్లనే మాదిరిగా మాటాడుతారు. ఒకసారి చదువుకో. కథ సారాంశంతో నాకో పేచీ వుంది. డబ్బుకోసం తపన, దాని విలువ మరీ హెచ్చిపోయి, మమకారాలు అడుగున పడ్డాయి. ఇది పై వర్గాలకు మరీ ఎక్కువ. ఇది కేపిటలిజం వరప్రసాదం. కథలో జరిగిన ఘోరం పట్ల నీకు సానుభూతి కంటె, పాత్రల నైచ్యం చెప్పడం మీద ఎక్కువ మనస్సు పుట్టినట్టుగా కనిపించింది. కొట్టి పారెయ్యక నేను రాసింది కాస్త ఆలోచించు.

మీరంతా బాగున్నారనుకుంటాను.

ఉంటాను
ఈశ్వరరావు

Vara Vara Rao,
Editor, Srujana,
Warangal-2.

[illegible]
27-7-69

[illegible]

వరంగల్
27-7-69

Varavara Rao
Editor, SRJANA
Warangal - 2

శ్రీ చా.సో. గారికి
నమస్కారాలు

మీతో నాకు వ్యక్తిగత ప్రత్యక్ష పరిచయం లేకపోయినా మీ కథలతో కొంచెం పరిచయం వున్నది. ముఖ్యంగా మీ 'బండపాటు' కథ నాకు ఎంతో బాగా నచ్చింది.

అయితే మీ చిరునామా నాకు తెలియదు. మొన్న మీకు కలిసాక శ్రీపతి గారు రాసారు. సృజన కథల సంచికకు మీరు కొత్త కథ ఇస్తామన్నారని కూడా రాసారు. చాలా సంతోషం.

మీ వద్ద శ్రీరంగం నారాయణబాబు గారి కవితలు పడివున్నాయిని, సృజనలో వేస్తారా అని అడిగారని రాసాడు. తప్పకుండా చాల అపురూపంగా వేస్తాము. వెంటనే పంపించండి. సృజన ఆగస్టు సంచిక అచ్చు ఆరంభమైంది. ఆగస్టు నెలాఖరు వరకు వెలువడుతుంది. మీరు నారాయణబాబు గారి కవితలు ఆగస్టు 10 వరకు పంపించగలిగినా ఆగస్టు సంచికలో వేస్తాను. ఒక్కసారే 10 కవితలు వేస్తాను. తర్వాత నవంబర్ సంచిక కథల సంచిక 70 ఫిబ్రవరి సంచిక శ్రీశ్రీ సంచిక అవుతాయి. కనుక యీ సంచికలో వేయకపోతే చాల ఆలస్య మవుతుంది. అందుకని మీకు సమ్మతమయితే నారాయణబాబు గారి కవితలు అన్నీ వెంటనే పంపించండి. ఒక పుస్తకంగా తేగలిగే అన్ని కవితలు వుంటే సృజన ప్రచురణలు కింద ఆయన పుస్తకం వేయదానికి కూడ మేము సిద్ధమే. లోగా ఆరుద్ర గారికి రాస్తే తామే పుస్తకం వేయదల్చుకున్నామని రాశారు. త్వరలో మీ జవాబుకోసం నారాయణబాబు గారి కవితలకోసం, కథల సంచికకు మీ కథ కోసం ఎదురుచూస్తుంటాను.

సృజన శ్రీశ్రీ సంచికకు చరమరాత్రి కథల మీద కుటుంబరావు గారు రాసారు. అయితే కవి శ్రీశ్రీతో పోలిస్తే కథకుడు శ్రీశ్రీ నాలుగో శ్రేణి రచయితగా కనిపించారాయనకు. అందుకని యింకెవరితోనయినా చరమరాత్రి పై రాయించి రెండు వ్యాసాలు వేయండి అని లోగా రాసారు. మీరు రాస్తే బాగుంటుందేమోనని యిప్పుడనిపిస్తున్నది. మీరు డిసెంబరు వరకు పంపగలిగినా పర్వాలేదు. మీ అంగీకారం తెలపండి.

వివరంగా మీ సమాధానం కోసం

భవదీయుడు
వరవరరావు

హైదరాబాదు 27,
ఆగష్టు 6, 69

శ్రీ చాసో గారికి,
హృదయపూర్వకంగా నమస్కరించి --

ఆగష్టు రెండున ఇక్కడికి చేరుకున్నాను. వరవరరావుకు రాసాను. నారాయణబాబు కవితల గురించి మీకు ఉత్తరం రాయమని. ఈ సరికి వచ్చే ఉంటుంది. ఇంకా నేను వరవరరావును కలియలేదు. తప్పకుండా ఈ ఆగష్టు సంచికలో నారాయణబాబు కనపడేందుకు మీరు తప్పక తోడ్పడతారని ఆశిస్తాను.

ఇంతవరకు పంపించకుంటే వీలయినన్ని ఖండికలు వెంటనే పంపించ గలరు.

కథానికల సృజనకు మీరు కథ ఇస్తున్నందుకు సృజన గర్విస్తున్నది. సంచిక మంచిస్థాయిలో, మంచి వైవిధ్యంతో ప్రగతి ప్రయోగాత్మక భావాల సంపుటిగా తీసుకురావాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నాము.

ఈరోజే తులసిగారికి ఉత్తరం రాస్తున్నాను. కథానికల సంచికకు కథ పంపించమని. స్వంత కథ. అనువాదం కాదు. మీరు కూడా రాయండి.

ఇక్కడ మిత్రుల వచన కవిత ఒక సంపుటిని మొత్తం శ్రీ రోణంకి అప్పలస్వామిగారి చేత ఇంగ్లీషు అనువాదం కోసం ఎడిట్ చేస్తున్నాం. అనువాదానికి మాటల సందర్భంలో శ్రీ రోణంకి ఒప్పుకున్నారు. మీరు కూడా ప్రోత్సహిస్తుంటే పని తొందరగా తెములుతుంది.

సృజనలో కథలూ, నవల భాగాలూ అచ్చువేసినప్పుడు ఇంతవరకూ డ్రాయింగ్సు వేయించలేదు. కథానికల సంపుటికి డ్రాయింగ్సు ఉంటే బావుంటుందా? ఇక్కడ మోడర్న్ ఆర్టిస్టు చాలా ప్రతిభావంతులు కొద్దిమంది ఉన్నారు. వాళ్లచేత వేయించితే ఎట్లా ఉంటుంది? మీ అభిప్రాయం తెలపండి. ఇది కొంచెం ఖర్చుతో పనే అయినా సంచిక ప్రత్యేక ఆకర్షణలతో వస్తుంది. అందుకు

ఇక్కడ ఆందోళన ఇంకా తగ్గలేదు. బడులు తొందరగా తెరిచే అవకాశం కనిపించటం లేదు. ఇవ్వాళ మహా సత్యాగ్రహం. కాని పూర్వం ఉన్న తీవ్రత ఉన్నట్టు లేదు. ఎవరి పనుల్లో వాళ్లు. ఎవరి గొడవల్లో వాళ్లు. మీ సమాధానం కోసం ఎదురుచూస్తుంటాను.

శ్రీపతి

M. Satyanarayana
R&B Colony
Chintapalli, Vizag Dt.
10. 4. '69

Book post



M. Satyanarayana
RRB Colony
Chintapalli, Vizianagaram Dist.

పూజ్యులు

సాహితీ బంధువులు

శ్రీ చాసో గారికి నమస్కరించి వ్రాసేది

చింతపల్లి వచ్చినప్పణ్ణించీ మీకు రాదామని ఎడ్రసు అనుమానం. మదనమోహనరావుగారికి రాసాను. మీ ఎడ్రసు కూడా యిమ్మని.

అప్పలస్వామి మేష్టారి వ్యాసం గురించి వరవరరావు రాశాడు. దయచేసి మీరొకసారి జ్ఞాపకం చెయ్యండి. సంవేదన-6లో నాదొక సుదీర్ఘ కవిత వచ్చింది. వీలయితే చదివి అభిప్రాయం రాయండి. అందు గురించి మేష్టారి క్కూడా చెప్పండి. అందులో వారి ప్రస్తావన వున్నది. అందుకని


సృజన-కథల సంచిక-వేస్తున్నారట. మీరు తప్పకుండా ఒక కథ పంపండి. కళాకేళి వచ్చే సంచిక-మీ వినాయకచవితి పాట వుంటుంది గాబోసు. సోసు నించి ఉత్తరాల్లేవు.

సంవేదన-3, సృజన-8 గాని మీ దగ్గిరున్నాయనుకుంటాను. దయచేసి Book Post లో పంపండి. అడివిలో వున్నట్టే వుంటున్నాను. గత నెల నించి వొకటే వర్షం. పత్రికలు కనపడవు. మనవాళ్లనందర్నీ అడిగేనని చెప్పండి. జవాబు వ్రాయించండి. మీ

మానేపల్లి సత్యనారాయణ

□□□□□□ □□ □□□ □□□□ □ 1969

13/12/69



पोस्ट कार्ड
POST CARD
INDIA
Chaganti Somayajulu
KASPA
VIZIANAGRAM
A.P.

13-12-69

శివప్రకాశ మొదలివీధి
టి. నగర్ - మద్రాసు - 17

జంక్షన్‌లో బడ్డీ
జాళువా బంగారు కడ్డీ
మీ ప్రతిభ మీద వడ్డీ

ఆరుద్ర

విశాఖపట్టణం
6-1-70

ఎం. రామకోటి
ఏడ్వకేట్
శ్రీ సోమయాజులు గారికి
నమస్కారం

మీ కథ 'జంక్షనులో బడ్డీ' చదివేను.

నేను చదవడంవేమింటి? ఆరుద్ర కొ.కుటుంబరావు, శ్రీశ్రీ కూడా మీ కథ చాలా బాగుందని జ్యోతికి ఉత్తరాలు రాసేరు. (జనవరి జ్యోతి చూడండి).

ఇన్నాళ్ల మీ కథా రచన మీద యీ కథ వడ్డీ అని ఆరుద్ర అంటే - అంతకన్న నేను improved expressionతో చెప్పలేను. అంత్యప్రాస సరదాగాడు. కాని యిది ప్రాస కోసం పాకులాడి చెప్పింది కాదు. సహజంగా గుండెలోంచి గుబులుకున్న పదం-పాట. ఆరుద్రతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను.

మీ కథా రచన బాగుంది. శిల్పం బాగుంది అని నే చెప్పడం సాహసం. అంతేకాదు. నా undeserving arroganceకి నిదర్శనం. కథా రచనకి తెలుగులో మీదొక ఒరవడి.

కథకుల్లో మేస్త్రిగార్లూ వున్నారు. శిల్పులూ వున్నారు. సిద్ధాంత తీవ్రత రచనా శిల్పాన్ని అధిగమిస్తే అది కేవలం ప్రచారం అయిపోతుంది. రచనా శిల్పం సిద్ధాంతాన్ని మరుగు పరిస్తే. అది కేవలం పురాణం బాపతు అయిపోతుంది.

సిద్ధాంతం మరుగుపడకుండా రచనాశిల్పం దెబ్బతినకుండా చెబితే మంచికథ అవుతుంది. Artని నిర్లక్ష్యం చేసి, కథారచనని మొదలుపెడితే నేను మెచ్చుకోలేను Artని నిర్లక్ష్యం చెయ్యకుండా, సిద్ధాంత ధ్యేయాన్ని మరిచిపోకుండా మీకథ వుంటుంది గనుక, నేను మీ కథల్ని మెచ్చుకుంటాను. అవి 'కథలు'గా మెచ్చుకుంటాను. అంగీకరిస్తాను. (ఈ జాగ్రత్త ఎందుకు పడ్డానంటే fools admire, wisemen approve - అన్నారు - అందుకు)

concentric circles లో ఉన్న society ని present చేస్తారు మీరు. ఒక particular class మరొక class ని exploit చేస్తుందనీ, ఆ classes 17, 18వ శతాబ్దాల మార్క్సు నిర్ణయించిన classification యెప్పుడూ

శాశ్వతమనీ, మార్క్స్ గీసిన గ్రాఫ్ సర్వకాల సర్వావస్థల కోవకి వస్తుందనీ అనుకుంటే అది కేవలం stupid dogma – ఆ గ్రాఫ్‌ని Modern Society కి అనుగుణంగా apply చేసి సాంఘిక, సామాజిక స్థితిగతుల్ని చిత్రిస్తూ రాస్తున్నారు గనుక మీ కథలన్నా మీరన్నా గౌరవం. ఆ డాగ్మా ఎలాంటిదంటే నిజం చూస్తూ కూడా ఎల్లమ్మతల్లి మీదే కార్య కారణాలన్నీ వదిలేసేటంత మూఢం.

ఒక్కముక్కలో చెప్పాలంటే మీ "బడ్డీ" కథ very well written story.

Exploited class లో కూడా (Marxist view ప్రకారం exploited class) exploiters and exploited వుంటారని చెప్పడం, కథగా చెప్పడం అన్ని కళ్లజోళ్లూ తీసేసి సమాజాన్ని సహజ నేత్రాలతో చూడడం. నేను ఏ కళ్లజోడూ పెట్టుకోలేదు. మీ కథ నాకు ఎబ్బెట్టుగా అనిపించలేదు. సహజంగా చక్కగా, అందంగా వుంది. అంటే మీ కథలో Art మరుగుపడలేదు.

"కులపోళ్లను" కూడగట్టుకుని 'కౌన్సిలేరు' అయిపోయిన రామునాయుడు నిండుకోనేట్లో బెడ్డ విసిరి అలలు సృష్టించి చేపల్ని వేటాడ్డం చాలా సహజంగా చెప్పేరు. బడ్డీ తియ్యమనడం, వెనక్కి జరుపుకోమనడం, మళ్లీ కమీషనరు మారేదు ముందు కొస్తావేటి దద్దా అనడం అన్నీవాడి మాయేనని politicians - elected representatives మాదాచోద్దే అనే పోలిగాడు పోల్చుకున్నాడు. రామయ్యకి మసకగా కనిపించి అనిపించింది. అయినా ఎల్లమ్మ తల్లి మీదే వాడి భారం. 2000 సంగురాల కాలచరిత్రలో "నా విష్ణుః పృధ్వీపతిః" అంటూ society యీ దృక్పథమే దర్శించింది. రామయ్య ఆ genre కి Latest Species. కథ "ఎల్లమ్మ తల్లీ" అంటూ Begin చేసి ఎల్లమ్మ నిజం చెప్పేది" అని End చెయ్యడంలో Artistic finish కనబడింది. రెండు విధాల అనుకుంటున్న వాళ్ళలో నేనూ వున్నాను. కాని అందులో ఏ కోవకూ చెందను. జంక్షను నించి రామయ్యని కదిపిన వాడు రామునాయుడే అని అందరూ ఒప్పుకున్నాం కాని అది నాయుడే అక్కడ కొట్టు లేపడానికి చేశాడని surmise చెయ్యడం ఎలాగ? అనే వుద్దేశం వుంటే రామయ్యని మాటవరసకేనా జంక్షన్లోకి వస్తావా అని కదుపుతాడా? కదపడు. ఒకవేళ డబ్బుకి ఖాతరులేకుండా "అలాగే చేయించునాయుడూ" అని రామయ్య అనేస్తే? ఆరిస్కు గడుసునాయుడు తీసుకోడు. కొట్టెలాగా నాయుడి పేర పెట్టలేదు గనక Face saving కూడా అక్కర్లేదు. నాయుడు అలా అడగడం నాకు కథలో సహజంగా Fit in కాలేదు. పోలిగాడు గ్రంథసాంగుడు. వాడు

కూపీ లాగడా? రామునాయుడి దగ్గర Black Mail చేసి కొంత కొట్టడా? పోలిగాడు నేటి Alderman లాంటివాడు. అలాంటివాడు గ్రహించే వూరుకున్నాడు. కథలో – వాడింకా crook's part play చేస్తాడు.

మరొహటి – మ్యునిసిపల్ కౌన్సిల్ కానంతకాలం కమీషనరు పెద్ద గుమాస్తా. శవవాహకుడు అంతే. కౌన్సిల్ pass చేసిన resolution execute చేసే అధికారి అంతే. కౌన్సిల్ చేతిలో కమీషనరు ఇవాళ కీలుబొమ్మ. కౌన్సిలర్ నాయుడు కౌన్సిల్‌లో ఏదైనా చెయ్యొచ్చు. కమీషనరు చేతిలో ఏదీ లేదు. “కౌన్సిల్ తీర్మానించింది. మననింకేం చెయ్యలేం అనో” ఫలానా కౌన్సిలర్లకి చదివించు కోవాలనో కథ నడిపిస్తే మరీ సహజంగా వుండును. విషయం ముఖ్యంగా polipilli లాంటి వాళ్ళు బాగా ఎరుగుదురు. ఇది Purely Technical కాని యిది reality కి చాలా అవసరం – కారణం – ఈ రోజుల్లో కౌన్సిలర్లు కమీషనరే మీద పెట్టి ఏ Fraud కూడా Commit చెయ్యరు. ఇది మీరు గుర్తించాలి. మీమీద నాకున్న అభిమానం, మీ రచనంటే నాకున్న అభిమానం యీ ఉత్తరం రాయించింది. మరోవిధంగా అర్థం చేసుకోవద్దు please.

మీ


ఎం. రామకోటి

Madras
27.1.70

Dear Chaso garu, —

1,2, [illegible]
[illegible]
[illegible] class [illegible] plot
[illegible]

[illegible]



Madras
27-1-70

Dear Chaso garu,

1, 2 తేదీల్లో విశాఖపట్టణంలో ఉంటాను. శ్రీకాకుళం భోగట్టా తెలియదు.

2వ తేదీ మధ్యాహ్నమే విజయనగరం మనం కలిసి వెళ్లవచ్చు. ఆ సాయంత్రం సభల తర్వాత శ్రీకాకుళం (3వ తేదీని) వెళ్తాను. (వాళ్లు స్వయంగా తీసుకువెళ్లితే.)

తేదీలో clash లేకుండా కార్యక్రమం మీరే plot చెయ్యండి

Sincerely Yrs
Sri Sri

కథకి Character ఉంది.
Characterization ఉంది
లోకల్ కలర్ బోలెడుంది.
నాకు నచ్చింది.
ఇవి కొన్ని కారణాలు మాత్రమే.
More in Personally,

Sincerely Yrs
Sri Sri

Pragathi

ILLUSTRATED WEEKLY

Editor:
H. CHANDRASEKHARA RAO

Visalandhra Buildings
VIJAYAWADA-4

23. 3. 70

[illegible]

P. Krishna Prasad
MSc

AVN ~~College~~ [illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

Bollimunta Sivarama Krishna,
International Lodge
4. Vijayaraghavachari Road.
T. Nagar
MADRAS - 17

Pragathi
Illustrated Weekly

Visalaandhra
Buildings
Vijayawada-4
23-3-70

Editor :
M. Chandra sekhara Rao

ప్రియమైన చాగంటి సోమయాజులు గారికి ధన్యవాదాలు.

మీరు రాసిన ఉత్తరం ఈరోజే అందింది.

శివరామకృష్ణ గారు ప్రస్తుతం మద్రాసులోనే వుంటున్నారు. ఈనెల 8వ తేదీన యిక్కడికి వచ్చి తిరిగి 18వ తేదీ మద్రాసు వెళ్లారు. ఆయన అడ్రసు ఉత్తరం క్రింద యిస్తున్నాను.

పోతే, ఎమ్. రామకోటి గారి కథ సైతం ఈరోజే అందింది. యింకా చదవలేదు. చదివిన తరువాత ఏ విషయమూ తెలుపుతాను.

ప్రగతికి వస్తున్న రచనల విషయంలో మనం ప్రచురించడానికి కనీసం మూడు మాసాలైనా పడుతుంది. ప్రచురణ గురించి ప్రచురణకు పది పదిహేను రోజుల ముందుగానే ఆయా రచయితలకు తెలియచేయడం జరుగుతుంది. లోగడ రచయితలు స్టాంపులు పంపకపోయినా వారి రచనలను త్రిప్పి పంపడం జరిగింది. కానీ పత్రికకు వస్తున్న రచనల సంఖ్య విపరీతంగా పెరిగిపోవడంతో ఆ పద్ధతి సాధ్యపడడం లేదు.

పత్రికను తరచు చూస్తూనే వుండి వుంటారనుకుంటాను. పత్రికపై మీ అభిప్రాయాలనైనా కనీసం మాకు అప్పుడప్పుడూ పంపుతూ వుంటే సహాయకరంగా వుంటుందని భావిస్తాను.

అభినందనలతో
భవదీయుడు
శ్రీకాంత్

శివరాం గారి అడ్రసు
Bollimunta Sivarama Krishna,
International Lodge
4, Vijayaraghavachari Road
T. Nagar, MADRAS - 17

29. 4. 70.

[illegible]

-2-

[illegible]

[illegible]

[illegible]

ఇట్లు

[illegible]

[illegible]

ఆరుద్ర

1 శివప్రకాశ మొదలి రోడ్డు
టి. నగర్
మదరాసు - 17
29-4-70

చాగంటి సోమయాజులుగారికి

నమస్కారాలు

శుభవార్త ! అతి త్వరలో రుధిరజ్యోతి ప్రచురణ జరగడానికి ఏర్పాట్లు పూర్తి చేశాను.

నారాయణబాబు పద్యాలు మీ దగ్గర ఎన్ని ఉంటే అన్నీ పంపించండి. మానేపల్లి సత్యనారాయణ చాలా జాగ్రత్త చేశాను అని చెప్పాడు. ఆయన ఎడ్రసు తెలియచేయండి. ఆయన్ని కలుసుకుంటే అతని దగ్గరవున్నవి నాకు పంపమని చెప్పండి. మీరే ఎందుకు కలుసుకొనకూడదూ? వెంటనే కలుసుకొని మేటర్ పంపించండి.

అప్పలస్వామి మాస్టారు నారాయణబాబు మీద మంచి వ్యాసం వ్రాశారు. తారీఖు జ్ఞాపకముందా? దాన్ని కూడా ప్రచురిస్తున్నాను. మాస్టారు దగ్గర్నుంచి వ్యాసం తీసుకుంటారా ? నాకు పంపిస్తారా ?

ఈ ఉత్తరమే టెలిగ్రాం కింద భావించి ఉన్న మేటరు పంపండి.

Page-2

ఒక్క నెల్లాళ్లలో పుస్తకం బయటకు రావాలి.

అన్నట్టు నారాయణబాబు ఫోటో వుంటే పంపడం మరిచి పోకండేం?

మావం ఎప్పుడు పుట్టేడో? ఒక జీవిత చిత్రం రాసి పంపుదురూ!

రుధిరజ్యోతిలోనే అనుబంధంగా నారాయణబాబు తొలి రచనలు,

కాళూరి నరసింగరావు గారితో, పూడిపెద్ది వెంకట రమణయ్యతో కలిసి రాసినవీ, కవితా సమితి రోజుల్లో భావ కవిత్వ ప్రభావంతో వ్రాసినవీ వేస్తే ఎలా ఉంటుంది. సలహా జరూరుగా కావాలి.

ఉంటాను
ఎదురు చూస్తూ వుంటాను
ఆరుద్ర

6.5.70.

ఆరుద్ర

1 శివప్రకాశ మొదలి రోడ్డు
టి. నగర్
మదరాసు - 17
6-5-70

సోమయాజులుగారికి
ఆరుద్ర నమస్కారాలు

కార్డు రాసి పోస్టు చేశాక మీ ఉత్తరం అందింది. నా దగ్గర ఉన్న రుధిర జ్యోతి ప్రతిని చాలా జాగ్రత్తగా భద్రపరుద్దామనే సదుద్దేశంతో మా ఆవిడ ఎడంచేత్తో ఎక్కడో పెట్టేసింది. ఎంతగాలించినా కనబడలేదు. ఈ ప్రతినే సి. నారాయణరెడ్డి, శ్రీపాద గోపాలకృష్ణమూర్తి, బైరాగీ వాడుకొన్నారు. ఇంకా మా ఆవిడే వెతుకుతూనే ఉంది. ఆలస్యం అయిపోతూందని మీకు రాశాను. మీ ప్రతి పంపండి జరూరు. అందగానే రెండు కాపీలు రాయించేస్తాను. ఇప్పటికి నేను 26 గేయాలు సేకరించాను. వాటిలిస్టు రాసి దానిలో లేనివి మిమ్మల్ని పంపించమందామనుకున్నాను. కాని పూర్తి ప్రతి అవసరం అనిపిస్తోంది.

జ్వాలలో జ్వలనా అన్న గేయం 1935 లో పడింది. బహుశా అదే మొదటిది అనుకుంటాను. 1959లో బూజుదులుపు అన్న పేరుతో ఆఖరిది పడిందనుకుంటాను. ఈ మధ్యకాలంలోని రచనలన్నీ సేకరించాలి.
మీరు చెప్పినట్టే కాళూరితో, పూడిపెద్దితో కలిసి వ్రాసినవి వేరే సంపుటి వేద్దాం. కాటూరి వారి సంకలనంలో ఒక పల్లెపాట ఉంది. (రంగం పాట) ఇది రుధిర జ్యోతిలో చేర్చవలసినది కాదు.

ఈ సంపుటిలో 'నారాయణబాబు గురించి' అనే శీర్షికతో అనిసెట్టి, నారాయణరెడ్డి, శ్రీపాద గోపాలకృష్ణమూర్తి, వగైరాల విమర్శనాత్మక వ్యాసాలు వేద్దామని ఉంది. నోరి, కురుగంటి వాళ్లవి కూడా చేర్చితేనేం ?? ఇంతమంది అంచనా వెయ్యడం మంచిదని నా ఊహ. నారాయణబాబు నాలుగోరకం కవి అని ఈర్ష్యతో అన్నమాటలు పూర్వపక్షం కావడానికి ఇవి పనికొస్తాయి. ఏమంటారు?

Page-2

ఇంకో సంగతి. మీరు "ఊఁ" అన్నాక శ్రీశ్రీకి ఇలాగ ఉత్తరం రాస్తాను.

డియర్ శ్రీశ్రీ !

రుధిర జ్యోతి అతి త్వరలో ప్రచురితమవుతుంది. ఈ వార్త విని నువ్వు ఆనందిస్తావని తలుస్తాను. నారాయణబాబు తన గ్రంథాన్ని నీకు అంకితమిచ్చిన విషయం నీకు విదితమే. ఈ కృతిని స్వీకరిస్తూ నువ్వు ఏదైనా వ్రాస్తే అది కూడా ప్రచురించడం భావ్యమనుకుంటున్నాను. రాస్తావు కదూ !

నీ

ఆరుద్ర

శ్రీశ్రీ స్వీకరిస్తాడనే నమ్ముతున్నాను. ఒకవేళ తిరస్కరిస్తే ఆ ఉత్తరం కూడా అచ్చువేద్దాం. మీ అభిప్రాయం చెప్పండి.

మానేపల్లి సత్యనారాయణ దగ్గర పద్యాలు సేకరించండి.

అన్నట్టు రెంటాల వ్రాసిన 'సంఘర్షణ'కు నారాయణబాబు ప్రవర అని ఇంట్రో వ్రాశాడు. దాన్ని కూడా రుధిరజ్యోతిలో వేద్దామనుకుంటున్నాను. ఎందుకంటే అది నారాయణబాబు సాహిత్య విశ్వాసాలకు నిదర్శనం.

విశాలాంధ్రలో చర్చ చూస్తున్నారా ?

జవాబుకై ఎదురుచూస్తూ

మీ

ఆరుద్ర

విశాఖ రచయితల సంఘం (రిజిష్టర్డు)

విశాఖపట్నం

తే. 3-6-1970 దీ

అయ్యా,

ఈ క్రింది సమావేశమునకు తప్పక దయచేయ ప్రార్థన.

యన్. యస్. ప్రకాశరావు*

కార్యదర్శి

స్థలం: హిందూ రీడింగ్ రూము. కాలం: 4-30 P.M.

విషయం: 'చలం' సాహిత్య సమాలోచన.

* నా అడ్రసు:- N.S. Prakasa Rao A.U. (P.O)
8-58-5 Vidyanagar Colony Waltair

శ్రీ చాసో గారికి.

నమస్కారం.

... 7-6-70 ...

'చలం సాహిత్య సమాలోచన' ...

N.S. ప్రకాశరావు

3.6.70

पोस्ट कार्ड
POST CARD
केवल पता
ADDRESS ONLY

INDIA

To

శ్రీ చాసో గారికి

విజయనగరం-1

విశాఖ రచయితల సంఘం (రిజిష్టర్డు)

విశాఖపట్నం
తే. 3-6-1970

అయ్యా,

ఈక్రింది సమావేశమునకు తప్పక దయచేయప్రార్ధన.

స్థలం : హిందూ రీడింగ్‌రూమ్ కాలం : 4.30 p.m.


యన్.యస్. ప్రకాశరావు నా ఎడ్రసు : N.S. Prakasa Rao A.U., (P.O)
8-58-5, Vidyanagar Colony,
Waltair.

శ్రీ చాసోగారికి,

నమస్కారం. మొన్న నీ మధ్య ఈ వూరు వచ్చినప్పుడు మిమ్మల్ని కలవలేకపోయేను. మిత్రుడు రామకోటి గారు చెప్పే వుంటారు. 7-6-70 ని జరగబోయే "చలం సాహిత్య సమాలోచన" సమావేశానికి మిమ్మల్ని అధ్యక్షత వహించవలసిందిగా కోరుతున్నాను. తప్పక దయచేయప్రార్ధన. ఏ కారణంచేతనైనా రాలేకపోతే నాకు తెలియజేయండి.

మిత్రుడు

N.S. ప్రకాశరావు
3-6-70


INLAND LETTER CARD

Madras
13-6-70

Dear చాసో స్వామి గార్లూ,

యువలో కథ రాసిన శ్రీరంగం శ్రీనివాసరావుని నేను కాదు. కథమాత్రం మీరన్నట్టు బాగుంది.

నిజమే, నాక్కూడా క్రియేటివ్ వర్కు చేసుకుంటూ నీడపట్టున బతుకుదామని ఉంది. కాని నల్లులు కుడుతూ ఉంటే అహింసామంత్రం జపించుకో అని మీరు సహా సిఫారసు చేస్తారనుకోను.

నారాయణబాబుని బైటికి తెస్తున్నందుకు సంతోషం. నిజాలు ఎన్ని బయటపెట్టినా నాకిష్టమే. కాని ఆరుద్ర పురుగులాగ పనికట్టుకొని అబద్ధాలు ప్రచారం చెయ్యొద్దని నా మనవి.

శిష్ట్లారచనలూ, పూడిపెద్దివారి అల్పీలూ, సూదులూ కూడా వెలుతురులోకి తెస్తే బాగుంటుంది. నారాయణబాబుతో నాకేమీ పేచీ లేదు. అతడే ఆద్యుడనీ, absolutely original అనీ మీవంటి వేత్తలు అనకూడదు. *

అన్నట్టు మీరు ఆరుద్రని పూర్తిగా (నాకు రాస్తున్న ఉత్తరాల్లో) black-out చేశారేమిటి? ఇరవయ్యేళ్ల కిందటి ఆరుద్ర మాత్రమే మీకు తెలుసు కాని

ఆరుద్ర చేస్తున్న విమర్శనాలు
అసాహిత్యానికి నిదర్శనాలు

* (మీకు జ్ఞాపకం ఉందో లేదో ఒకప్పుడు శ్రీ శివశంకర (ప్రస్తుత) స్వామి గారు నాకన్న ముందుగా పూడిపెద్దివారు అల్పీలూ, సూదులూ రాసినట్టు పెద్దపెట్టున ప్రచారం చేశారు. "నువ్వు నా కీర్తిని envy చేస్తున్నా" వని శిష్టా నాముందే అన్నాడు. envy చెయ్యడానికి నీకేమాత్రం కీర్తి ఉందని నేనెదురు ప్రశ్న వేశాను.

Yours
Sri Sri)

అసత్యాల ప్రదర్శనాలు
అతగాడి ఇటీవలి ప్రరోచనాలు
అజీర్తి సుఖ విరేచనాలు

పై లిమరిక్కుకి Milk of Megnesia అని పేరు పెట్టాను.

తెల్ల కమ్యూనిస్టులు
రక్తపాతానికనిష్టాలు
విప్లవానికి బహిష్ఠులు
ఇందిరారాధనలో శ్రేష్ఠులు – (అంటే చెట్టియార్లు)
నవభారత ధార్త రాష్ట్రులీ రివిజనిస్టులు

పై దానికి శ్వేత కుంజరాలు అని శీర్షిక.

ఇంకా చాలా చాలా రాస్తున్నాను.

నారాయణబాబు రచనలన్నీ తన దగ్గర ఉన్నాయనీ, త్వరలో ప్రకటిస్తాననీ ఆరుద్ర అంటున్నాడు. Let us give him the benefit of doubt.

మీరు మంచికథలు ఎంత జోరుగా రాస్తే అంత మంచిది. ఒక నాటకం కూడా రాస్తానన్నారు. ఈలోగా చిన్న ఏకాంకిలు (రేడియోకి) వ్రాయండి.

నేనూ ఒక అరగంట రేడియో నాటకం ప్లాను చేస్తున్నాను. త్వరలోనే పూర్తి చెయ్యగలనని నమ్మకం.

నేను జవాబులు రాయడంలో జాప్యం చేసినా మీరుమాత్రం మూగనోము పట్టకండి. ఊపిరి సలపనంత బిజీగా లేనులెండి.

Yours sincerely
Sri Sri

[illegible]

B.S.G. Rao

Visakhapatnam

Date 2.8.

[illegible]

Visakhapatnam-4
date 2-8-70

B.S.G. Patro

గురుతుల్యులు చాసో గారికి,

గణేశ్ పాత్రో, నమస్కరించి వ్రాయునది.

'లాభం' నాటిక రచయితను.

స్వయానా మిమ్మల్ని నేను ఎరగను.

గానీ మీరు 'లాభం' నాటిక చూసి, మెచ్చుకుని, ఆశీర్వదించారని మిత్రుల ద్వారా తెలిసి, మీకొక కోరిక కోరుదామనే ఆశతో యీ వుత్తరం వ్రాస్తున్నాను.

'లాభం' నాటిక అచ్చువుతూన్నది.

సెప్టెంబరు మొదటి రెండవ వారాల సరికి ముద్రణ పని ముగించాలని పబ్లిషరు తొందర పడుతున్నాడు.

నాటికకు పీఠిక మీరు వ్రాయవలసినదిగా నా మనవి. సాహితీ జగత్తులో నిన్న మొన్న తెరిచిన నన్ను మీబోటి "కురువృద్ధులు" ఆశీర్వదించాలి. మా తప్పులు మాకు చెప్పి మాకు తోవలు మీరే చూపాలి. నిష్పాక్షికమైన మీ అభిప్రాయాలను వ్రాసి సుగమమైన మార్గాలను ఆదేశించి, నన్ను ఆశీర్వదిస్తారని మనసా ఆశిస్తూ ఈ వేడికోలు చేసుకుంటున్నాను.

సాధ్యమైనంత వెనువెంటనే వ్రాసి శ్రీ రమణయ్య మాస్టారుగారికి అందిస్తే అది నాకు చేరుతుంది.

తప్పకా నా కోరికను మన్నిస్తారని మనసా నమ్ముతూ,

సెలవు తీసుకుంటున్నాను.

మీ విధేయుడు

గణేశ్ పాత్రో

2-8-70

- 3 -

[illegible]

Page-3, 4

(ఈ ఉత్తరం మొదటి రెండు పేజీలు దొరకలేదు)

శివప్రకాశ మొదలి రోడ్డు,
టి.నగర్,
మదరాసు–17.

ఆరుద్ర

ఈ గీతాలలో 27వ గీతం దాకా ప్రచురణకాలం వివరాలు తెలుసు. ప్రచురణ వివరాలు తెలుసు. అందుచేత కాలక్రమానుక్రమణిక ప్రకారం వరసగా రాశాను. మిగతా 12 తారీఖులూ తెలియవు. అయితే ఉజ్జాయింపు సంవత్సరాలు సంఖ్య వేయగలను. మీరూ జ్ఞాపకం తెచ్చుకొని వేసి పంపండి. ‘సామిధేని’ 1940కు ముందే నోరి నరసింహశాస్త్రి గారి వ్యాసంలో కోట్ చేశారు. విశాఖపట్నం 1941లో చదివినట్టు జ్ఞాపకం. ‘చిన్నా’ మీ కథలో పేర్కొన్నారు. ఇలాగ డిటెక్టివ్ పనిచేసి కాలనిర్ణయం చేయడం మంచిదే.

ప్రచురణకర్తలు : విశాలాంధ్రవాళ్లే. చాలా తొందరగా పుస్తకం బయటకొచ్చే ఏర్పాటు చేస్తున్నాను. వాళ్లయితే బాగా వేస్తారు. బాగా అమ్ముతారు. మంచి ప్రచారం కూడా వస్తుంది. జోషీగారు మద్రాసు వచ్చారు. అన్నీ చర్చించాను. చిర్రావూరి శర్మగారి దగ్గర శ్రీశ్రీ నారాయణబాబులు కలిసి తీయించుకున్న ఫోటో ఉంటే దానిని కె.వి. రమణారెడ్డి గారికి ఇచ్చారట. దానికోసం ప్రయత్నిస్తున్నాను. మీరు శర్మను contact చేసి ఇంకొక కాపీ ఉంటే అడిగి పుచ్చుకొని పంపండి. లేదా చెప్పమనండి. ప్రయత్నిద్దాం.

Page-4

ఇంకో ముఖ్య విషయం రుధిరజ్యోతికి అనుబంధంగా “నారాయణబాబు గురించి” అని అతని కవితపై వచ్చిన విమర్శనాత్మక వచనల సంకలనం వేయాలనుకొంటున్నాను. నోరివారు ప్రతిభలో వ్రాసిన వ్యాసభాగాలూ, కల్పనలో అనిసెట్టి చెప్పినది శ్రీపాద గోపాలకృష్ణమూర్తి గారు భారతిలో వ్రాసినదీ, తన థీసీస్‌లో సి.నారాయణరెడ్డి వివరించినదీ, బైరాగి పద్యం, నా అశ్రుతర్పణ అన్నీ వేస్తే ఆధునిక సారస్వత రంగంలో నారాయణబాబు ప్రముఖపాత్రను స్పష్టపరిచిన

వాళ్లమవుతాం. ఏమంటారు? of course, మాస్టారి వ్యాసం ప్రస్తావనగా ఉంటుంది.

మీరు నారాయణబాబు జీవిత వివరాలు సేకరించి పంపండి. జన్మదినం, తల్లిదండ్రులపేర్లు, అన్నదమ్ముల వివరాలు, చదువుసంధ్యలు వగైరాలు అవసరం. తొందరగా పంపండి.

శ్రీశ్రీకి మీరూ మాస్టారూ వ్రాసిన ఉత్తరం నకలూ, దానికి శ్రీశ్రీ ఇచ్చిన సమాధానం (ఈపాటికి వస్తే) నకలూ పంపండి. శ్రీశ్రీమీద ఎవరికి మాత్రం విరోధం సాధ్యం. ఎటొచ్చీ తన గౌరవం తానే తీసుకుంటున్నాడే అన్న బాధ తథ్యం.

మీ
ఆరుద్ర

PS మానేపల్లి ఇవాళ వచ్చి వెళ్ళాడు.
అప్పటికి పద్యాలు అందలేదు.

[illegible]

శ్రీశ్రీ గారు

మేమిద్దరం మీ కవిత్వాన్ని మిమ్మల్ని మెచ్చుకొనేవాళ్లము. మీకు తెలుసు. ఇప్పుడు కాదు. 30 సంవత్సరాల క్రితం నుంచి.

ఈమధ్య సోమసుందర్, ఆరుద్ర, శ్రీమతి రామలక్ష్మి పత్రికలలో నిందారోపణలతో రాసుతున్న వ్యాసాలు, ఉత్తరాలు చదివి చాలా బాధపడ్డాము. కవికి కవితావ్యాసంగం ముఖ్యం. ఇటువంటి నిందారోపణలకి దిగడం శ్రేయస్కరం కాదు. ప్రస్తుతం మీరు విరమించినందుకు సంతోషిస్తున్నాము. కాని అది పునరావృత్తం కాకూడదు.

నారాయణబాబు ప్రస్తావన వచ్చింది కదా! నారాయణబాబు ఉత్తమకవి. ఈ భావంతో మేమేకాక మాతో అంగీకరించేవారు సాహితీపరుల్లో అనేకులున్నారు. 30 ఏళ్లక్రితం నారాయణబాబు కవిత్వాన్ని ప్రస్తుతించీ ఉన్నారు. నారాయణబాబు 'రుధిరజ్యోతి' కావ్యం మీకు అంకితం యిచ్చి ఉన్నాడు. నారాయణబాబు కవి కాడంటే మీకు కలిసొచ్చేది ఏమిటి? వాడు కవి అంటే మీకొచ్చిన నష్టం ఏమిటి? దీర్ఘంగా ఆలోచించి బాబు జోలికి మీరు వెళ్లకుండా ఉండడం మంచిది.

మేమంతా నారాయణబాబుని కీర్తించిన వలన మీకూ, మీ కవిత్వానికీ అపకీర్తి రాదు ! నారాయణబాబు కవి కాబట్టి కవి అంటున్నాము.

మేము క్షేమంగా ఉన్నాము. మీ క్షేమం తెలియచేస్తూ ఈ ఉత్తరానికి జవాబు రాయండి.

చాసో
R.A

PS మీరూ ఆరుద్రా దెబ్బలాడుకోవడం
మాకు అంగీకారంగా లేదు

శ్రీశ్రీ గారు,

మీకు ఉత్తరం రాశాము. మీ దగ్గరనుండి ఇంతవరకు జవాబు రాలేదు. జవాబుకు ఎదురుచూస్తున్నాము.

నారాయణబాబు'రుధిరజ్యోతి' గీతాలు నలభై వరకు సేకరించాము. కొద్దిరోజుల్లో పుస్తకం ప్రచురించడమౌతుంది.

నారాయణబాబు కవిత్వం విశిష్టత ఏమైనా ఉంటే దానంతటదే ప్రచారంలోకి వస్తుంది. అందులో ఏమీ లేనినాడు దానంతటదే అడుగుకి పోతుంది.

మీకూ నారాయణబాబుకి స్పర్ధ ఉంటే వుండవొచ్చు. అటువంటివి. ఉంటూ ఉండడం లోకంలో సహజమే. ఇప్పుడు మీరు దానిని పెంచడం అనవసరం.

నారాయణబాబు కవిత్వానికి మంచి ప్రచారం వచ్చినా మీ స్థానానికి అది భంగకరం ఎన్నటికీ కాదు.

మీరు సృజనాత్మకమైన రచనలు చెయ్యవలసిన కాలాన్ని ఈవిధమైన నీచ వాదోపవాదాలకి వినియోగించడం మాకు అభిమతం కాదు. అది మీకు న్యూనత తీసుకొస్తుంది కాని ఔన్నత్యాన్ని సాధించిపెట్టదు.

మేము రాసిన ముందు ఉత్తరానికి దీనికీ హేతుబద్ధంగా మీరు ఏమి రాసినా మేము సంతోషిస్తాము. మీ జవాబుకు ఎదురుచూస్తూ ఉంటాము. తప్పకుండా జవాబు రాయండి

మిత్రులు
చాసో
రోణంకి

[illegible]

[illegible] English Translations [illegible]

[illegible] Confrontation [illegible]

[illegible]

ఆరుద్రా,

నీ ఉత్తరం అందింది. శ్రీశ్రీ మాకు జవాబు రాశారు. అది ప్రస్తుతానికి వ్యక్తిగతంగా జరుగుతున్నాది. తరవాత నీకు తప్పకుండా పంపుతాము. ఆతృత పడవలసినది ఏమీ లేదు.

నారాయణ బాబు జీవితవిశేషాలు సేకరిస్తాము. శ్రీ పురిపండాని మొన్న విశాఖపట్నంలో కలిసినప్పుడు వివరాల చర్చ జరిగింది. ఆయన కాళూరిని కలుసుకు వివరాలు సేకరించి నీకు పంపుతారు. వారికి ఉత్తరం రాయి.

చక్షువు, రసనగా మార్చడం వ్యాసంలోనూ గీతంలోనూ మరచిపోవద్దు. అది నారాయణబాబే తరవాత సరి చేసుకున్నాడు.

English Translations త్వరలో పంపుతాము.

శ్రీశ్రీతో confrontation ప్రస్తుతం విరమించడం మంచిది.

విశాలాంధ్ర వారు అచ్చువేయడం బాగుంది. అచ్చు తప్పులు ఉండ కూడదు. అది చూడాలి. చాలా యడాగమాలు ఉన్నాయి. అవి తీసెయ్యాలి. పేజీలు ఎక్కువ అయేటట్టు పంక్తులు రాయించు. మంచి type face కొత్త టైపులు వేసేటట్టు చూడాలి. విశాలాంధ్ర వారి దగ్గర కొత్తక్షరాలు ఉన్నాయి. పాతవీ ఉన్నాయి. పాతటైపు వాడకండా చూడాలి. లేకపోతే అచ్చు బాగుండదు.

నారాయణబాబు శ్రీశ్రీ ల ఫోటో శర్మ దగ్గరుంది. శర్మకి రాస్తున్నాము. తప్పక పంపుతాడు. శ్రీశ్రీకి అంకితం కాబట్టి ఇద్దరి ఫోటో వేయడం మంచిదే. బాగుంటుంది. మళ్లా రాస్తాము.

చాసో
RAS

Madras
28.7.70

Dear [illegible] (and RAS [illegible])

[illegible]

Counter-attack [illegible]

[illegible]

पोस्ट कार्ड
POST CARD
केवल पता
ADDRESS ONLY

To
[illegible]
KASPA
Vizianagaram
(Vizag dt. A.P.)

Madras
28-7-70

చాసోగారు, (and RAS గారు)

మీ ఉత్తరం అందింది. ఆరుద్రకి కూడా అలాంటి ఉత్తరం రాశారేమో తెలియదు. ఈ చర్చలోకి నారాయణబాబుని దించింది నేను కాదు. నారాయణబాబు కవి కాదని నేనెప్పుడూ అనలేదు. ఉత్తమకవి అని కూడా ఒప్పుకోవడానికి అభ్యంతరం లేదు. ఆద్యుడంటే మాత్రం మీరు సహా అంగీకరిస్తారనుకోను. పైగా నేనేదో "కుట్ర" చేసి నారాయణబాబుని నొక్కేశాననడం (సో.సు.) పచ్చి అబద్ధం.

తనకు ఆహ్వానం లేదని ఆరుద్ర అనడం అబద్ధం కాదా. దిగంబరులు వాణ్ణి తిట్టేరంటే వాళ్లదా తప్పు.

ఇప్పుడు జరుగుతున్నదాడి దిగంబర కవుల మీద కాదు. నా మీద ! counter attack చేసే హక్కు నాకు లేదంటారా ?

Yrs
Sri Sri

నారాయణబాబు ఒక Derivative poet
ఆరుద్ర ఒక damned bloody liar.

- S.S



CHANDAMAMA PUBLICATIONS

2 & 3, ARCOT ROAD : VADAPALANI : MADRAS-26

31-5-71

[illegible]

CHANDAMAMA PUBLICATIONS

(Prop. Sarada Binding Works)
2 & 3 Arcot Road, Vada......, Madras-26

Phone : 41651-4 lines   Grams : Chandamama

31-5-71

మిత్రులు చాగంటి సోమయాజులు గారికి

నమస్కారాలు. మీ ఉత్తరం అందింది. అనేక గృహచ్ఛిద్రాల మధ్య చిక్కుకుని జవాబు రాయలేకపోయాను. మీరు పంపిన కథ చదివి దాన్ని యువ ఆఫీసుకు పంపిస్తూ, ప్రస్తుతం యువ చూస్తున్న రామవరపు వేణుగోపాలరావు గారిని ఉత్తరం రాయమన్నా. ఆయనగారు రాయనేలేదన్న మాట! యువస్పిరిట్ ఈయన గారి వల్ల కూడా చెడలేదు.

నేను 71 ఆరంభం నుంచీ యువ చూడటం లేదు. యువ వాళ్లు కొత్త పత్రిక లేవో పెడుతున్నారు. గాని వాటి వివరాలు నాకేమీ తెలియవు. అంతా చక్రపాణి గారు స్వయంగా చూసుకుంటున్నారు. ఏదిగాని వేస్తామని ముందుగా చెప్పరు. మీ ఉత్తరం చక్రపాణి గారికి పంపిస్తాను.

ఆంధ్రజ్యోతిలో కథలు కూడా చూడటానికి వీలు లేకుండా ఉన్నది. ఉంటాను.

కొడవగంటి కుటుంబరావు

విద్యార్థి రచయితల సంఘం

ఆంధ్ర విశ్వవిద్యాలయం

[illegible]

[illegible]

విద్యార్థి రచయితల సంఘం

ఆంధ్ర విశ్వవిద్యాలయం

ఇంజినీరింగు హాస్టల్సు, రేసపువానిపాలెం, విశాఖపట్నం-11

స్థాపకులు :
ద్వారంపూడి వెంకటరెడ్డి,
బి.టెక్.,

గౌరవ అధ్యక్షులు :
యమ్వీయల్

అధ్యక్షులు :
పైడిపాల

కార్యదర్శి :
బి.వి.యస్.స్వామి

11-7-71
వాల్తేరు

శ్రీ చాగంటి సోమయాజులు గారికి,

నమస్కారం

మీ అబ్బాయి మార్కులు అందేయా? ఇప్పుడతను ఎక్కడెక్కడికి apply చేస్తున్నాడు?

ఒక చిన్న కోరిక. విద్యార్థి రచయితల సంఘం వారి తరుపున విశాలాంధ్ర వాళ్లు ఒక కథా సంకలనం అచ్చు వేసేరు. ఆ పుస్తకం ఇవాళే మీకు పోస్టులో పంపుతున్నాను. ఆ పుస్తకం ఆవిష్కరణ హిందూ రీడింగ్ రూమ్‌లో 18 తారీకు ఆదివారం సాయంత్రం 5 గం॥లకి వుంటుంది. మీరు ఆనాడు ఆ పుస్తక సమీక్షకులుగా వ్యవహరించవలసిందని మా విద్యార్థి రచయితల కోరిక. మీరు తప్పక మన్నిస్తారని తలుస్తాను. ఈ లోగా ఆ పుస్తకంలోని కథలని చదవండి.

ఇంతకొద్ది కాలవ్యవధిలో మిమ్మల్ని ఇబ్బంది పెడుతున్నందుకు మన్నించండి.

మీ ప్రయాణపు ఖర్చులు విద్యార్థి రచయితల సంఘం వారు భరిస్తారు.

మీ అంగీకరాన్ని వెంటనే తెలియపరిస్తే కరపత్రాలు అచ్చు వేసుకుంటారు.

తప్పక అంగీకరిస్తారని ఆశిస్తూ,


మీ మిత్రుడు
యన్.యస్. ప్రకాశరావు
(విద్యార్థి రచయితల
సంఘం తరపున)

M. Ramaketi
Advocate

Visakhapatnam
28.9.71

శ్రీ చాగంటి సోమయాజులు గారికి,
నమస్కారం. మీ ఉత్తరం అందింది. నేను
స్వయంగా విజయనగరం వచ్చి మిమ్మల్ని చూడాలను
కున్నాను. నెలలు గడిచినా అవకాశం లేకపోయింది.
[illegible]

[illegible]



To
Sri Chaganti Somayajulu
Garu
Kasba
X Vizianagram
Vizag Dt

M. Rama Koti
Advocate

Visakhapatnam
28-9-71

పూజ్యులు శ్రీ సోమయాజులు గారికి,

నమస్కారం. మీ ఉత్తరం అందింది. నేనే స్వయంగా విజయనగరం వచ్చి మీకు చెబుదామనుకున్నాను. సెలవలు యిచ్చినా అవకాశం లేకపోయింది. ఈ కథ చదివి వినిపించడానికే మిమ్మల్ని ఆ రోజు రమ్మన్నాను. మీరు రాలేదు. టైము లేదు. అందుచేత fair చేసి పంపేశాను. నేను ఒక మంచి కథ రాసేనంటే దానికి మీరే కారణం. మీరు నాకు ద్రోణులు. కొంతకాలం ఏకలవ్యుణ్ణి. తరవాత మీకు సన్నిహితుడనై సవ్యసాచిగా తిరిగేను. కథ రాసి డబ్బు సంపాదిస్తున్నాను. గనుక బహుశా ధనంజయుణ్ణి కూడాను. ఇది మీ ఆశీర్వాదబలం. మీ అభిమాన ప్రసాదం. అహంకరించి అర్జునుడితో పోల్చుకున్నాననుకోకండి. మిమ్మల్ని ద్రోణాచార్యుడిగా ఉపమింపబోయి వేసిన తప్పటడుగు. మన్నించండి.

మీ
రామకోటి

A. Somasundar

Kalakeli
Kakinada
11-4-72

My dearest Sri Somayajula garu Namasthe

క్రితం నెల 17వ తేదీని మీరు వ్రాసిన లేఖ యిస్మాయిల్ అందుకున్నాడు. నేను లేకపోయినా అతనందుకుని మీ లేఖానుసారం వ్యవహరిస్తాడనే అతని ఎడ్రసు యిచ్చాను. అప్పటినుంచీ మీకు లేఖ రాదామనే అనుకుంటున్నాను. ఏవో పనులు, యాతనలు. ఉత్తరాలు రాయడం పడ్డంలేదు. శ్రీ రోణంకి అప్పలస్వామి గారు యింగ్లీషు స్కాలర్‌గా యూనివర్సిటీలో చేరేరో లేదో తెలీదు. వారి నుంచి ఉత్తరం రానేలేదు. మీకు మా శశి ద్వారా పంపానే కాని వారికి నేరుగానే పంపాము. నేను ఉత్తరం కూడా రాశాను. జవాబు లేదు.

రుధిర జ్యోతి పై నేను పరిశీలన (study) రాస్తున్నాను. ఇంతవరకూ 107 పుటలైంది. మరికొంత గ్రంథం పెరగవచ్చు. విశాలాంధ్ర వాళ్ళు రెవ్యూ చేయమని పుస్తకం యిచ్చారు. 'కేవలం సమీక్ష మాత్రంగానే కాదు. సమగ్ర పరిశీలన రాయాలని సంకల్పించాను. సీరియల్‌గా వేస్తారా' అని ఎంక్వయిర్ చేస్తూ జాబు రాస్తే వాళ్ళు జవాబు యివ్వలేదు. వాళ్లు జవాబు యివ్వాల్సిన తేదీలోగా వ్యాసం పంపాను. అది 2వ తేదీన వచ్చింది. మరో వ్యాసం ఆంధ్రప్రభ డెయిలీకి పంపాను. అదీ వస్తుంది. కాని ఆలస్యం కావచ్చు. మరోటి భారతికి పంపుతాను. పోయిన శనివారం విడుదలై 21–4 తేదీ గలదైన ప్రగతిలో ఒక వ్యాసం వచ్చింది. అవన్నీ చూడండి. ఇంకా మరికొన్ని వ్యాసాలు మరికొన్ని పత్రికల్లో రాస్తాను. అంటే ఒక్కో విషయం ఒక్కో వ్యాసంలో స్పర్శిస్తాను. ఇవన్నీ కలిపి పుస్తకంగా వేసే ఉద్దేశం ముందే పెట్టుకొని రాస్తున్నాను. అచ్చులో నూరు 1/8 డెమీ పుటలైనా అవుతుందని ఆశిస్తున్నాను. నా యీ విమర్శ గ్రంథానికి మీరే పరిచయ వ్యాసం రాస్తారు. యిది నా నిర్ణయం. మరికొందరెవరైనా రాయడానికిష్టపడినా మీ తర్వాతనే.

మీరు పోయిన ఆదివారం విశాఖ వచ్చారనీ శశితో కలిసి రుధిరజ్యోతిపై విశాలాంధ్ర వ్యాసం చదివారనీ "నజ్రుల్ ఇస్లాం ప్రభావం నారాయణబాబుపై లేదు. అక్కడే మీ నాన్న పొరబడ్డారు" అన్నారు అంటూ శశి నాకు నేడే రాశాడు ఈ విషయానికి నాకు రెండు ఆధారాలు; శ్రీశ్రీ ఒకచోట రాస్తూ నజ్రుల్ కవితలు

early thirtiesలో నన్నూ ను, నారాయణబాబునూ ఎంతో కదిలించాయి అనడం.

2. "ఓ నా కవితాగ్ని జ్వాలా – లే, లే, ఈ లోకపు పాపాల చీకటి కోణాల్ని దహించిరా! దౌర్జన్యాన్ని దోపిడినీ హతమార్చిరా!" అంటూ అర్ధం వచ్చే బంగ్లా కవిత నజ్రుల్ పాడగా రికార్డు చేయబడినదానిని విన్నాను. ఆంగ్లానువాదం చదివాను. సరిగ్గా మన నారాయణబాబు జ్వలనం అనే కవిత అతని ప్రభావం నుంచి ఉద్భూతమైందని విశ్వసించాను. (బి) అగ్నివీణ అని 1930లో ప్రచురించిన నజ్రుల్ కవితా సంపుటి పేరు. ఈ విచిత్ర పద బంధం ఆ ప్రభావంవల్ల తప్పితే స్ఫురించదు. ఒక మహాకవి ప్రభావం వేరొక మహాకవిపై పడిందనడం ఏ మాత్రం తప్పుకాకపోగా పుష్టినే యిస్తుంది. నారాయణబాబుపై అభిమానంతో అన్నదే ఆ మాట. ఈ సంజాయిషీ మీకు సంతృప్తి నిస్తుందని ఆశిస్తాను. లేకపోతే రోణంకిని మధ్యవర్తిగా తీర్పు చెప్పమందాం. ఆయన నిర్ణయానికి నేను కట్టుబడి ఉంటాను. నేను well read critic ని అవునో కాదో గాని, నా శాయశక్తులా రుధిరజ్యోతిని explain చేయడానికి సిన్సియర్‌గా ప్రయత్నిస్తున్నాను. శ్రీ రోణంకి రాసిన సంగ్రహ ప్రస్తావన తర్వాత దీనికి ద్వితీయ స్థానం లభించినా నా కృషి సఫలీకృతమైనట్లే!

ఈపాటికి ప్రగతిలో వ్యాసం చదివితే మీ అభిప్రాయం రాయండి. అలాగే దేశమాత సాక్షాత్కారం అని ఒకటి, కపాలమోక్షం ఒక పర్యావలోకం అని ఒకటి విడివిడిగా ప్రగతికి రెండు వ్యాసాలు పంపుతాను. విడిగా కొన్ని ప్రముఖ గీతాలపై సమగ్ర వ్యాఖ్యా చర్చా చేసి పంపడం ప్రగతికి పంపే వ్యాసాలలో నా కర్తవ్యంగా పెట్టుకున్నాను. ఆంధ్రప్రభ (దిన) కు పంపిన దాంట్లో general assessment of Narayanababu గురించి deal చేశాను.

ఇక అభ్యుదయ రచయితల సంఘ పునరుద్ధరణ గురించి హై'బాద్‌లో 1970 జూన్‌లో జరిగిన సాహిత్య సదస్సు సందర్భంగా శ్రీశ్రీ వగైరాలు విరసం ప్రారంభిస్తూ వైదొలగిన తర్వాత – ఆ సమావేశానికి హాజరైన అభ్యుదయ రచయితలలో ముఖ్యులమంతా రెండు రోజులు ప్రయివేటు సమావేశాలు జరిపాం. యింతవరకూ మా కార్యదర్శిగా ఉన్న శ్రీ తుమ్మలకు బాధ్యత అందరం అప్పగిస్తూ సంఘం పునరుద్ధరణ బాధ్యతలు స్వీకరించి అందరికీ జాబులు రాయమని యావదాంధ్రకూ సంబంధించిన రచయితల చిరునామాలు యిచ్చాం. కాని

ఆయన యితర పనుల వల్లనూ జాప్యం వల్లనూ ఆ పని నెరవేర్చలేదు. ఈలోగా మద్రాసు యూనిట్ ఏర్పడి చొరవతో కార్యక్రమాలు చేస్తూ పోతోంది. నేను మద్రాసు వెళ్ళినప్పుడు, నేనూ, అనిశెట్టి, ఆరుద్ర, ఈరా, దాశరథి వగైరాలం 8 గురం కల్సుకొని, కొన్ని నిర్ణయాలు చేసి ఒక విజ్ఞాపన రాసి రచయితలందరికీ పంపి సంతకాలు సేకరించాలని నిర్ణయించాం. ఆ నిర్ణయాన్ని కార్యవర్గం (మద్రాసు) ఆమోదానికి కూడా పిలిచి సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగింది. దానిపైనా అప్పీలు సైక్లోస్టైయిల్ పేపర్లు అనిసెట్టి పోస్టు చేశాడు. మద్రాసు అర.సం.కు దేవులపల్లి కృష్ణశాస్త్రి ప్రెసిడెంటుగాను, అనిశెట్టి కార్యదర్శిగాను ఒక ఏడాది క్రిందటే ఎన్నుకోబడ్డారు. మద్రాసు యూనిట్ ఆధ్వర్యాన ఈ అప్పీల్సు వచ్చాయి. కనక మీరు వెంటనే సంతకం చేసి మిగిలిన యువరచయితలచే చేయించి పోస్టు చేయండి. జాబు రాస్తూ ఉంటారు కదూ. ఎప్పుడూ మీ వాడ్నే –

సోమసుందర్

ARUDRA

1, Sivaprakasa Mudali St.
MADRAS - 17.

15.9.72

Sri
Maganti Somayajulu
Nimmipallivari Street
Kaspa
Vizianagram
Vizag Dt. A.P.

Arudra

1, Sivaprakasa Mudali St.,
Madras

15-9-72

చా.సో. జీ

ఇటీవలి మా ప్రకటనపై మీ ఆమోదాన్ని కానీ అభిప్రాయాన్ని కాని మీరు ఇంతవరకూ తెలియచేయలేదని అనిసెట్టి చెప్పాడు. దయచేసి నిర్మాణాత్మకమైన సలహాలు ఇస్తూ మీ సభ్యత్వాన్ని నమోదు చేయమని ప్రార్థిస్తున్నాను. పైడిరాజు, సీరపాణి ప్రభృతులు నమోదు చేశారు. మీలాంటి వాళ్లు అరసం పుట్టినప్పట్నించీ తొలిసభ్యులు. నన్నసలు అరసంలో చేర్పించింది మీరే.

మీరు ముందుండి మమ్మల్ని నడిపించాలి. అరసం పునరుద్ధరణకు మా చర్యలపట్ల మీ హర్షాన్ని ఆశిస్తూ

మీ వాడు

ఆరుద్ర

Dr. Tangirala V. Subba Rao
M.A., Ph. D.; Dip. in Kannada,
Head of The Department of Telugu,
Bangalore University,
BANGALORE-39.

Dr T. V. [illegible]
No 17, II Block
Tyagarajanagar
Bangalore 560028

Sri Chaganti [illegible]
(Telugu writer)
VIJAYANAGARAM
Andhra pradesh

Dr. Tangirala V. Subba Rao
M.A. Ph.D; DIP in Kannada
Head of the Department of Telugu
Bangalore University
Bangalore - 39

బెంగుళూరు
7-1-74
Dr. T.V. సుబ్బారావు
M.A. Ph.D;
No. 17, II Block
Tyagaraja Nagar
Bangalore - 560028

శ్రీ చాసో గారికి,

నమస్సులు.... మీ కథలంటే పడి చచ్చేవాళ్లల్లో నేనొకణ్ణి. ఈ మధ్య ఇక్కడి కన్నడ సాహిత్య పరిషత్తు వారు తెలుగులోని కొన్ని ఉత్తమ కథలను కన్నడంలోకి అనువాదం చేసి ప్రకటించాలనుకుంటున్నారు. కథలను ఎన్నిక చెయ్యమని నాకు చెప్పారు. నేను మీరు రచించిన 'ఎంపు' అనే కథను ఎన్నిక చేసాను. అందుచేత మీరు సాధ్యమైనంత త్వరలో మీ అనుమతి పంపగోరుతున్నాను. మీ అనుమతి అందిన తర్వాత, కన్నడ సాహిత్య పరిషత్తు వారు, కన్నడ పుస్తకాన్ని, కొంత పారితోషికాన్ని మీకు పంపుతారు.

మీ అడ్రసు సరిగ్గా వ్రాయండి. మీ అడ్రసు తెలియక ఇంత ఆలస్యం చేశాను.

ఇట్లు
భవదీయుడు
తంగిరాల

Station ALR

Date 15-2-1974

KAVI TILAKA

Tirunagari

B.A. B.O.L

Z.P. [illegible]

ALR (S.Rly)

NALGONDA - Dist A.P.

[illegible]

[illegible]

15-2-1974

Station A L I R
Date 18-2-1974

KAVITILAKA
Tirunagari
B.A.B.O.L
Z.P. High School
ALIR (S.C. Rly)
Nalgonda Dist A.P

పెద్దలు శ్రీ చాగంటి సోమయాజులు గారికి,

వందనాలు

ఇక్కడకు చేరుతోడనే మీకు లేఖ వ్రాయాలనుకున్నాను. అనివార్య కారణాల మూలాన వ్రాయలేకపోయాను. మీరు కుశలమని భావిస్తాను.

మా ప్రాంతంలో అభ్యుదయ రచయితల సంఘశాఖలు నెలకొల్పడానికి కృషి చేస్తున్నాము.

ప్రత్యేకంగా నల్లగొండ జిల్లాలో మి.క.పార్టి ప్రాబల్యమెక్కువగా ఉంది.
ఇన్నాళ్ల నుంచి నడుస్తున్న రచయితల సంఘం మితవాద క. పార్టి ఆధ్వర్యంలోకి మళ్లింపబడింది. ఐనా జిల్లాలోని అభ్యుదయ దృక్పథం గల రచయితలనూ–కవులనూ ఒక వేదిక పైకి తీసుకు రావడానికి ప్రయత్నం చేస్తున్నాను.

వరంగల్లు జిల్లాలో అరసం శాఖ జనగామలో స్థాపించడానికి నేనూ

తదితర మిత్రులూ ఏర్పాటు చేస్తున్నాము.

నేను ఇటీవల శ్రీరంగం నారాయణబాబు గారి రుధిరజ్యోతి చదువడం జరిగింది. కీ.శ. నారాయణబాబు, రోణంకి అప్పలస్వామి, మీరూ ఆప్తులని తెలుసుకొని సంతోషించాను.

కొన్ని దశాబ్దాల అనుభవమున్న పెద్దలైన మీ ఆధ్వర్యంలో అభ్యుదయ రచయితల సంఘం ప్రయోజనాత్మక కార్యక్రమాలను చేపడుతోందనే విశ్వాసం నాకున్నది.

నా రచనా వ్యాసంగం చక్కగా కొనసాగుతూంది. కవి మిత్రులు సీరపాణి చిరునామా ప్రత్యుత్తరములో వ్రాయండి. విశేషాలతో ప్రత్యుత్తరం వ్రాయండి. ఉంటాను.

కవితా సదన్, మీవాడు
15-2-1974 తిరునగరి

[illegible]

INLAND LETTER CARD

విజయనగరం-2
8-8-74

సోసూ గారూ,

మీ ఉత్తరం. నిన్న సాయంత్రం నాకు 'సీరపాణి' తెచ్చి ఇచ్చాడు. నేను మొన్న రాత్రి బరంపురం నుంచి ఇక్కడకు వచ్చాను. 'తులసి' కి బరంపురం Govt. Women's College కి బదిలీ అయింది. నేను గత నెల కటక్ బరంపురం మధ్య ఉన్నాను.

నాకు రాసిన ఉత్తరం సీరపాణి పేర చిరునామా రాయడం న్యాయమా? సహజంగా సీరపాణి చింపి చూసి తనది కాదని నాకు వొచ్చేక ఇచ్చాడు ! అందులో వివరాలు అతను చదివినా నాకు ఇబ్బంది లేదు. నా ఉత్తరానికి జవాబు మీరు పోస్టులో పంపితే నాకు వెంటనే అందేది

మీరు హై' బాదు కి వెళ్లిరావడం అయిందా ? అక్కడంతా 'హై' గా ఉందా? శ్రీ ఆంజనేయులు గారిని కలిశారా ? సెప్టెంబరులో అక్కడ కార్యనిర్వాహకవర్గ సమావేశం ఏర్పాటు ఏమైంది ?

"సంపాదకలేఖలు రాయడం అంటే ఏదో అడ్డు వస్తోంది" అన్నారు. నేను "జంక్షనులో బడ్డీ" అన్న కథ జ్యోతి మాసపత్రికలో ప్రచురించినప్పుడు (ఈమధ్య కాలంలోనే) శ్రీశ్రీ, ఆరుద్ర, పాఠకులుగా వారి అభిప్రాయాలు తరవాత నెలలో ప్రచురించారు. నిన్న "జ్యోతిబాసు" ఒక సంపాదకునికి లేఖని (CP leader) Stateman పాఠకునికి జవాబుగా నాలుగు రోజులు క్రితం Statemanలో అచ్చువేశాడు. మీకు ఏమి అడ్డు వచ్చింది? కథ మీకు ఎలాగ నచ్చలేదో రాయొచ్చు కదా ? నేను "మెచ్చుకోలు" రాయమనలేదు కదా?

"వజ్రహస్తం" కథలో కథ ఉంది. సరియైనదే దానికి ఒక "కీలకం ఉంది. మళ్లా చదివి ఆ "కీలకం" పట్టుకొండి.

ఉత్తమ పురుషలో "వజ్రహస్తం" చెప్పిన "తీరు" కొత్తది.

మీకు ఎందుకు నచ్చలేదో, ఎక్కడ నచ్చలేదో తర్కించి నాకు రాయండి.

‘గుండెను’ పట్టుకుంటూ కథలు రాయడం చాలామంది రచయితల (ప్రపంచ) ధ్యేయం ఇప్పుడు కాదు. ‘బుద్ధి(కి)’ చెప్పడమే లక్షణమై ఉంది.

పై దృష్టితోను ‘సైటెరు’ అయిన వజ్రహస్తాన్ని మర్లా చదవండి. ‘సైటైరు’ ఉత్తమ పురుషలో చెప్పడం చాలా కష్టంతో కూడిన శిల్పం. అందులో రచయితకి ఎక్కడా ప్రవేశం లేదు. కథని ‘చెప్పుతున్నాడు’ కాబట్టి పైకి చదవండి అనగా నాటకీయంగా.

‘వజ్రహస్తం’ రచయితగా నన్ను సంతృప్తిపరచిన కథ. అందుకే మీ అందరి అభిప్రాయాలు కావాలి. ముఖ్యంగా వ్యతిరేకతతో కలిగిన మీ అభిప్రాయమే కావాలి. తప్పక రాయండి. (1) మొహమాట పడకండి. (2) ఏ అడ్డూ పెట్టుకోకండి.

“దేవుడు” cutting నాకు పంపండి. భావనరావు గారు వచ్చారా? వస్తే వివరాలు పంపుతా. క్షేమం.

మిత్రుడు

– చాసో

ANISETTY

[illegible]

17.9.74

[illegible]

18, GOKULAM COLONY
MADRAS-17

Phone: [illegible]

ANISETTY — 3 —

18, GOKULAM COLONY
MADRAS-17

Phone: 442932

మద్రాసు
17-9-74

పెద్దలు శ్రీ చా.సో. గారికి నమస్కారములు.

మీరు ఇక్కడికి వ్రాసిన లేఖ, శ్రీ కుందుర్తి పేరున వ్రాసిన కార్డు అందాయి.

మీకు తేదీలు మే నెలలోనే తెలుసును గనుక తప్పకుండా వీలు చేసుకోగలరనుకున్నాం. ఏం చేస్తాం. కోర్టువారి ఇష్టం కదా.

ప్రత్యేకాహ్వానితులు వచ్చారు. శ్రీ ఆరుద్ర, దాశరధి నేను, కుందుర్తి, సో.సు, నాగభైరవ హాజరయ్యాము.

నేనూ దాశరధి 13న జనగామ శాఖ ప్రారంభోత్సవానికి హాజరై హైదరాబాదు వెళ్లాము. శ్రీ ఆరుద్రా 14 ఉదయానికి వచ్చి కార్యవర్గ సమావేశంలో పాల్గొన్నారు. ఆ సాయంత్రం జరిగిన బహిరంగసభలో అందరం పాల్గొన్నాము. మరునాటి సాయంత్రం వరంగల్ నేనూ, ఆరుద్రా, సో.సు. వెళ్లి ప్రారంభోత్సవానికి హాజరయ్యాము. శ్రీ దాశరధి ఆరోగ్యం దెబ్బతినడంవల్ల సరాసరి మద్రాసు వచ్చాడు.

సమావేశం సి.పి.ఐ. మాతో సంప్రదింపులను గావించి, చర్చించి నన్ను ఆరుద్ర, సో.సులను ఉపసంఘంగా నియమించింది.

మీకు సభలకు అధ్యక్షుణ్ణి ముందుగా నిర్ణయించవలసిన అవసరం ఉన్నది గదా. (మిగిలిన వారిని ప్రతినిధులే ఎన్నుకుంటారు). అందుచేత ఆ విషయం చర్చకు వచ్చింది. అందరు ఏకగ్రీవంగా శ్రీ ఆరుద్ర పేరును సూచించారు. (శ్రీ దాశరథి ప్రతిపాదన మీద) శ్రీ ఆరుద్రను అంగీకరింపజేశారు.

మహాసభల కార్యక్రమాలకు నిర్ణయించడానికి శ్రీ ఆరుద్ర, సో.సు, దాశరథి, నేను, నాగభైరవ (ప్రస్తుతం నెల్లూరు జూనియర్ కాలేజిలో పనిచేస్తున్నారు) ఒక ఉపసంఘంగా నియమించారు.

విజయవాడలో సూచించినట్లు ప్రతిశాఖ మహాసభకు రూ. 100 లకు తక్కువ కాకుండా పంపాలని తీర్మానించారు. యువకథానిక ప్రచురణ మాత్రం రాష్ట్ర సంఘం చేస్తుంది.

మిగిలిన మహాసభ ఖర్చులన్నీ విజయనగరం ప్రాంతంలోనే వసూలు చెయ్యవలసుంటుంది.

మహాసభల తేదీలను గురించి మీరు 8 నుంచి 11 జనవరి లోపల అని వ్రాశారు. ఆ విషయం చర్చించాము. 12వ తేది ఆదివారం గూడా ఆఖరి రోజుగా కలిపితే బాగుంటుంది. అంటే 10, 11, 12 తేదీలు. 13వ తేదీ భోగి గాబట్టి అందరూ వెళ్లిపోవాలనుకుంటారని తోచితే, జనవరి 3, 4, 5 తేదీలు నిర్ణయించండి.

అది మీ ఇష్టానికి వదిలివేయుచున్నారు.

నా ఉద్దేశంలో 10, 11, 12 తేదీలైతే (11 రెండవ శనివారం) మంచిదేమో, 12 రాత్రికి ప్రతినిధులు బయలుదేరి వెళ్లవచ్చుగదా అని. మీ ఇష్టం 3, 4, 5 అయితేనే మంచిదేనేమో.

ఎందుకైనా మంచిది 3, 4, 5 తేదీలే నిర్ణయించండి. 3వ తేదీ సాయంత్రం ప్రారంభం అవుతుందన్నారు.

ముఖ్యంగ తేదీలు వెంటనే నిర్ణయించాలి. అలా అయితే నేనిప్పుడే రైల్వే కన్సెషన్ కోసం ప్రయత్నాలు ప్రారంభిస్తాను. ఆలస్యమైతే లాభం లేదు.

ఈ మధ్యను–కృష్ణాజిల్లాశాఖ శ్రీ ఆరుద్ర సమక్షంలో శ్రీ రెంటాల అధ్యక్షులుగా ఏర్పడింది. వై.వి.ఎల్.ఎన్. శాస్త్రి కార్యదర్శి. హైదరాబాదు జిల్లా కొల్లాపురంలో శాఖ ఏర్పడింది. మెదక్ జిల్లాలో ఎడ్‌హాక్ కమిటీ ఏర్పడింది.

మహాసభల లోపల అన్నిప్రాంతాలలో శాఖలూ కమిటీలు ఏర్పడతాయి.

1. తూ.గో. జిల్లా శాఖను వెంటనే ప్రారంభిస్తానని సో.సు. అన్నారు. ఉత్తరం వ్రాయండి.

2. శ్రీకాకుళం జిల్లా వరకు శ్రీ ఆరుద్ర ఇప్పట్లో రావడం పడదు. అవసరమైతే మీరూ, సో.సు. వెళ్లి రావాలని ప్రార్ధన. శాఖ వెంటనే ఏర్పరచాలి. ఉత్తరం వ్రాయండి.

3. విశాఖపట్నం విషయం మీరే చూడాలి.

4. వికాసం సభ్యులకు వ్యక్తిగతంగా సభ్యులుగా చేరమని వ్రాయగోరుతాను.

నేను శ్రీ అచ్యుతరావుగారికీ,

తాతినేని వారికి వ్రాస్తాను.

శ్రీ దంతులూరి వారికి వ్రాస్తున్నాను. సీరపాణికి అన్ని విషయాలు చెప్పి ఉత్సాహపరిచి కార్యక్రమాన్ని ప్రారంభించమని ప్రార్థిస్తున్నాను.

మీ అనిసెట్టి

మద్రాసు
10-12-76

సోమయాజులూ,

నీ ఉత్తరం, వ్యాసం అందాయి. వ్యాసం జనవరి సంచికలో వస్తుంది.

నీవీ, మీ అమ్మాయివీ కథలు పంపుతానన్నావు. ఏమయ్యిందది? రాంభొట్ల గాని, మరింకెవరు గాని నిన్ను కలవడం జరిగిందా?

మీ అమ్మాయి కథొకటి ఏదో పత్రికలో చదివాను. బాగుంది. నీ చిన్నెలున్నాయి.'అభ్యుదయ' పంపుదామనుకుంటే అడ్రెస్ లేదు. అడ్రెసు రాయి.

నువ్వు కొన్ని పనులు చేస్తే బాగుంటుంది. అవి : కథలు ఒకటి రెండు పేజీలకు మించనివి రాసి పంపడం, నీకు నచ్చిన వాళ్ల చేత రాయించి పంపడం, కథలే కాదు తక్కినవి కూడా; అభ్యుదయ పంపదగ్గవారి అడ్రెసులు పంపడం, తృణమో, పణమో పంపదగ్గ వారి అడ్రెసులు పంపడం, తృణమో, పణమో పంపగలిగితే అదికూడా.

నారాయణబాబుగారి గురించి నువ్వు రాసింది...... నీ అసెస్‌మెంట్ అంతటిలో ఎక్కడా ఆ భావం లేదు. అతని negative approach, positive affects లోపించడం, expression మరీ abstract గా వుండడం కారణాలు. స్థూలంగా శ్రీశ్రీ యిందువల్లనే పైచెయ్యి అయ్యాడు. జవాబు రాయి.

ఉంటాను.
ఈశ్వరరావు

3వ పేజి

ఉత్తరం రాసి అంటించిన తర్వాత నా పేరిట నువ్వు రాసిన ఉత్తరం వచ్చింది. నెల్లూరు దాకా వొచ్చి, యిక్కడకు రాకపోవడం అన్యాయమే.

అభ్యుదయ సంచికలు నీకు మొదట్నించీ పంపుతూనే వున్నాం. ఎందుకందలేదో తెలియదు. నీకు అందని నంబర్లు రాయి. కథలు – నీవీ, మీ అమ్మాయివి, జనవరిలో వస్తే పట్రా లేక పోస్టులో పంపవచ్చును. కాని...


………………. పంపకం చెయ్యడు. అచ్చేయవచ్చును. కానీ అతనికీ మనకీ కూడా దండగ. అయినా ఆలోచిద్దాం. పంపించు. నీ కథల సమీక్షలో చెహోవ్ కథలతో పోల్చినట్టు జ్ఞాపకం. పుస్తకం వెలికి తీసి రాస్తాను. 'మీపేరేమిటి'? సామ్యం తెచ్చాననుకుంటాను. సా.ప్రి. అన్నాయన మాతో పనిచేస్తున్న బి. రామచంద్రరావు అనంతపురం నువ్వెరగవు..

Side-I : రామారావు బాగా రాస్తున్నాడు. సొంత పైత్యం చొప్పిస్తాడు.

Side-II : అట్టడుగు బ్రతుకుల గురించి కాని restraint తక్కువ.

Side-III : ఇప్పుడు నవలలముంపు వచ్చి పడ్డాది ప్రచురణ వ్యాపారస్తులు కథల్ని అసుంటా వుంచమంటున్నారు.

Telegrams : [illegible]
Telex : [illegible]



Telephone : [illegible]

Andhra Jyoti Sachitra Varapatrika

(Proprietors : ANDHRA PRINTERS, LTD.)

EDITOR:
PURANAM SUBRAHMANYA SARMA

Andhra Jyoti Buildings
Bandar Road
VIJAYAWADA-10

1-9-77

[illegible]

Andhra Jyoti Sachitra Varapatrika
Editor
Puranam Subrahmanya Sarma

Andhra Jyoti Building
Bandar Road,
Vijayawada-10
1-9-77

శ్రీ చాసో గారికి,

నమస్కారం. మీ ఉత్తరం. తులసిగారు రాసిన ఉత్తరం అందాయి. నాకు కాలు కొంత వీలుగా వుంది. లోపల నడుస్తున్నాను. మెట్లు దిగడం, ఎక్కడం సుళువుగా లేదు. నడిస్తే కొద్దిగా కాలు పట్టేస్తున్నాది. కట్టు తీసేశారు.

తులసిగారి కథలు పబ్లిషరుకి యిచ్చాను. ఆ రెండు కథలకోసం ఆలస్యమవుతోంది. నేను తిరగడం ఆఫీసుకెళ్లడం ప్రారంభించాక మీ Work speedup చేస్తాను. శ్రీ రోణంకి వారికి నా నమస్కారాలు చెప్పండి. వారి ఆరోగ్యం చక్కబడుతుందని ఆశిస్తాను.

రామమోహనరావుగారికి వ్యాసాలు రాయడం ఏమైంది? ఆయన నన్ను అడుగుతున్నారు. Daily కి వ్యాసాలు వ్రాయడం మరిచిపోవద్దు. ఆయనకు letter రాయండి వుంటాను.

పురాణం సుబ్రహ్మణ్యశర్మ

Somasundar
Avanitoor

Kalakatla ...
Pitta Puram
533450
20-9-78

[illegible]

[illegible]

P-2

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

Kalakeli Nikethan
Pithapuram - 533 450
20-9-78

Soma Sundar Avantasa

ప్రియమిత్రులు శ్రీ చాసో గారికి

హృదయపూర్వక వందనాలు.

మీరు వెళ్లి వారం తక్కువగా మూడు నెలలు నడిచాయి. మీ నుంచి తప్పకుండా ఉత్తరం వస్తుందని నిరీక్షించి నిరీక్షించి ఇక నిరీక్షించడం మానుకున్నాను. ఈ ఉత్తరం అందుకునేనా జవాబు రాస్తారా? రాయకపోయారో అంత ఒట్టే. మీరు వెళ్లాక శ్రీ టి.ఎన్.రావు గారి నుంచి లేఖలు వచ్చాయి.

15-9-78 తేదీ గల ఆంధ్రజ్యోతిలో పడ్డ మీ కథ చెప్పకు చెప్పకు ఇప్పుడే చదివాను. ఆ పత్రిక ఎప్పుడు వచ్చిందో నాకు తెలియదు. మా యిల్లంతా తిరిగి తిరిగి నాకివేళే చేరింది. Hats off ! ఎంత మంచికథ రాశారండి! మిమ్మల్ని ఎలా మెచ్చుకోను? మీ కుడిచేయి ముద్దుపెట్టుకోనా? అప్పటి గళ్ల చొక్కా బొచ్చు తువ్వాలూ ఇప్పటి ఇదీ ఇటీవలి మీ గొప్ప కథలు, ఒప్పుకుంటారా?

ఇంతగా మెచ్చుకుంటున్నా నా మనసులో ఒక మాట అనిపిస్తోంది. చెప్పనా? మీరు తప్పక అనుమతి యిస్తారని నాకూ తెలుసు. అది చెప్పేముందు మరో మంచిమాట చెప్పనీయండి. చెప్పకు చెప్పకు కథారచన మీ కథనాచాతురికీ, అంతస్థకీ తగినట్టుగానే వుంది. చాలా లోతైన విషయాల్ని ఎంతో సునాయాసంగానూ, ఎంతో ఆలోచించవలసిన సత్యాల్ని ఎంతో matter-of-fact గానూ ఎంతో dispassionate గానూ చెప్పగలగడంలో మీకు మీరేసాటి.

అవునా ఇందలి యితివృత్తాన్ని బట్టి ఈ కథ మాత్రం ఇప్పుడు మీరు రాయవలసింది కాదు. 'ఇప్పుడు' అనడంలో దేశపరిస్థితులు దృష్ట్యా అని అంటానంటే మీరూ అంగీకరించరు. ఇప్పుడు మీరు చేరుకొన్న స్థాయి దృష్ట్యా అని మాత్రమే నా ఉద్దేశ్యం.

కొడవటిగంటి వాళ్లు ఇలాంటి కథలే రాస్తూ బ్రతుకుతున్నారు. అదిన్నీ మూడు దశాబ్దాల క్రితం మీరు రాసిన లేడీ కరుణాకరం అడుగు జాడల్లోనే

అతను రాసిన కథలన్నీ నడుస్తున్నాయి. అతను రాసిన కథలన్నీ అలాంటి కథలే అని కాదు. కాని అధిక భాగం అలాంటివే.

ఎదగని మిమ్మల్ని ఎడిగిన మీరే ఎంతో కొంత ఇందలి ఇతివృత్తం ద్వారా అనుకరించినట్లు మిమ్మల్ని బాగా ఎరిగిన నా కనిపిస్తోంది. కనుకనే అన్నాను. ఇప్పుడిది మీరు రాయవలసిన కథ కాదని. మీరు దయతో కుటుంబరావుల కోసం కేటాయించవలసిందేననీ!

ఇప్పట్లో చెప్పకు చెప్పకు మీద ప్రశంస కాని అభిశంస కాని నాకు స్ఫురించడం లేదు.

మీరేమయినా మనసు విప్ప మాట్లాడితే మరికొన్ని ఆలోచనలు రావొచ్చునేమో!

మనం రాజమండ్రి వెళ్లిన తర్వాత అలాంటి ప్రయత్నాలు మళ్లీ మీరేమయినా చేస్తున్నారా? తెలిస్తే ఆనందిస్తాను.

ఆంధ్రప్రభలో చిరంజీవి తులసి మరో పేరంటాలుతో కలసి ఒరియా జానపద సాహిత్యంపై రాసిన వ్యాసం చదివాను. బాగుంది. ఆమెకు నా శుభాకాంక్షలందించండి.

సెలవా మరి. సదా భవదీయ

సోమసుందర్

[illegible]

P-1

డా.కొ. గారి రచనల్లో సామ్యవాద దృక్పథం విశ్లేషిస్తూ
వ్యాసం రాయాలి. అయితే (స్త్రీ వాదం వంటి అంశాలు కూడా
ఆ దృక్పథానికి చెందినవి అనుకుంటే ఆ తరువాత
రాయొచ్చు) కొంతమంది కాకుండా సంఘ సంస్కరణకు
డా.కొ. గారు వ్రాసినవి. కొంత వరకే ఉండొచ్చు వ్రాసినవి
సామ్యవాద దృక్పథంలో ఉండే అంశాలు కాని
వదలివేసి కాని రాయాలి.

సోమసుందర్ ఉత్తరానికి చాసో జవాబు నకలు

సోమసుందర్ గారూ!

మీ ఉత్తరం, మీకు నేను ఉత్తరాలు రాస్తూ ఉండాలి. రాయడం లేదు! కోపం తెచ్చుకోకండి.

'చెప్పకు చెప్పకు' కథ చదివిన తక్షణం మీరు చేసిన కథా విశ్లేషణ, వస్తు విమర్శను బట్టి నాకు నేను పరీక్ష చేసుకున్నాను. చదివి ఆ పాటి కథ మీద ఆలోచించే విమర్శకులకు కరువుగా ఉంది. మీరు కనీసం నాకు చాలా కాలానికి విమర్శ రాశారు. చాలా సంతోషించా. మీరు పత్రికాముఖంగా నా కథలమీద విమర్శరాస్తే అది చాలామంది రచయితలకి ఉపయోగపడుతుంది. చూడండి. విరసం వారు ఎంత గాలిదుమారం ప్రతిదాని మీద లేవనెత్తుతున్నారో! వారి రచనల మీద వారు రాస్తున్నారు. పనికట్టుకుని కొంతమంది చేత రాయిస్తున్నారు! విపరీతమైనదే ప్రచారం చేసుకుంటున్నారు. వాళ్లది పొరపాటు అని అండం లేదు.

'చెప్పకు చెప్పకు' నేను 'ఇప్పుడే' రాశాను. 'ఇప్పుడు' రాయకూడనిదైతే 'ఇప్పుడు' ఎందుకు రాశాను?

ఇది 'లేడీ కరుణాకరం' అడుగు జాడల్లో ఉంటే ఉండవచ్చు. లేడీ కరుణారం! నేను 'ఆమెని' గూర్చి రాసిన నాడు 'ఆవిడ' చెన్నపట్నం లాంటి మహానగరాల్లో మాత్రమే ఉండేది. ఇప్పుడు 'లేడీ కరుణాకరం' అన్ని ఊళ్లల్లోనూ ఉంది. ఒకప్పుడు – మన చిన్నప్పుడు – తెనాలిని తెనుగువారి 'పేరిస్' అనేవారు! కాని ఇప్పుడు తెలుగు పట్టణాలన్నీ 'పేరిస్' ని మించి ఉన్నాయి. 'లేడీ కరుణాకరాన్ని' నేను ముప్పై ఏళ్ల క్రితం చెన్నపట్నంలో కలిసినా ఇప్పుడు 'ఆవిడ' నన్ను వీధి వీధినా కనబడి 'అన్ని' వూళ్లల్లోనూ పలకరిస్తున్నాది! ముప్పై ఏళ్లు గడిచిపోయినా లేడీకరుణాకరం అరవై ఏళ్ల ఆవిడ కాక ఇవాళ కూడా ముప్పై ఏళ్ల ప్రౌఢగానే ఉంది.

లేడీ కరుణాకరానికి 'చెప్పకు చెప్పకు' లో 'తల్లి' కీ చాలా తేడా ఉంది. 'సప్త తారాశాలలు' ఊరూరా వెలిశాక ఈవిడ కూడా అన్ని ఊళ్లల్లో సాక్ష్యాత్కరిస్తున్నాది. ఆవిడ కూడా 'అన్ని' ఊళ్లలో ఇందుగలదు అందు లేదు అనే సందేహం లేకుండా సర్వాంతర్యామిగా కనబడుతున్నాది. 'ఆవిడ' మీకూ

చాలా ఊళ్లలో తారసిల్లుతూ ఉందనే భావిస్తాను. 'ఆవిడ' మన మధ్య ఉన్న 'ఈనాటి' మనిషి. పాతది కాదు. అందుకే దాని మీద కథని కట్టేను!

పై కథలకీ కొ.కు గారి కథలకి ఏ మాత్రం సంబంధం లేదు! ఆయన రాసిన కథలు నాకు స్ఫురణలో లేవు గాని ఆయన దృక్కోణం వేరు. నా దృక్పథం వేరు! కొంచెం వివరిస్తాను.

లేడీ కరుణాకరం ఇవాళ కథను రాయవలసినది. ముప్ఫై ఏళ్లక్రితం నేను పట్టుకుని రాశాను. రాయగలిగేను. ఇవాళ 'చెప్పకు చెప్పకు' తల్లిని సంసారాన్ని రాశాను. ధన స్వామ్యంలో నైతిక విలువలు ఈ విధంగా ఉంటాయి అనేది ఈ కథలలో 'వస్తువు'

ధనస్వామ్యంలో డబ్బుకోసం ప్రలోభపడి మనుషులు ఈ విధంగా వర్తిస్తున్నారు. సోషలిస్టు స్వామ్యంలో అయితే ఈ 'తల్లి' తాను యౌవనంలో 'పోయిన' కోటీశ్వరుడికి – వాడు ఏభై ఏళ్లకి పైబడ్డ వాడైనా తన కూతుర్నే రెండు లక్షలకి అప్పచెప్పుతుందా? అప్పచెప్పదు. అవసరం ఉండదు. ఇక్కడ అనగా ధనస్వామ్యంలో – బూర్జువా సమాజంలో డబ్బుకు ఉన్న ఆధిక్యతను బట్టి ఆవిడ ఆ విధంగా సంచరించింది. అందుకే ఒక వాక్యం రాశాను. 'వ్యవస్థ మార్చాలి' అని.

పై దృక్పథంతో నేను ఆ రెండు కథలు 'అప్పుడు' రాసినా 'ఇప్పుడు' రాసినా రాశాను. 'అవసరం' అనే రాశాను.

కొ.కు. గారి రచనల్లో సోషలిస్టు దృక్పథం ఏ కథల్లోనూ ఎన్నడూ లేదు. ఆయన (దిబ్బ రాజ్యం కథలు మినహా అవి కృతకమైన కథలు. బలవంతంగా ఏదో రాద్దామని రాసిన కథలు) కందుకూరి వారి సంఘ సంస్కరణకు కొ.కు గారు వారసులు. కొంత చలంకి కూడా వారసులు. సోషలిస్టు దృక్పథంతో ఆయన కథలు కాని నవలికలు కాని రాయలేదు.

Soma Sundar
Avantsa

Kalakeli Niketan
Pithapuram
533450
21-12-78

my dear Sri Charan,

[illegible]

[illegible]

Kalakeli Nikethan
Pithapuram - 533 450
21-12-78

Soma Sundar Avantasa
My Dear Sri Chaso

మీరు దయతో రాసిన లేఖ నిన్నటి టపాలో అందింది.

కృతజ్ఞుణ్ణి.

విజయవాడ నుంచి బహుశా మీ ఊరు నాన్న రావచ్చు అని తులసెమ్మ రాస్తే ఎంతో ఆనందంతో నిరీక్షించాను. GDR మిత్రమండలి ఆహ్వానంపై వెళ్లి ఉపన్యాసం యిచ్చి వచ్చాను. అరసం మహాసభలలో మీకు సన్మానం చేయాలన్న నిర్ణయం నేనూ, మల్లిక్ కలసి చేసిందే. విజయకుమార్, ఏటుకూరి ప్రసాద్ గార్లు మీకు తెలిపిన విషయమూ తెలిసింది. అయితే మీ ఆమోదం కోసమే తప్ప. మీ లేఖలో మీరేవిధంగా మీ మనోభావాలు అభివ్యక్తం చేశారనే దానిపై మీ సన్మానం ఆధారపడిలేదు. కనుక ఆ నిర్ణయాలలో ఎట్టి మార్పూ రాలేదు. యిందుతో ఆ సంగతి ధ్రువపరచడానికి ఆహ్వాన పత్రం జతపరుస్తున్నాను. ఈ లేఖ అందగానే మీరు బయల్దేరి నేరుగా పిఠాపురం వచ్చేయండి. మనం కలసి కాకినాడ వెళ్లగలము.

నామాట నమ్మండి. మీ లేఖ మన మిత్రులెవ్వరినీ యిబ్బంది పెట్టడం అనే ప్రశ్నలేదు. జవాబు రాయకపోవడానికి కారణం పనుల ఒత్తిడి నేనుగా రాయకపోవడానికి కారణం. మీరెక్కడున్నారో యిదమిద్ధంగా తెలియకపోవడం. అంతే అంతకన్నా ఏమీకాదు.

ప్రస్తుత దేశీయ పరిస్తితుల దృష్ట్యా – అరసం ఒక ప్రజాతంత్ర రచయితల సమైక్యవేదిక కావాలని నేను 1976 మే లోనే నిర్ణయం తీసుకున్నాను. ఆ నిర్ణయం మేరకు ఆరుద్రకీ అనిసెట్టికీ యితరులకూ రాశాను. మొదటి యిరువురూ (అ.ఆ.లు) తప్ప అందరూ అంగీకరించారు. పై యిరువుర్నీ మళ్లీ కాకినాడ సభల సందర్భంగా ఆహ్వానించామని మిత్రులు సెట్టి ఈశ్వరరావుకు నేను రాశాను. ఆయన వెళ్లారు. కాని ఆరుద్ర నన్నూ అరసం మిత్రుల్ని తూలనాడటమే తప్ప సానుకూలంగా జవాబు చెప్పలేదు. ఈ సినీమాల రచయితలు తమ కుర్చీలు

దిగరు. ఎవరేనా అమర్చిపెడితే నాయకత్వం వహించేందుకు సిద్ధం. పల్లకీలు మోసి మోసి అలసిపోయాను. కనక మన అ ఆల చేత తిట్లు తినడానికి నేను సంసిద్ధమే గాని వారికి పల్లకీలు పట్టలేను. ఆ విషయం వారికి స్పష్టం చేయదలచాను.

పోతే మీరు ఈ అరసం సభ్యత్వం స్వీకరించడం స్వీకరించకపోవడం వేరే ప్రశ్న. నేనూ యింతవరకూ సభ్యుణ్ణి కాను. భవిష్యత్తులో స్వీకరించడానికి నాకభ్యంతరం లేదు. అరసం సభ్యత్వంతో నిమిత్తం లేని అభ్యుదయ రచయితలం మనం. ముఖ్యంగా మీరు. కనక సన్మానానికి మీ కన్న అర్హులు లేరు. నిస్సందేహంగా దయచేయండి. మీరాక కోసం నిరీక్షించే

సదా భవదీయ

సోమసుందర్

A Somasundar
POET

KALAKELI NIKETHAN
PITHAPURAM,
533 450. A. P.

[illegible]

VIZIANAGARAM
26-2-79
9.30

15
INDIA

Sri Chaganti Somayajulu
Lachirāju St. (?)
KASPA
Vizianagaram
531202 A.P.
पिन PIN

A. Somasundar
Poet

Kalaketi, February 79
Pithapuram
533450 A.P.

మిత్రులు శ్రీ చాసో గారికి,

మీకూ మీ కుటుంబానికీ ఆగత సిద్ధార్ధి సంవత్సరాది అభిముఖంగా నా హృదయపూర్వక శుభాకాంక్షలందచేస్తున్నాను.

ఈ నెల 28వ తేదీ రాత్రి 8–15 ని॥ లగాయతు 8–45 ని॥ల వరకూ విశాఖ ఆకాశవాణి కేంద్రం నుంచి నా సంగీతరూపకం – మదనోత్సవం – ప్రసారం కాగలదు. దయతో అవకాశం కలిగించుకొని తప్పక వినవలసిందని కోరుతున్నాను. మీ సదభిప్రాయం నాకెంతో సహకరించగలదని నా మనవి.

విజయవాడ, గుంటూరులలో మీరిచ్చిన ఉపన్యాస సారాంశం విశాలాంధ్రలో చదివి ఆనందించాను. ఆ.ప్ర. సాహిత్య ఎకాడమీ వారు పంపిన కతల పుస్తకమూ, చెక్కు ఈపాటికందాయని ఆశిస్తాను. జవాబు రాస్తే ఎంతో ఆనందిస్తాను. సదా భవదీయుడ్ని,

ఆవంత్స సోమసుందర్

విజయనగరం
24-4-82

చిన్నా

చాలా విచారకరమైన వార్త వచ్చింది. హనుమంతరావు మావయ్య చనిపోయాడు! 16వ తేదీ రాత్రి 8-30 కి అతని కూతురి వివాహం జరిగే ఉంటుంది. ఆ రాత్రి తెల్లవారుఝామునే 4-30 కి చచ్చిపోయాడట! పెళ్లి అయిందో లేదో ఉత్తరంలో లేదు. బహుశా అయిపోయే ఉండివుటుంది. అమ్మ పదిరోజుల ముందునుంచి అక్కడే ఉంది. నారాయణ పెళ్లినాటికి వెళ్లాడు (16 కి)

విశాఖ సాహితికి నీ ఫోటో నువ్వు పంపినట్టు 2న మీ పుస్తకం ఆవిష్కరణ ఉంటుందని రమణారావు చెప్పాడు. ఫోటో పంపమని నాకు ఉత్తరం రాశారట! నాకు అందలేదు! నా ప్రోగ్రాము గత 'దశాబ్దపు కథానిక' పై సదస్సులో ఉంటుంది. పాలగుమ్మి, మధురాంతకం వస్తున్నారు. వస్తున్నట్లు తెలియచేశారట. ఇంకెవరెవరో కథకులు ఉంటారు.

నిన్ను ఏ ప్రోగ్రాములో ఏ విషయం ఇచ్చారో తెలియదు. ఆడవాళ్లకి ప్రత్యేకం ఉంటుంది అని లోగడ చెప్పేరు. 1 నుంచి 4 వరకూ సభలు.

ఈవారం ఆంధ్రజ్యోతిలో నా పాత కథ "బూర్జువా కుక్క" అచ్చు అయింది. ఇక్కడ విశాఖలో విరసం ప్రజా సాహితి గ్రూపు కుర్రవాళ్లకి పెద్దలకీ బాగా నచ్చింది. 1945లో అది నేను రాయడం చాలా ఆశ్చర్యంగానే ఉంది.

మొన్న ఇక్కడ గజ్జల మల్లారెడ్డికి సన్మానం చేశారు. పురిపండా అధ్యక్షుడు. బంగోరె, చందు సుబ్బారావు, అత్తలూరి కూడా వచ్చారు.

నన్ను సభలో పురిపండా బాగా ప్రస్తుతించాడు. గజ్జల ఉదాహరించాడు. సన్మానశాలువా వెయ్యడం చంద్రశేఖరశర్మ గారు, సీతా వచ్చింది.

పై ఆంధ్రజ్యోతి పత్రికలో శ్రీశ్రీ రోణంకిపై చలసాని ఉత్తరానికి అసభ్యమైన జవాబు రాశాడు. నారాయణబాబుపై విరుచుకుపడ్డాడు. ఆరుద్రని దూషించాడు. దీనికి పురిపండా నా దగ్గర ఖండించాడు. రాయమన్నాడు. రోణంకీ

ఉత్తరం రాశాడు. జవాబు రాస్తానని నన్నూ రాయమనీ! శ్రీశ్రీ మంచి పనే చేశాడు. ఇంక నువ్వు రాయక తప్పదు. రాయి అని ఉత్తరం రాశాను.

ఈ పక్షం "వాణి" పత్రికలో (AIR Fortnightly) MVL గారి విజయవాడ AIR ప్రసంగం అచ్చు అయింది. చదువు దొరికితే.

1. నీ శలవలు ఎప్పుడో, నీ వేసవి కార్యక్రమం ఏమిటో నువ్వు రాయలేదు.

2. బాబీ బహుశ 25కి ఇక్కడికి వస్తాడు. లీల విజయవాడ

3. లేక కొత్తగూడెంలో వాళ్లమ్మ దగ్గర ఉండిపోతుంది. గర్భవతి కదా! శంకరం బహుశా 1వ తేదీకి విశాఖ సభలకి రావొచ్చు. పాపాయి మొన్న వచ్చి వెళ్లింది.

4. పావని పరిక్షలు బాగా రాసింది. దానికి శలవలు. అందుచేత ఎక్కువ అల్లరి చేస్తున్నాది. అమ్మలు ఉంది. క్షేమం.

చాసో

శ్రీ సోమయాజులూ,

టెక్కలి,
19.12.83.

నీ కార్డు చేరింది. భారతి జీవి[illegible]తాన్ని [illegible]చింది. బాధపడి చేయగలిగింది ఏమీ లేదు.

నీవు ఎప్పటికి వస్తానన్నావు. నేను విజయనగరం వచ్చినప్పుడం. వస్తే ఇప్పుడేరా. రెండు రాత్రుళ్లు ఉండి తిరిగి పోవచ్చు. ఆంధ్రప్రభ వారపత్రికలో నారాయణబాబు పై వ్యాసం గురించి, నవంబరు భారతిలో తెలుగుభాష, సాహిత్యంపై ఆంగ్లభాషా సాహిత్యాల ప్రభావం అన్న వ్యాసం చది

[illegible]

Very sincerely yours,
R.K. [illegible]

To
Chaganti Somayajulu,
Chinnapilli St.,
(Kaspa)
Vizianagaram – 2.

టెక్కలి
19–12–'83

సోమయాజులూ,

నీ కార్డు చేరింది. భారతి జీవితాన్ని చాలించింది. బాధపడి చేయగలిగిందేమీ లేదు.

నీవు యిక్కడికి వస్తానన్నావు. నేను విజయనగరం వచ్చినప్పుడు వస్తే ఇప్పుడే రా. రెండు రోజులుండి తిరిగిపోవచ్చు. ఆంధ్రవారపత్రికలో నారాయణ బాబుపై ప్రసంగం, నవంబరు భారతిలో "తెలుగుభాష", సాహిత్యంపై ఆంగ్ల భాషా సాహిత్యాల ప్రభావం" అన్న వ్యాసం చదివావనుకుంటాను.

మరి చెప్పవలసిందేదీ లేదు. వస్తేరా! మదనమోహనరావు వస్తాడేమో కనుక్కో.

Very Sincerely Yours,
R Appala swamy

[illegible] 10-6-83 [illegible]

[illegible] Record [illegible]

[illegible]

[illegible] M.S.P [illegible]

[illegible] PIN [illegible]

జ్వాలాముఖి
16-06-83
తిరుమల నగర్
అంబర్‌పేట్
హైదరాబాద్ - 500 013


సాహితీమూర్తులు శ్రీ చాసోగారికి,
వందనాలు


మరోవూరు అన్నవరం, ద్రాక్షారామం మీదుగా వెళ్లి Hyd. చేరాను. రాగానే ఆదోని వెళ్లి వచ్చాను. మీ ఆతిథ్యానికి ధన్యవాదాలు. మీ పావని మాటలు చెవుల్లో ప్రతిధ్వనిస్తున్నాయి. పక్కింటి మాస్టారు సాహిత్య జిజ్ఞాస తృప్తిగా వుంది. తులసి గారికి కృష్ణకుమారి గారికి నా వందనాలు. గొప్పకవిత, గొప్ప కంఠం పేరుతో నా కవితను Record చేయడం నాకే సిగ్గుగా వుంది. ఉపన్యాసాల తిరగడాలలో సాహిత్య కృషి మందగించింది. ఎలాగైనా తగ్గించుకొని రచనలు చేయాలని వుంది. మీ హిందీ కథలను మరాఠీ మిత్రులకి అందచేశాను. రాగానే తెలియచేస్తాను. “పంచ్‌ధారా” లో రావొచ్చు.

శ్రీశ్రీ పోయారని ఈనాటి దుర్వార్త ఎన్ని లోపాలున్నా అరాచకత్వంలోంచి మార్క్సిజం వైపు రావడం శ్రీశ్రీ విశేషం. దానికే నివాళి. ఒక తరాన్ని ప్రభావితం చేసిన ప్రతిభాశాలి. జనానికి దగ్గరగా వున్నప్పుడు శ్రీశ్రీ దృక్పథం గొప్పగా వుండేది. దూరంగా వున్నప్పుడు ఛండాలంగా వుండేది. ఉదా: యుగకర్త తర్జనభర్జన.

MSP ద్వారా (చైతన్యసమాఖ్య) శ్రీశ్రీ సంస్మరణ సభ జరిగేట్లు చూడండి. వారికీ రాశాను. అభ్యుదయ భావాల ప్రచారం కావాలి.

జ్వాలాముఖి




UNTOUCHABILITY IS A CRIME
AGAINST GOD AND MAN

విజయనగరం-2
15-8-87

ప్రియమైన లక్ష్మీనారాయణగార్కి

మీరు విశేషాభిమానంతో రాసిన ఉత్తరం. పుస్తకాలు చేరాయి. శ్రీనివాసరావుగారి స్మృతిరేఖలు మళ్లా పంపేరు. అనవసరంగానైనా! అయినా భద్రపరుచుకుంటాను.

శ్రీ కొండేపూడి సాహితీ సత్కారం సగర్వంగా స్వీకరిస్తాను. Sept 5కి వస్తాను. సెప్టెంబరు 4వ తారీఖుని ఈస్టుకోస్టులో వస్తాను. వ్యాసం తప్పక రాసి పట్టుకు వస్తాను. "అభ్యుదయ సాహిత్యం" అనే వ్యాసం రాస్తాను. ప్రసంగ వ్యాసం.

ఫోటోలు తీయించి పంపుతాను కాని నా జీవిత విశేషాలు ఇంకెవరైనా రాస్తే బాగుంటుంది. ఈ వూళ్లో యువకుల నుంచి ఎవరిచేతనైనా రాయించి పంపుతాను.

మీ కార్యనిర్వహణకు, కార్యక్రమాలకు నా అభినందనలు.

డాక్టరు రాజారాం గారికి, వారి కుటుంబానికి మీకూ, మీ కుటుంబానికి నా శుభాకాంక్షలు. ఇవాళ ఆగస్టు 15

మిత్రుడు
చాగంటి సోమయాజులు

విజయనగరం–2
29–8–87

లక్ష్మీనారాయణగార్కి

మీ ఉత్తరం, పత్రికలకోసం పంపిన వ్యాసం చేరాయి.

ఇక్కడ స్థానికంగా Indian Express ఆంధ్రపత్రికలలో మీరు నాకు సన్మానం చేస్తున్న వార్త ప్రచురించారు. నేను చూడలేదు. మిత్రులు చెప్పేరు. ఇంక ఈనాడు, ఆంధ్రభూమికి పంపమని చెపతాను.

ఆకాశవాణి వారు నాలుగు రోజుల క్రితం మధ్యాహ్నం స్థానిక వార్తల్లో ఈ విషయం చెప్పేరుట. అది నేను వినలేదు. మిత్రులు చెప్పేరు.

రామసూరి వ్యాసం వ్యాసంగా ప్రచురణకు బాగుంటే అక్కడ ఏదైనా పత్రికకు (దిన లేక వార) "రచన–రామసూరి" అని ఇయ్యండి. మీరు కోరిన ప్రకారం ఫోటోలు పంపుతున్నాను. సోమవారం 31వ తేదీని అందవచ్చు. 5వ తేదీలోపున పత్రికలకు పంపవచ్చు.

నేను 4వ తేదీ ఉదయం ఇక్కడ – అనగా వాల్తేరులో సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరి వస్తాను. East Coast లో కాదు. సింహాద్రి ఎక్స్‌ప్రెస్ గుంటూరు రెండు మూడు గంటలకు మధ్యాహ్నం చేరుతుంది అనుకుంటాను.

మీకు 9 ఫోటోలు పంపుతున్నాను. అసలు పత్రికల వారి వద్ద నా ఫోటోలు ఉన్నాయి. వారిని ఫోటో వెయ్యమన్నా, లేక వారికి వెయ్యాలని తోచినా వెయ్యగలరు.

రాజారాం గారికీ, మీకూ శుభాకాంక్షలతో

మిత్రుడు
చాసో

17/98 [illegible]
Vizag.

Dear [illegible].

[illegible]

నెలకి 120 రూ.. నాకు వస్తుం
ఏడాదికి సం॥ 1440 రూ॥ వస్తుం
[illegible]
[illegible]
[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]
[illegible]

[illegible]

17/98 Godey vari St.,Vizag

Dear చాసోజీ

అవును నిజమే. మద్రాసు నుంచి రాగానే ఉత్తరం రాస్తానన్నా. గానీ బద్ధకం బలిసి గుణుపురం జంగాలు తల్లి కిల్లు కట్టినట్టు రాయవలసిన వాళ్ళకెవరికీ ఉత్తరం ముక్కలు రాయలేదు. "అరణ్యవాసి" అనేది ఒక పక్షపత్రిక. సువర్ణకుమార్ అనే ఆసామి ఒకాయన ఏజెన్సీ ప్రజలకోసం ఇది పైకి తెద్దామని సంకల్పించుకొన్నాడు.

"విజయ" పత్రికవాళ్లు మీద్వారా పంపించిన కబురు నాకు నవ్వు తెప్పిస్తున్నాది. ఈ రోజుల్లో 50 రూపాయల నెల జీతానికి జర్నలిస్టు అన్నవాడు దొరుకుతాడనుకోడం అజ్ఞానం. వాళ్లకి ఆరుద్రే కావలసివస్తే నెలకి 120 రూ॥ చొ॥ ఓ పన్నెండు నెల్ల జీతం 1440 రూ॥ బ్యాంకులో వేసి ప్యాసుబుక్ నాకిస్తే వచ్చి పనిచేస్తా. అదేనా ఎడిటరుగా.

ఆరుద్ర

జవాబు రాయండి
వివరాలు రాస్తా
వైజాగ్ రండి
విజైనగరం పండగ పోయేక రానా?
ఆరుద్ర

(తేదీ లేదు. తెలియదు)

ఉత్తరాలలో ప్రస్తావనకు వచ్చిన కొందరి వివరాలు - ఇతరాలు



1. **అనిసెట్టి సుబ్బారావు (1922–1979)**
   అభ్యుదయకవి. నరసరావుపేటలో నవ్యకళా పరిషత్తు కార్యదర్శిగా కొంతకాలం పనిచేసారు. 'అగ్నివీణ, బిచ్చగాళ్ళ పదాలు' కవితా సంపుటాలు, నాటకాలు రాసారు. చలన చిత్రాలకు మాటలు, పాటలు రాసారు. అనువాద చిత్రాలకూ రచనలు చేసారు.

2. **అబ్బాస్ – ఖ్వాజా అహ్మద్ అబ్బాస్** (1914–1987)
   కె.ఎ. అబ్బాస్ పేరుతో ప్రసిద్ధుడు. ఇండియన్ ఫిల్ము డైరక్టరు, నవలా రచయిత. ఇంగ్లీషు, ఉర్దూ, హిందీ భాషల్లో జర్నలిస్టు, కథకుడు. బ్లిట్జ్ చివరిపేజీ రచన జనప్రియమైనది. ఈయన రచనలు రష్యన్, ఇటాలియన్, ఫ్రెంచి అరబిక్ భాషల్లోకి అనువదించబడ్డాయి. విప్లవకవి నారాయణ బాబుకు మిత్రుడు. 'ఇన్‌క్విలాబ్' నవల ఇండియన్ రివల్యూషన్ మీద మొట్టమొదట రాసిన నవల. ఆవారా, మేరా నామ్ జోకర్, సాత్ హిందుస్థానీ ఫిల్ముల రచయిత. ఇండియన్ పీపుల్స్ థియేటర్ కోసం 'ధరిత్రి కే లాల్' రచించాడు.

3. **అబ్బూరి రామకృష్ణారావు (1896–1979)**
   భావకవి, విద్యావేత్త, నాటకకర్త, రాజకీయవేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు. 1926–1959 వరకు బెజవాడ, విశాఖపట్టణాల్లో ఆంధ్రాయూనివర్శిటీ గ్రంథాలయ అధికారిగా పనిచేశారు. 'నటాలి' అనే నాటక సంస్థను స్థాపించారు. ఆంగ్లం, బెంగాలీ, హిందీల నుండి నాటకాలు అనువాదం చేశారు. బెర్నార్డ్‌షా, చెహోవ్ ఇబ్సెన్, రవీంద్రుల నాటకాలు ముఖ్యమైనవి. ఈయనకు 1974లో ఆంధ్రా యూనివర్శిటీ 'కళాప్రపూర్ణ'ని యిచ్చింది. రచనలు – జలాంజలి, ఊహాగానము, నదీసుందరి, మంగళసూత్రము మొదలైనవి.

4. **అమ్మాజీ** (1932 – 1964)
   చాసో పెద్ద కూతురు. గ్రాడ్యుయేట్. విజయనగరంలో మహిళా సంగీత సభను స్థాపించి కార్యదర్శిగా ద్వారం మంగతాయారు, మండా మాణిక్యం గార్లతో కార్యక్రమాలు నిర్వహించారు.

5. ఆ.న.మాస్టారు (అయలసోమయాజుల నరసింహశర్మ):(1912–1998)

కావ్యకంఠ వాశిష్ట గణపతి మహా మునీంద్రుల తమ్ములు బ్రహ్మశ్రీ శివరామశాస్త్రి గారి పుత్రుడు. ఉభయ భాషాప్రవీణులు. విజయనగరం మహారాజా వారి కాలేజ్ హైస్కూలులో తెలుగు పండితులుగానూ, ప్రొద్దుటూరు ఓరియంటల్ మళయాళ స్వామి కాలేజీలో ఓరియంటల్ లెక్చరర్‌గా పనిచేశారు. చాసోకు సన్నిహిత మిత్రులు. అభ్యుదయ రచయితల సంఘ సభ్యులై అరసం సభలలో చురుకుగా పాల్గొన్నారు. సాహిత్య పాఠశాలలో సాహిత్య పాఠాలు బోధించారు. గ్రామీణ జీవితం నుండి దోపిడీకి గురి అవుతున్న వ్యక్తుల పాత్రలతో కథలు రచించారు. సాహిత్య విమర్శనావ్యాసాలలో కన్యాశుల్కం బీభత్స ప్రధానం ముఖ్యమైనది.

6. అవసరాల సూర్యారావు (1923–1964)

కథకుడు, నాటికా రచయిత, సాహితీవేత్త.

మహాకవి గురజాడ డైరీలు, లేఖలు, మాటామంతీ, కథలు మొదలైన రచనలకు సంపాదకుడు. గురజాడ కథను తెలుగులో 'సంస్కర్త హృదయం' గా అనువదించారు. ఈయన రచనలు– నల్లబూట్లు నాటిక, అవసరాల కథలు, ఆకాశదీపాలు, పంజరం (నాటిక), కూలీ (అనువాదం), గాలి మేడలు, ఆడబోతున్న నాటకం. పంజరం నాటికకు ఆంధ్ర నాటక కళాపరిషత్తు పురస్కారం వచ్చింది. 'కళలలో వాస్తవికత' వంటి వ్యాసాలు, గేయరచనలు కూడా చేసారు.

7. అంట్యాకుల పైడిరాజు (1919–1998)

ప్రఖ్యాత చిత్రకారుడు. మద్రాస్ స్కూల్ ఆఫ్ ఆర్ట్స్‌లో దేవీప్రసాద్ రాయ్ చౌదరి దగ్గర చిత్రకళను అభ్యసించారు. విజయనగరం రాతిమేడలో చిత్రకళాశాలను (స్కూల్ ఆఫ్ ఆర్ట్స్) 1941లో స్థాపించారు. ఈయన చాసోకు మిత్రులు. చిత్రకళాశాల స్థాపనలో చాసో చేయి ఉంది. వీరి స్టూడియో చాసో, నారాయణబాబు, రోణంకి అప్పలస్వామి తదితర విజయనగర మేధావులకు, రచయితలకు సాహిత్యం, చిత్రకళ, సంగీతం ఇత్యాది కళల గురించిన చర్చలకు కేంద్రంగా ఉండేది. ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడెమి సభ్యులుగా, ఉపాధ్యక్షులుగా సేవలు అందించారు. ఈయన చిత్రాలు రష్యా, అమెరికా, పోలెండ్, లండన్, సింగపూర్ తదితర దేశాల గ్యాలరీలలో సందర్శనార్థం చోటుచేసుకున్నాయి. కాంస్య విగ్రహాలు చేయడంలో సిద్ధహస్తులు. గురజాడ అప్పారావుగారి కాంస్య విగ్రహం

సుప్రసిద్ధం. రచయితగా ఒక కావ్య సంపుటిని వెలువరించారు.

8. **ఆరుద్ర** (1925–1998)

అసలుపేరు భాగవతుల శంకరశాస్త్రి. బహుముఖ ప్రజ్ఞాశాలి. జనప్రియకవి, పరిశోధకుడు, సినీగేయ రచయిత, డిటెక్టివ్ నవలా రచయిత, కథకుడు, పద్య రచయిత, పండితుడు, విమర్శకుడు, చదరంగం ఆటలో ఆరితేరినవాడు, ఇంద్రజాలికుడు, డబ్బింగు గీత రచయిత, సాహిత్య చరిత్రకారుడు. చాసో, రోణంకి అప్పలస్వామి, నారాయణబాబుల ఆత్మీయతను పొంది మార్క్సిస్టుగా మారాడు. శ్రీశ్రీ, రోణంకి, చాసోల ప్రభావం ఆయన మీద వుంది. రచనలు – త్వమేవాహమ్, సినీవాలీ, పైలాపచ్చీసు, కూనలమ్మ పదాలు, ఇంటింటి పజ్యాలు, సమగ్రాంధ్ర సాహిత్య చరిత్ర, ఆరుద్ర కథలు, నాట్యశాస్త్రం మొదలైనవి.

ఆంధ్ర, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయాలు కళాప్రపూర్ణ బిరుదుని ఇచ్చాయి.

9. **ఆవంత్స సోమసుందర్ (1924–1916)**

ఆవంత్స సోమసుందర్. అభ్యుదయకవి, విమర్శకుడు. 'వజ్రాయుధం' ఆయన ప్రసిద్ధకావ్యం. 'ఖబడ్దార్ ఖబడ్దార్ నైజాం పాదుషాహే' అనే గేయం 'ఒక వీరుడు మరణిస్తే వేలమంది ప్రభవింతురు' అనే చరణం బాగా ప్రసిద్ధి పొందాయి. పుంఖానుపుంఖంగా సృజనాత్మక రచనలు, కవిత్వ విశ్లేషణ, కవుల పరిచయాలు చేశారు. శతాధిక సాహిత్య గ్రంథాలు వెలువరించారు. చాసోకు సన్నిహితులు. కళాకేళి పత్రిక నడిపారు. పుస్తకాలు : అనలకిరీటం, వెన్నెల్లో కోనసీమ, సోమసుందర్ కథలు, క్రిష్ణశాస్త్రి కవితాత్మ, అమృతవర్షిణి, రుధిరజ్యోతిర్దర్శనం, శేషేంద్రజాలం, గురజాడ మొదలైనవి.

10. **కపిల కాశీపతి (1908–1973)**

పశ్చిమ గోదావరి జిల్లా తణుకులో జన్మించారు.

పాత్రికేయుడు, రచయిత, ప్రజామిత్ర, ఆంధ్రజనత, మెయిల్ పత్రికలలో పనిచేసారు. సమాచార ప్రచారశాఖల్లో చాలాకాలం తన సేవలు అందించారు. ఈయన రచనల–తెలుగువెలుగులు, పడవలో పాపతల్లి, నమస్కారం, బ్రహ్మానందరెడ్డి జీవితచరిత్ర మొదలైనవి.

11. **కిళాంబి రంగాచార్యులు (1895– ?)**

గణితశాస్త్ర అధ్యాపకుడు పండితుడు, బ్రహాండరంజని అనే పత్రిక స్థాపించి

విద్యా విజ్ఞానాభివృద్ధికి కృషి చేసారు. "పురాతన సాంఘిక పరిస్థితులు" అనే పుస్తకం రాశారు. బౌద్ధ జాతక కథలను పాళీ భాష నుంచి అనువదించాడు.

12. కొడవటిగంటి కుటుంబరావు (1909–1980)

మార్క్సిస్టు మేధావి. అన్ని రకాల వచన ప్రక్రియలని అలవోకగా నిర్వహించినవాడు. కథలు, నవలలు, వ్యాసాలు, గల్పికలు మొదలైనవి వందలాదిగా రచించారు. అరసంలో ప్రధాన బాధ్యతలు వహించారు. చాలాకాలం చందమామకు సంపాదకుడు. విరసం వ్యవస్థాపక సభ్యుడు. చదువు నవల ప్రసిద్ధమైనది. రచనలు – చదువు, కురూపి, పంచకళ్యాణి, కులం లేని పిల్ల, మారుపేర్లు, శాంతాదేవి డైరీ మొదలైనవి. రాశిలో గణనీయమైన సృజన చేసినవారు.

13. కొండేపూడి శ్రీనివాసరావు (1924–1985)

అభ్యుదయ రచయిత. అరసం గుంటూరు జిల్లా శాఖ అధ్యక్షుడు. 1974 లో "సృష్టిలో తీయనది స్నేహమేనోయ్" రచనకు సోవియట్ లాండ్ నెహ్రూ అవార్డు అందుకున్నారు. 1986 నుంచి వారి స్మారకార్థం అరసం గుంటూరు జిల్లా శాఖ సాహిత్య సత్కార కార్యక్రమాలను నిర్వహిస్తోంది. 1987 లో చాసో, 2004 లో తులసి ఈ సత్కారాన్ని అందుకున్నారు.

14. గోరాశాస్త్రి (1918–82)

పూర్తి పేరు గోవిందుని రామశాస్త్రి. పత్రికా రచయితగా ప్రసిద్ధులు. 'తెలుగు స్వతంత్ర' పత్రికకు సంపాదకులుగా పనిచేశారు. అనేక రేడియో నాటికలు రచించారు. వాటిలో ఆనందనిలయం, ఆశ ఖరీదు అణా నాటికలు ఎక్కువ పేరు పొందాయి.

15. చక్రపాణి (1903–75)

అసలు పేరు ఆచారి వెంకట సుబ్బారావు.

యువ మాసపత్రికను పెట్టి సాహిత్య సేవ చేశారు. బెంగాలీ నేర్చుకొని శరత్‌చంద్ర చటర్జీ నవలలను తెలుగులోకి సమర్థవంతంగా అనువదించారు. శరత్ అనువాదాలు సుప్రసిద్ధమై శరత్ తెలుగు రచయితే అనేవిధంగా ప్రజాదరణ పొందాయి. నాగిరెడ్డి గారితో కలిసి తెలుగు సినిమా చరిత్రలో సువర్ణ అధ్యాయానికి కారకులయ్యారు. సినిమాలకి సంభాషణలు రచించారు.

16. చాగంటి కృష్ణకుమారి (1947 –)

చాసో మూడవ కూతురు. రసాయన శాస్త్రంలో డాక్టరేట్ పుచ్చుకున్నారు. ప్రముఖ రచయిత్రి, ఉపన్యాసకురాలు, పరిశోధకురాలు, అనువాదకురాలు, పాపులర్ సైన్స్ రచనలు చేసే బహు కొద్దిమంది రచయితలలో ప్రముఖురాలు. క్లిష్టమైన వైజ్ఞానిక విషయాలను ఆసక్తిదాయకంగా, సుబోధకంగాను, సరళంగాను తనదైన కథాకథన శైలిలో చెప్పగలగడం ఈమె విశిష్టత.

17. చిన్నాజీ (1937 –)

చాసో రెండవ కూతురు చాగంటి తులసి. కథా రచయితగా, అనువాదకురాలుగా ప్రసిద్ధులు. చాసో స్ఫూర్తి సాహిత్య ట్రస్టు వ్యవస్థాపకురాలు. చాసో సాహితీవేదికను విజయనగరం గురజాడ స్మారక గ్రంథాలయం మేడ మీద ఎ.సి.హాలుగా కట్టించడంలో ఆర్థికసాయంతోపాటు విశేష కృషి చేశారు. ఈమె రచనల్లో ప్రముఖమైనవి – తులసి కథలు, యాత్ర, సాహితీ తులసి, సచ్చిరావుత్‌రాయ్ కథలు, ఓల్గా నుంచి గంగకు, మహాదేవి గీతాలు, రాగమాలిక మొదలైనవి. చాసో స్ఫూర్తిని ప్రసరింపచేస్తూ ప్రతి సంవత్సరం ప్రగతిశీల రచయితలను ప్రోత్సహిస్తున్నారు.

18. జరుక్ శాస్త్రి (1914–1968)

పూర్తి పేరు జలసూత్రం రుక్మిణీనాథశాస్త్రి. సంస్కృతం తెలుగు భాషా సాహిత్యాల్లో దిట్ట. ఆత్మీయులు ఈయనని ‘రుక్కాయి’ అని పిలిచేవారు. ప్రముఖ కవుల ప్రసిద్ధ గేయాలకు పేరడీలు రాసి పేరడీ సూరీడుగా ప్రఖ్యాతులయ్యారు. ఈయన రచనలు – శరత్‌పూర్ణిమ కథల సంపుటి, తనలో తాను వ్యాససంపుటి, జరుక్ శాస్త్రి పేరడీలు.

19. జి.ఎస్.భార్గవ (1925–2009)

విజయనగరంలో జన్మించారు. మహారాజా కాలేజీలో చదువుకున్నారు. ఆరుద్ర సహాధ్యాయి, చాసోకు మిత్రులు. విద్యార్థిగా ఆల్ ఇండియా స్టూడెంటు ఫెడరేషన్‌లో ఉంటూ క్విట్ ఇండియా ఉద్యమంలో క్రియాశీలంగా పాల్గొన్నారు. జర్నలిస్టుగా ప్రసిద్ధులు. బొంబాయి ఫోరమ్‌లోను, టైమ్స్ ఆఫ్ ఇండియా సబ్ ఎడిటర్‌గా, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ రెసిడెంట్ ఎడిటర్‌గా, హిందుస్థాన్ టైమ్స్ కరస్పాండెంట్‌గా పనిచేశారు. అశోక్‌మెహతా ప్రభావంతో సోషలిస్టుగా అయ్యారు. రచనలు : After Nehru Who ?, Their Finest Hour (War Heroes మీద పుస్తకం) కమ్యూనిస్టు మూవ్‌మెంట్ ఇన్ ఇండియా, ది బేటిల్ ఆఫ్ నీఫా, Leaders

of the Left మొదలైనవి. పాకిస్థాను, బర్మా, రష్యా, యు.ఎస్.ఎ.లో పనిచేశారు.

20. జ్వాలాముఖి (1938–2008)

అసలు పేరు ఆకారం వీరవెల్లి రాఘవాచార్యులు. దిగంబర కవి, మహావక్త, కథకుడు, మార్క్సిస్టు ఉద్యమకారుడు, ప్రజాస్వామ్య హక్కుల క్రీయాశీల కార్యకర్త, అనువాదకుడు, వ్యాసకర్త. విశాల సాహిత్య సత్కారం అరసంవేదిక మీద తెనాలిలో అందుకున్నారు. రచనలు – ఓటమి తిరుగుబాటు, కవితాజ్వాల, కథాజ్వాల, వ్యాసజ్వాల, భస్మసింహాసనం–దీర్ఘ కవిత, వేలాడిన మందారం–నవల, హిందీ నుండి తెలుగు అనువాదాలు. రాంగేయ రాఘవ జీవితం, దేశదిమ్మరి ప్రవక్త–శరత్‌బాబు.

21. తల్లావజ్ఝల శివశంకరస్వామి (1892–1977)

కవి, పత్రికా సంపాదకుడు, అనువాదకుడు, గేయనాటికా రచయిత, భావకవులకు ప్రోత్సాహమిచ్చిన సాహితీవేత్త. సాహితీసమితి, నవ్యసాహిత్య పరిషత్తు, కవిత్రయ సమాజం, అఖిలాంధ్ర పరిషత్తులను స్థాపించాడు. శివశంకర స్వామిగా కాషాయంబరాలతో ప్రసిద్ధుడు. రచనలు : సంస్కృత వ్యాకరణ దర్శనచరిత్ర, హృదయేశ్వరి, వకుళమాల, కావ్యావళి, రత్నాకరము, జాతక కథలు, మురారి కథలు, నీలకంఠం కథలు మొదలైనవి.

22. తుమ్మల వెంకట్రామయ్య (1914–1987)

గుంటూరుజిల్లా కొల్లూరులో జన్మించారు. అరసం నిర్మాత. "ఎగరాలి ఎగరాలి మన ఎఱ్ఱజెండా" అనే తొలి ఎఱ్ఱజెండా గేయం ఈయన రాసినదే. ప్రగతిశీల, అభ్యుదయ పత్రికలు ప్రజాశక్తి, విశాలాంధ్రల సంపాదక వర్గంలో ఉండి అభ్యుదయ భావాలను ప్రసరింపచేశారు. ఉదయిని, అభ్యుదయ పత్రికలకు సంపాదకునిగా పనిచేశారు. ఈయన ప్రముఖ రచనలు – భారత కార్మికోద్యమ చరిత్ర, ముప్లా తిరుగుబాటు. అనువాద రచనలు – రచయిత–శిల్పము, కార్ల్‌మార్క్స్ జీవితచరిత్ర.

23. దేవులపల్లి కృష్ణశాస్త్రి (1897–1980)

భావ కవిత్వపు ప్రయోక్త, ప్రచారకుడు. నిరాకారుణ్ణి భజించిన భక్తకవి. జాతి మతాల సమైక్యతను చాటిన లౌకికవాది. కొన్ని దశాబ్దాలపాటు తెలుగు కవిత్వం వడినీ, కవుల నడవడినీ ప్రభావితం చేసిన కవి. కళాప్రపూర్ణ, పద్మభూషణ్ బిరుదులు పొందారు. కృష్ణపక్షం, ప్రవాసం,

ఊర్వశి మొదలైన కావ్యసంపుటులు వెలువరించారు. అభ్యుదయ కవిత్వాన్నీ అందుకుని అరసం వార్షికోత్సవాలలో ఒకదానికి అధ్యక్షత వహించారు. ఎన్నో రేడియో నాటకాలు రాశారు. రేడియో ప్రసంగాలు చేశారు. సినిమారంగంలో తనదైన ముద్రతో పాటలు రచించారు.

24. దేశిరాజు కృష్ణశర్మ (1912 - ?)

గుంటూరుజిల్లా చేబ్రోలులో జన్మించారు. నివాసం గుంటూరు. భావకవి, విమర్శకుడు. సాహితీ సమితి సభ్యుడు. అతినవ్యమార్గంలోనూ రచన చేశాడు. అరసం తరపున చిలకమర్తి లక్ష్మీనరసింహంగారికి గుంటూరులో సన్మానపత్రంతో సత్కరించాడు. కొన్ని రచనలలో అధివాస్తవికత కూడా ఉంటుంది. నరసారావుపేటలో నవ్యకళా పరిషత్తు స్థాపించాడు. రచనలు – శిఖరదీపం, నీడలు, అరవిందదర్శనం, భవిష్యత్తు, బీభత్సమార్గం.

25. నజ్రుల్ఇస్లాం (1899 - 1976)

ప్రసిద్ధ బెంగాలీ కవి. సంగీతకారుడు, విప్లవకారుడు. ఆయనకి బిద్రోహికవి (తిరుగుబాటు కవి) అని కూడా పేరు ఉంది. ఫాసిజాన్ని, అణచివేతని ఖండిస్తూ కవిత్వం రాశాడు. జర్నలిస్టుగా పనిచేశాడు. ఆయన విప్లవ కవిత్వం రచనలవల్ల చాలాసార్లు బ్రిటిషు ప్రభుత్వం జైల్లో పెట్టింది. కథలు, నవలలు, వ్యాసాలు రచించినప్పటికీ కవిగానే ప్రఖ్యాతి పొందాడు. బెంగాలీలో బెంగాలీ గజల్స్ అనే కొత్త ఛందస్సులో కవితలు అల్లాడు. తాను రచించిన సుమారు 4000 పాటలు వరసలు కూర్చాడు. రచనలు– బిద్రోహి, భంగొరొ గాన్, ధూమకేతులోని కవితలు, రాజబందీర్ జబాన్ బందీ. ఈయనకు చివరిదశలో గొంతు మూగబోయింది. మతిస్థిమితం పోయింది. ఆయన బంగ్లాదేశపు జాతీయ కవి.

26. డా. పరచూరి రాజారాం (1940 - 2001)

వృత్తిపరంగా వైద్యుడు. అరసం గుంటూరు జిల్లా శాఖ అధ్యక్షులుగా, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించారు. అనేక నవలలు, కథలు, పాపులర్ సైన్సు గ్రంథాలు రచించారు. అనువాదకుడు. లెనిన్ సాహిత్య వివేచన విమర్శ గ్రంథానికి సోవియట్ లాండ్ నెహ్రూ అవార్డుతో పాటు అనేక సాహిత్య పురస్కారాలను అందుకున్నాడు. వీరి స్మారకార్థం 2003 నుండి అరసం గుంటూరు జిల్లా శాఖ గుంటూరులో సాహితీ సత్కార కార్యక్రమాలు నిర్వహిస్తోంది.

27. పక్కింటి మాస్టారు (శ్రీపతి పండితారాధ్యుల పార్వతీశం) (1946-)

పండితులు, విమర్శకులు. చాసో ఇంట్లో ఒక భాగంలో ఉండేవారు.

సాహిత్య చర్చలు చేసేవారు. ప్రస్తుతం హైదరాబాదులో ఉన్నారు. ఆకాశవాణి హైదరాబాదులో అనేక ప్రసంగాలు ప్రసారితమవుతున్నాయి.

28. పావని (1975 –)

చాసో మనవరాలు. కృష్ణకుమారి కూతురు. ఇంజనీరు ప్రస్థుతం చికాగోలో ఉంటున్నారు.

29. పిలకా గణపతి శాస్త్రి (1911–83)

విద్వత్కవి, రచయిత, పాత్రికేయుడు, విమర్శకుడు, అనువాదకుడు. ప్రాచీన గాన లహరి, విశాల నేత్రాలు, మహాభారతం ఆయన ప్రసిద్ధ రచనలు.

30. పురాణం సుబ్రహ్మణ్యశర్మ (1929–1996)

కథకుడు, సంపాదకుడు. ఆంధ్రజ్యోతి వారపత్రికకు రెండుదశాబ్దాలు సంపాదకుడుగా వ్యవహరించాడు. ఉదయం వారపత్రికకు కూడా. 'ఇల్లాలి ముచ్చట్లు' పురాణం సీత పేరుతో వచ్చాయి. 'నీలి' కథ న్యూయార్క్ హెరాల్డ్ ట్రిబ్యూన్ వారు నిర్వహించిన ప్రపంచ కథానికల పోటీల్లో భారతదేశ స్థాయిలో బహుమతి పొందింది. ఉత్తమ కథారచయితగా ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్నారు. నీలి, చప్రాసి, శివాన్విత, బృందావనం, కలకానిది మొదలైనవి సంపుటాలుగా వచ్చాయి.

31. పురిపండా అప్పలస్వామి (1904–82)

జన్మస్థలం సాలూరు. ఒడియా, హిందీ, బెంగాలీ భాషలలో ప్రావీణ్యం ఉన్నవారు. జాతీయ వారపత్రిక స్వశక్తి సంపాదకులు. ఆంధ్రపత్రిక విలేఖరి, సత్యవాణి పత్రిక సంపాదకులుగా పనిచేశారు. హరిజనోద్యమంలోను ఖాదీ ప్రచారంలో పాల్గొన్నారు. అఖిల భారత ఖాదీ భండార్‌కు మేనేజరుగా ఉన్నారు. గ్రంథాలయోద్యమంలోనూ ఆయన కృషి గణనీయమైనది. 1926లో విశాఖపట్నంలో శ్రీశ్రీ, వడ్డాది కవి గారితో కలసి కవితా సమితి స్థాపించారు. వాడుక భాషా ఉద్యమంలో ఆయన గిడుగుకు వారసులు. రచనలు : సౌదామిని, ఒరియా పాటలు, ఛౌమాణొ ఆఠొ గుంఠొ, మట్టిమనుషులు, పులిపంజా, వ్యావహారిక భాషలో రచించిన రామాయణ, భారత, భాగవతాలు మొదలైనవి. 1973లో ఆంధ్రవిశ్వకళాపరిషత్తు కళాప్రపూర్ణ బిరుదును యిచ్చింది.

32. పెనుగొండ లక్ష్మీనారాయణ (1954–)

అరసం గుంటూరు జిల్లా కార్యదర్శిగా, జాతీయ కార్యదర్శిగా 1974 నుండి అరసం నిర్మాణంలో కృషి చేస్తున్న సాహితీవేత్త, రచయిత, కార్యకర్త.

పులుపుల వెంకట శివయ్య, కొండేపూడి శ్రీనివాసరావు, పరచూరి రాజారాం స్మారక సాహిత్య పురస్కారాల నిర్వాహకుడు. చాసోకు సన్నిహితుడు. అరసం గుంటూరు శాఖ నుండి అభ్యుదయ రచయితల రచనలు పుస్తక రూపంలో అందించాడు. కొన్ని పుస్తకాలుకు సంపాదకుడు.

33. ఎన్.ఎస్.ప్రకాశరావు (1947–1973)

నూతి సూర్యప్రకాశరావు ఎ.యు.లో కెమికల్ ఇంజనీరింగ్ పరిశోధక విద్యార్థి. పరిశోధనా ఫలితాన్ని పరిశీలిస్తుండగా ప్రమాదవశాత్తు మరణించాడు. కథకుడు, వ్యాసరచయిత, విశాఖ రచయితల సంఘపు క్రియాశీల సభ్యుడు. రాక్షసబొగ్గు, సోల్‌మెండర్ మొదలైన కథలు ప్రశంసలు పొందాయి.

34. భమిడిపాటి కామేశ్వరరావు (1897–1958)

హాస్యనాటక రచయిత. మోలియేర్ ప్రభావంతో నాటకాలు రచించారు. మోలియేర్ నాటకాల్ని తెలుగులోకి అనుసృజన చేశారు. రాజమండ్రిలో జయపూర్ మహరాజా శ్రీ విక్రమదేవవర్మ వీరికి హాస్యబ్రహ్మ అన్న బిరుదు ప్రదానం చేశారు. రచనలు – కచటతపలు, పెళ్లి ట్రైనింగు బాగుబాగు, వద్దంటే పెళ్లి మొదలైన నాటికలు, కాలక్షేపం, గుసగుసపెళ్లి వంటి కథలు, ఆంధ్ర నాటక పద్యవచనాలు వంటి గ్రంథాలు. తెలుగులో హాస్యరచనకు మార్గదర్శి.

35. బొల్లిముంత శివరామకృష్ణ (1920–2005)

అరసం ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. నగారా, ప్రతిభ, ప్రగతి వారపత్రికలకు సంపాదకులుగా సేవలందించారు. నలభైకి పైగా చలనచిత్రాల సంభాషణ రచయిత. వాటిలో ముఖ్యమైనవి మనుషులు మారాలి, ప్రజానాయకుడు, శారద, నిమజ్జనం. నవలా సాహిత్య చరిత్రలో తెలంగాణా ప్రజాపోరాటంపై రాసిన మృత్యుంజయులు నవల ప్రసిద్ధి పొందింది. నాటకాలు, నాటికలు, గేయాలు రచించారు. బొల్లిముంత కథలు, అంతరాత్మ అంత్యక్రియలు, సూక్ష్మం మోక్ష్మం కథా సంపుటాలు. కొండేపూడి శ్రీనివాసరావు సాహితీ సత్కారాన్ని పొందారు.

36. మద్దిపట్ల సూరి (1920–71)

బెంగాలీ నుంచి నేరుగా అనేక రచనలు తెలుగులోకి అనువదించాడు. అందులో ముఖ్యమైనవి. రవీంద్రుని కథావళి. తెలుగులో 70కి పైగా సినిమాలకు సంభాషణలు రాసాడు. బిభూత భూషణ్ బందోపాధ్యాయ

'పథేర్ పాంచాలి' ని తెలుగు చేసింది ఈయనే.

37. మల్లాది రామకృష్ణశాస్త్రి (1905-65)

బహుభాషాపండితుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి, శతాధిక కథానికా రచయిత, నవలా రచయిత, తెలుగు చలన చిత్రకథా రచయిత, మాటల రచయిత. రచనలు – అల్లోనేరేడు, కామునిపున్నమి, చెంగల్వ, చిత్రశాల, దోదమ్మి పదకేళిక, మణిదీపాలు, మత్తకోకిల, మునిగోరింట, రంగవల్లి, రవిచంద్రిక, స్వరమేళ. కృష్ణాతీరం నవల ప్రసిద్ధమైనది.

38. మా గోఖలే (1917-1981)

పూర్తిపేరు మాధవపెద్ది గోపాలకృష్ణ గోఖలే.

కథకుడు, చిత్రకారుడు, కళాదర్శకుడు. అరసం కార్యకర్త. గుంటూరుజిల్లా మాండలిక భాషలో శ్రమజీవుల కథలు రచించిన కథకుడు. చిత్రకారులుగా ప్రసిద్ధి పొందారు. అభ్యుదయ, ఆంధ్రపత్రిక, ప్రజాశక్తి, చందమామ మొదలైన పత్రికలలో చిత్రరచన చేశారు.

రచనలు – మూగజీవాలు, బల్లకట్టు పాపయ్య, మాగోఖలే కథలు మొదలైనవి.

39. మానేపల్లి సత్యనారాయణ (1944-1917)

కవి, కథకుడు, వ్యాస రచయిత, అనువాదకుడు, అవగాహన (ఆధునిక ఆలోచనా వీచిక) సంస్థ వ్యవస్థాపకుడు. ఆచార్య రోణంకి అప్పలస్వామి, చాసోల స్ఫూర్తితో రచయిత అయ్యారు. శ్రీకాకుళ పోరాట సాహిత్యాల మీద పరిశోధన చేశారు. అవగాహన సాహిత్య పత్రికను నడిపారు. వెలిగించే దీపాలు, మేనా, విశాఖపట్టణం, మెదడుమొక్క, సూర్యోదయం మొదలైన కవితల పుస్తకాలు, రాజీ, ఆడవాళ్లు పుట్టారు, మట్టివాసన, కర్ఫ్యూ నవలలు, ఫ్రెంచి నవల, రష్యన్ నవల అనువాదాలు మొదలైనవి. గ్రంథాలయాన్ని స్థాపించి సాహిత్య సమావేశాలు నిర్వహించారు.

40. ముట్నూరు కృష్ణారావు (1879-1945)

కృష్ణాజిల్లా జిల్లా ముట్నూరులో జన్మించారు. ప్రసిద్ధ పత్రికా సంపాదకులు. స్వాతంత్ర్య సమరయోధులు. కృష్ణాపత్రిక సంపాదకులుగా ప్రజల్లో చైతన్యం కలగచేశారు. జాతీయోద్యమానికి తోడ్పడుతూ ఈయన సంపాదకీయాలు చాలా శక్తిమంతంగా ఉండి ప్రశంసలు పొందాయి. బందరులో ఆంధ్ర జాతీయ కళాశాల స్థాపకుల్లో ఒకరు. తెలుగుభాష, దేశం, ప్రజల చైతన్య

పరిధి పెంచటంకోసం కృషి చేశారు.

41. ముద్దుకృష్ణ (1899–1973)

జ్వాలపత్రిక సంపాదకులు (1934). వైతాళికులు కావ్యసంకలనకర్త (1935). జాతీయోద్యమంలో పాల్గొన్నారు(1932–33). దాంపత్యదీపిక, అశోకం, ఉమర్‌ఖయ్యాం మొదలైన రచనలు చేసారు.

42. మునిమాణిక్యం (1898–1973) (ము.న)

మునిమాణిక్యం నరసింహారావు కథకుడు, ఉపాధ్యాయుడు, ఆకాశవాణి, విద్యావిషయక ప్రసారాల సహాయ ప్రయోక్త. ఆయన సృష్టించిన 'కాంతం' పాత్ర తెలుగు హాస్యకథా సాహిత్యంలో సుస్థిరంగా నిలిచింది. దాంపత్య జీవితాన్ని సజీవమైన వాడుక భాష, తెలుగునుడికారంతో కథలు రాసాడు. రచనలు – కాంతం కథలు, రాధబాబు, రుక్కుతల్లి, శరద్రాత్రులు, శశిరేఖ, దాంపత్యోపనిషత్తు, మానవహాస్యం (సిద్ధాంత గ్రంథం) మొదలైనవి.

43. రామవరపు వేణుగోపాలరావు (1943–1987)

ప్రముఖ జర్నలిస్టు, సంపాదకుడు, కథకుడు, నవలా రచయిత. జ్యోతి, యువ, తెలుగునాడు మాస పత్రికలకు ఆంధ్రప్రభ వారపత్రికకు సంపాదకులుగా, సేవలు అందించారు. పడగమీద మణి, పుత్తడిబొమ్మ, చీకట్లో నల్లపులి, మృత్యుప్రాంగణం, క్షణం క్షణం భయం భయం వంటి నవలలు రచించారు. 50 కన్నా ఎక్కువ కథలు రాశారు. తారాశంకర్ బెనర్జీ నవలలు కొన్ని అనువదించారు.

44. ఎం.రామకోటి (1931–2010)

నవలారచయిత, కథకుడు, కవి, మంచి వక్త, పద్య పఠనంలో దిట్ట. గొప్ప అధ్యయనశీలి, న్యాయవాది. జ్యోతినవల చాసో ముందుమాటతో ప్రచురణ పొంది పాఠకుల ఆదరణను అందుకుంది. శకటిక గొప్ప కథగా విమర్శకుల ప్రశంసలందుకుంది. రచనలు – చక్కటి రాజమార్గం, బొమ్మలకొళాయి, దెబ్బతిన్న దేవుముడు వంటి కథలతో వచ్చిన సంపుటం, గోపికాగీతాలు, దేశభక్తి గీతాలు, జోలపాటలు, స్తుతులు ఆకాశవాణిలో ప్రసారితమైనవి. రసధుని కవితా సంకలనం, మా ఊళ్లో సంక్రాంతి, నల్లనివాడు, పొడవని చుక్కలు, తొడిగే మొగ్గలు, జ్వాలాక్రాంతి, మృత్యుంజయుడు, కాలకూటం మొదలైనవి.

45. ఎం.ఎస్.ప్రకాశం (మాటూరి సూర్యప్రకాశం)

విజయనగరంలో హోల్‌సేల్ బట్టలషాపు ఉన్నవారు. విజయనగరం

ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కి చాలా రోజులు అధ్యక్షులుగా పనిచేసారు. సాహితీ సాంస్కృతిక సదస్సులకు విరాళాలు యిచ్చేవారు. అభ్యుదయ భావాలున్నవారు. జ్వాలాముఖి గారి మిత్రులు. జనసాహితీ సభలకు ఆహ్వాన సంఘ గౌరవాధ్యక్షులు.

46. రాంషా – దర్భా వేంకట రామశాస్త్రి (1924–1990)

కాకినాడలో జన్మించారు. 'అభిసారిక' ప్రచురణకర్త మరియు సంపాదకుడు. శిలాప్రతిమ, కామేశ్వరి కథ, మనస్తత్వాలు, ప్రేమపక్షులు, కామశిల్పం, సృష్టిరహస్యం, బాలవ్యాకరణం మొదలైనవి.

47. రోణంకి అప్పలస్వామి (1909–1987)

టెక్కలి దగ్గర ఇజ్జువరంలో జన్మించారు. కాశీవిశ్వవిద్యాలయం నుండి ఎం.ఎ. పట్టా పొంది మహారాజావారి కళాశాలలో 30 సం॥లు ఇంగ్లీషు విభాగాధిపతిగా సేవలు అందచేశారు. బహు భాషావేత్త. ఆంధ్రవిశ్వ విద్యాలయంలో ఎమిరిటస్ ప్రొఫెసరుగా పనిచేశారు. గ్రీకు, లాటిన్, ఫ్రెంచి, భాషల్లో నిష్ణాతులు. చాసో, నారాయణ బాబు, శ్రీశ్రీలకు మిత్రుడు. ఇంగ్లీషులో కవిత్వం రాసేరు. కేంద్ర సాహిత్య అకాదెమీ వారికి మాకియివెల్లీ ప్రిన్స్‌ని తెలుగులోకి అనువదించారు. కోడి రామ్మూర్తిగారి జీవితచరిత్రను పుస్తకంగా రచించారు.

48. వఝ్ఝల చినసీతారామశాస్త్రి (1878–1964)

బొబ్బిలి దగ్గరలో ఉన్న పాలతేరు గ్రామం స్వస్థలం. ఆంధ్ర వైయాకరణ సార్వభౌములు, వ్యాకరణ భాష్యకర్తగా ప్రసిద్ధులు. వ్యాకరణాచార్య, కళాప్రపూర్ణ బిదురులు పొందారు. కావ్య విమర్శకులు. కవి. ధర్మశాస్త్రజ్ఞులు. వచన రచయిత, ద్రావిడ భాషావేత్త. విజయనగరం సంస్కృత కళాశాలలో ఆంధ్ర పండితులుగా పనిచేశారు. రచనలు – వసుచరిత్ర విమర్శనము, కర్ణచరిత్ర గద్య కావ్యము, కారికావళీ విమర్శనము, వీరసింహుడు మంజరీ ద్విపద ప్రబంధము, స్త్రీ వివాహ వయోనియమము, ఆంధ్ర వ్యాకరణ సంహితా సర్వస్వం మొదలైనవి.

49. వసంతరావు వెంకటరావు (1909 – 1992)

విజయనగరం మహారాజా వారి కళాశాలలో ఫిజిక్సు లెక్చెరరుగా కళాశాల, అధ్యక్షులుగా సేవలు అందించారు. మద్రాసులోని తెలుగుభాషా సమితి ఆధ్వర్యంలో తెలుగు విజ్ఞాన సర్వస్వానికి ఫిజిక్సు కెమిస్ట్రీ సంపుటికి సంపాదకులు. హైద్రాబాదు తెలుగు విశ్వవిద్యాలయం వారి తెలుగు విజ్ఞాన సర్వస్వానికి ఫిజిక్సు సంపుటిని కూర్చి పెట్టేరు. 700 పైగా

వైజ్ఞానిక వ్యాసాలు రచించారు. కేంద్ర సాహిత్య అకాదెమీ తెలుగు సభ్యులుగా సేవలందించారు. భువనవిజయంలో శ్రీకృష్ణదేవరాయలు పాత్రను పోషించారు. ఈయన రచనలు – జగత్తు, జీవము, శక్తి, మరోలోకము, విశ్వరహస్యం, చంద్రుని కథ, భౌతికాధ్యాత్మిక విజ్ఞానం మొదలైనవి.

50. వరవరరావు (1940–)

ప్రముఖ కవి, సాహిత్య విమర్శకుడు, వక్త. సాహిత్య ఉద్యమాలకు దిక్సూచిగా సృజన పత్రిక స్థాపించారు. విప్లవ రచయితల సంఘం వ్యవస్థాపక కార్యవర్గసభ్యులు. ఆయన సిద్ధాంత గ్రంథం – తెలంగాణా విమోచనోద్యమం–తెలుగునవల, సముద్రం–దీర్ఘకావ్యం, సహచరులు (జైలు డైరీ) ఆయన రచనలు. మళయాళం, కన్నడం, హిందీ మొదలైన భాషల్లోకి అనూదితమయ్యాయి.

51. విశ్వనాథ సత్యనారాయణ (1895–1976)

కవి, పండితుడు, నవలారచయిత, నాటకకర్త, కథకుడు, వక్త, విమర్శకుడు. సాహిత్యంలో అన్ని ప్రక్రియల్లోనూ ఆయన విశిష్టుడు. జ్ఞానపీఠ పురస్కారాన్ని అందుకున్న మొట్టమొదటి తెలుగుకవి. వేయిపడగలు, రామాయణ కల్పవృక్షము ప్రసిద్ధ రచనలు. చెలియలికట్ట, తెరచి రాజు మొదలైన నవలలు, వేనరాజు, అనార్కలి మొదలైన నాటకాలు, కిన్నెరసాని పాటలు, కోకిలమ్మ పెళ్లి మొదలైన కావ్యాలు రచించారు.

52. విశ్వనాథ కవిరాజు (1900–47)

అసలుపేరు మల్లాది విశ్వనాథశర్మ. కంచికామకోటి పీఠాధిపతి కవిరాజు అనే బిరుదు ప్రదానం చేశారు. హాస్యనాటికలు రాసారు. అందులో 'దొంగాటకం' ఒకటి.

53. శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి (1891–1961)

తూ॥ గో॥ జిల్లాలో జన్మించారు. వాడుక భాషను సమర్థించి తెలుగు నుడికారంతో రచనలు చేసారు. వచన రచనకు వన్నె తెచ్చారు. నవలలు, నాటకాలు, కథలు రాసారు. వడ్లగింజలు, కలుపు మొక్కలు గులాబి అత్తరు మొదలైనవి ఆయన ప్రసిద్ధ కథలు. "అనుభవాలూ జ్ఞాపకాలూనూ" ఆయన ఆత్మకథ.

54. శ్రీరంగం నారాయణబాబు (1906–1961)

చాసో, రోణంకి అప్పలస్వామి గార్ల మిత్రుడు. శ్రీశ్రీ సోదరుడు. ఆధునిక

చింతనలో ముందుతరాలకు దీపధారి. కవి, కథకుడు, వక్త, గాయకుడు, నటుడు. విజయనగరంలో జన్మించారు. కవితాసమితి సభ్యులు. కవితా సంకలనం- రుధిరజ్యోతి. అధివాస్తవికతతో మౌనశంఖం గీతం రచించారు. ఎర్రబుష్షర్టు, అఖిలాంధ్ర దొంగల మహాసభ మొదలైన కథలు రాశారు. భక్త కబీరు చిత్రంలో భోగమల్లు వేషం ధరించారు. సంగీత సాహిత్యాలలో ప్రతిభావంతుడు.

55. శ్రీశ్రీ (1910-1983)

చాసో, రోణంకి అప్పలస్వామి గార్ల మిత్రుడు. శ్రీరంగం నారాయణబాబు సోదరుడు. ఆధునిక కవి, మహాకవిగా ప్రఖ్యాతుడు. కథలు, వ్యాసాలు కూడా రచించాడు. ఆయన 'మహాప్రస్థానం' కవితల పుస్తకం బహుళ ప్రచారం పొందింది. సాహిత్య అకాదెమి, సోవియట్ లాండ్, ఫిల్మ్‌ఫేర్ అవార్డులు పొందారు. సినిమాల గీత రచయితగా కూడా పేరు తెచ్చుకున్నారు. కథలు, స్వీయ చరిత్ర రచించారు. పుస్తకాలు - మహాప్రస్థానం, మరో ప్రస్థానం, ఖడ్గసృష్టి, చరమరాత్రి, అనంతం మొదలైనవి. అరసంలోను, విరసంలోనూ పనిచేశారు.

56. శ్రీవాత్సవ (1913-1961)

యండమూరి సత్యనారాయణ. కలం పేరు శ్రీవాత్సవ సత్య అనే కలం పేరుతో కూడా రచనలు చేశారు. తూర్పు గోదావరి జిల్లా పసలపూడిలో జన్మించారు. ఢిల్లీ ఆకాశవాణి కేంద్రం డైరక్టరుగా పనిచేశారు. కొన్ని ఉగాది ప్రత్యేక సంచికలలో వార్షిక సాహిత్యం సింహావలోకనం చేసారు. దీనికి ఎక్కువ గుర్తింపు వచ్చింది. ఉషః కిరణములు, శారదా ధ్వజము గ్రంథాలకి ఆంధ్రప్రదేశ్ అకాదెమి అవార్డు, వయోజనులకొరకు రాసిన పుస్తకాలకు కేంద్ర ప్రభుత్వ పురస్కారం అందుకునన్నారు.
రచనలు - నాగరిక్ పెళ్లాడే బొమ్మ, తీరని కోరిక, జలతారు జాబిల్లి, రంగురంగులపూలు, బుద్ధ భగవానుడు.

57. సి. నారాయణరెడ్డి (1931-2017)

ప్రసిద్ధ కవి, నాటకకర్త, సినిమా గీత రచయిత, గజల్లకవి. తెలుగు ప్రొఫెసరుగా, విశ్వవిద్యాలయ కులపతిగా సేవలందించారు. తెలుగు భాషా సాహిత్యాల వికాసానికి తోడ్పడ్డారు. జ్ఞానపీఠ పురస్కారాన్ని అందుకున్నారు. పద్మశ్రీ, పద్మభూషణలతో పాటు సాహిత్య అకాదెమి ఫెలోషిప్పు పొందారు. విశ్వంభర, కర్పూర వసంతరాయలు, నాగార్జున

సాగరం మొదలైన కావ్యాలు రచించారు. సినారెగా ప్రసిద్ధులు.

58. సెట్టి ఈశ్వరరావు (1917–1997)

రచయిత, విమర్శకుడు, జర్నలిస్టు, కథకుడు, సాహిత్య చరిత్రకారుడు. గేయకవి, నాటికా రచయిత. చాసోకు అత్యంత సన్నిహితులు. విజయనగరంలో చాసోతో పాటు సాహితీ చర్చల్లో ప్రముఖమైన పాత్ర పోషించారు. ఆయనా, చాసో అరసం వ్యవస్థాపనలో క్రియాశీలురు. తెనాలిలో జరిగిన అరసం తొలి సభల నుండి కార్యవర్గ సభ్యులుగా, అధ్యక్షవర్గ సభ్యులుగా, రాష్ట్ర గౌరవాధ్యక్షులుగా సేవలు అందించారు. అభ్యుదయ సాహిత్యోద్యమానికి, వామపక్ష భావజాల పురోగతికి పాటుపడ్డారు. గురజాడ రచనలను వెలుగులోకి తీసుకువచ్చారు. సంపాదకులుగా విశాలాంధ్ర ద్వారా ప్రచురించారు. కన్యాశుల్కం నాటకాన్ని నవలికగా రాశారు. విశాలాంధ్ర పక్షపత్రికను మద్రాసులో నెలకొల్పారు. సోవియట్ భూమి, సోవియట్ సమీక్ష పత్రికలకు సంపాదకులుగా మద్రాసులో పనిచేశారు. అభ్యుదయ మాసపత్రిక బాధ్యతనూ నాలుగేళ్లు మద్రాసునుండి నిర్వర్తించారు. 30 కథలు, నాలుగు నాటికలు, అనేక వ్యాసాలు, గేయాలు రచించారు.

59. సొదుం రామ్మోహన్ (1939–2008)

'విశాలాంధ్ర' పత్రికలో ఉపసంపాదకుడిగా చేసారు. అంతకుముందు ఉపాధ్యాయుడిగా పనిచేసారు. విశాలాంధ్రలో 'సామాన్యుడి డైరీ' శీర్షిక నిర్వహించారు. విశాలాంధ్ర పబ్లిషింగు హవుసు ప్రచురణల ఎడిటోరియల్ బోర్డులో పనిచేసారు. సాహిత్యావలోకనం ప్రసిద్ధ సాహిత్య విమర్శనా గ్రంథం. పాఠ్యగ్రంథంగా విద్యార్థులకు పెట్టబడింది.

60. హరీంద్రనాథ్ చట్టోపాధ్యాయ (1898–1990)

ఇండియన్ ఇంగ్లీషు కవి. నాటకకర్త. నటుడు. సంగీతజ్ఞుడు. బహుముఖ ప్రతిభావంతుడు. ప్రథమ లోక్‌సభకు విజయవాడ నియోజకవర్గపు సభ్యుడు. 93లో పద్మభూషణ్ అందుకున్నాడు. తండ్రి అఘోరనాథ్ చట్టోపాధ్యాయ. సైంటిస్టు, ఫిలాసఫర్, విద్యావేత్త. తల్లి బరదసుందరీ దేవి. కవయిత్రి, గాయకురాలు అక్క భారతకోకిల సరోజినీ నాయుడు. భార్య కమలాదేవి చట్టోపాధ్యాయ. మహిళా నాయకురాలు, సోషలిస్టు. ఈయన భీమిలి, విజయనగరం వస్తూ వుండేవారు. చాసో, నారాయణ బాబులతో కలిసి విజయనగరం గంటస్థంభం దగ్గర జీళ్లు కొనుక్కుని

తింటూ ఇంగ్లీషు కవితలు అభినయిస్తూ ఆలాపించేవారు. హిందీలో పిల్లల పాటలు రాశారు. రైలుగాడీపాట ప్రసిద్ధమైనది. సినిమాల్లో నటించారు.

రచనలు : ది ఫీస్ట్ ఆఫ్ యూత్, ది మాజిక్ ట్రావెల్, ఎన్షెంట్ వింగ్స్, వర్జిన్ అండ్ వైన్ యార్డ్స్, ఎ బర్డ్ సేంగ్ అన్ ఎబౌ మొదలైనవి.

1. **Andrē Breton (1896-1966) (ఆంద్రీ బ్రిటన్)**
ఫ్రెంచి రచయిత. కవి. వ్యాస రచయిత. ఫాసిజానికి వ్యతిరేకి. ఆయన సర్రియలిజాన్ని Pure psychic automatismగా నిర్వచించాడు. రచనలోగాని, మరో విధమైన పద్ధతిలోగాని వాస్తవంగా మనసు వ్యవహరించే తీరును వ్యక్తపరచడం అన్నాడు. 1966లో పారిస్‌లో చనిపోయాడు.

2. **Aristotle (384BC-322BC) (అరిస్టోటిల్)**
గ్రీకు ఫిలాసఫర్, సైంటిస్ట్. స్టాగిరా అరిస్టోలెవిస్, గ్రీసు (Stagira Aristolelis) లో జన్మించాడు. చాల్‌సిస్, గ్రీసు (Chalcis, Greece) లో చనిపోయాడు. ఈయన మీద ప్లేటో, సోక్రటీస్, డెమొక్రటీస్, హిస్టోక్రేట్స్, ఎపిక్యూరస్ మొదలైనవారి ప్రభావం వుంది. రచనలు : పోలిటిక్స్ (Politics), ది పోయటిక్స్ (The Poetics), అరిస్టోటిల్స్ మెటాఫిజిక్సు (Aristotles Metaphycis) మొదలైనవి.

3. **Benzene ring (బెంజిన్ రింగు)**
ఇది ప్రధానమైన ఆర్గానిక్ కెమికల్ కాంపౌండ్. బెంజీను మాలిక్యూర్ 6 కార్బను ఆటమ్స్, ఒక్కొక్కదానికి 1 హైడ్రోజన్ ఆటమ్ జోడించబడి ఉంటుంది. ఈ ఆరు కార్బను ఆటమ్స్ రింగుగా సింగిల్, డబుల్ బాండ్సు ఒకదాని తర్వాత ఒకటి వరసగా ఏర్పడతాయి.

4. **Charles Laughton (1899-1962) (చార్లెస్ లాఫ్టేన్)**
ఫిల్మ్ నటుడు, ఇంగ్లీషు అమెరికన్ రంగస్థల నటుడు. ఫిల్మ్ డైరక్టరు, నిర్మాత, స్క్రీను రచయిత. రాయల్ అకాడెమి ఆఫ్ డెమెటిక్ ఆర్ట్ లండన్‌లో శిక్షణ పొందాడు. నటుడిగా 1926లో రంగస్థలం మీదకు వచ్చాడు. పెరఫెక్షనిస్టు. ఇతని సినిమాలు –ది నైట్ ఆఫ్ ది హంటర్–1955, విట్‌నెస్ ఆఫ్ ప్రాసిక్యూషన్–1957, ది హంచ్‌బేక్ ఆఫ్ నాటర్‌డమ్–1939

5. **Il-Migilior Fabb'ro (ఇల్–మిగిల్యిర్ ఫాబ్రొ)**
టి.ఎస్.ఇలియట్–'ది వేస్ట్ లాండ్' కావ్యారంభం, సమాప్తి రెండూ డాంటే, డేనియల్ ఆకరాలతో ఉంటాయి. ఇలియట్ తన వేస్ట్‌లాండ్ కావ్యాన్ని ఎజ్రాపౌండ్‌కు అంకితం యిస్తూ రాసినది డాంటే డేనియల్‌ని అన్నమాటే. Miglior Fabb'ro అంటే The better crafts man అని అర్థం.
Il = he; miglior = better

Fabb'ro - Fabricatior
For E.P., Miglior Fabb'ro } ఇలియట్ రాసినది
From T.S.E.

6. **James Joice (జేమ్స్ జాయస్) (1882–1941)**

పూర్తిపేరు జేమ్స్ జాయస్ అగస్టీన్ ఎలాయాసిస్ (James Joyce Augustine Aloysius) ఐర్లండు దేశపు 20వ శతాబ్దపు ప్రఖ్యాత ఆధునిక రచయిత. రచనలు – ప్రఖ్యాత నవల – యులిసిస్ (Ulysses), డబ్లినర్స్ (Dubliners), ఎ ప్రోట్రేట్ ఆఫ్ ది ఆర్టిస్టు యాజ్ ఎ ఎంగ్‌మాన్ (A Protrait of the Artist as a Youngman), ది డెడ్ (The Dead) ది సిస్టర్స్ (The Sisters).

7. **Louis Macneice (లూయిస్ మాక్‌నీస్) (1907–1963)**

ఫ్రెడ్రిక్ లూయిస్ మాక్‌నీస్ ఐరిష్ కవి. నాటకకర్త. ఐర్లండ్ బెల్‌సాస్ట్‌లో జన్మించాడు. ఆడెన్ గ్రూపులోని (డబ్ల్యు.హెచ్.ఆడెన్, స్టీఫెన్ స్పెండర్, సిసిల్ డే లూయిస్) 1930ల్లో జూనియర్ మెంబరు.

8. **Raconteur (రాకంన్‌టిర్)**

ఈమాట ఫ్రెంచి భాష నుండి ఇంగ్లీషులోకి వచ్చింది. పాత ఫ్రెంచి క్రియ raconter దాని అర్థం 'చెప్పడం' 'to tell'. Raconter అంటే దైనందిన జీవితంలో నుండి కథలు చెప్పడంలో ప్రజ్ఞ కలవాడు. నేర్పరి అని అర్థం. కథా కథన కుశలుడు.

9. **సర్రియలిజమ్**

అధివాస్తవికత, చేతన, అచేతన అవస్థలని కలిపే ప్రక్రియ. వాస్తవానికి కల్పనకి మధ్య వారధి. 1920లో వచ్చిన సాంస్కృతిక ఉద్యమం. ఫ్రెంచ్ కవి, రచయిత, విమర్శకుడు ఆంద్రీ బ్రిటన్ (Andre Breton) వ్యవస్థాపకుడు. 1924లో సర్రయలిస్ట్ మేనిఫెస్టో ప్రచురించాడు. కొత్తరకమైన వ్యక్తీకరణ ప్రయోగంలోకి తెచ్చారు. ఫ్రెంచి, ఆంగ్ల కవులు లూయిస్ ఆరగాన్ (Louis Aragan), పాల్ ఎల్యూర్డ్ (Paul Elurd)లు ఫ్రాయిడ్ (Froid) మనోవైజ్ఞానిక సిద్ధాంతంతోను, కలల అధ్యయనంతోను, కారల్‌మార్క్స్ రాజకీయ భావాలతోను ప్రభావితులయ్యారు. ఆంద్రీబ్రిటన్ సర్రయలిజాన్ని ప్యూర్ సైకిక్ ఆటోమేటిజమ్ (Pure Psychic Automatism) అని నిర్వచించాడు.

10. **Tafari-Hail-Lasky**

ఇథోపియా దేశపు ఆఖరి సామ్రాట్టు. Lij Tafari Ma konnem Wordemikael (1882-1975). ఈయన మరో పేరు Hail-Selassie.

వివేకవంతుడు. తెలివైనవాడు. అల్పవయస్సుల్లోనే విదేశీభాషలపైన పట్టు సాధించాడు. Tafari అంటే 'అమ్‌హారిక్' లో భక్తిపూర్వక సంభ్రమం కలిగించేవాడని అర్థం. రోణంకి అప్పలస్వామి గారికి విదేశీ భాషల పయిన ఉన్న పట్టుని చూసి ఆయనని శ్రీశ్రీ, చాసో, Tafari Hail-Selassie అని అనేవారు. Tafari Hail-Selassie ని జమైకన్ మతానుయాయులు దేవుని పుత్రుడని భావించేవారు. చక్రవర్తి పుట్టిన స్థలం నుండి వచ్చింది. 'ఆమ్‌హరిక్'లో ప్రిన్స్ టఫారీ అని అర్థం.

11. The great Masterbator

ఇది Salvador Dali తైలవర్ణ చిత్రం. సాల్వడార్ డాలీ స్పానిష్ సర్రియలిస్టు చిత్రకారుడు. 11 మే 1904 న Figueres Eatalonia లో జన్మించారు. 23 జనవరి 1989 లో మరణించారు. ప్రసిద్ధ చిత్రాలు – ది ప్రెసిస్టెన్స్ ఆఫ్ మెమొరి (The persistance of Memory –1931), బీన్స్ (Beans), ప్రిమోనిషన్ ఆఫ్ సివిల్ వార్ (Premonition of Civil War – 1936), ది గ్రేట్ మాస్టర్‌బేటర్ (The great Masterbator), ది ఎలిఫెంట్ (The Elephant) మొదలైనవి. ఈయన ప్రతీకలు – Water Elephant, Egg. క్యూబిజమ్, డాడాయిజమ్, సర్రియలిజమ్‌ల చిత్రాలు ప్రతీకలతో చిత్రించినవి.

12. Tristan Tzara (అసలు పేరు **Samuel Rosenstock)(1896–1963)** రొమానియన్ కవి. వ్యాసరచయిత. యాంటీ ఆర్ట్ మువ్‌మెంట్ డాడాయిజం వ్యవస్థాపకుల్లో ఒకడు. దానికి గొప్ప వ్యాఖ్యాతగా ప్రఖ్యాతమైన వాడిగా పరిగణించబడ్డాడు. మాతృభాష ఫ్రెంచి. పుస్తకాలు – సెవెన్ మేనిఫెస్టోస్ డాడా (Seven manifestos Dada –1924), వేర్ ద వుల్వ్స్ డ్రింక్ (Where the Wolves drink –1933), నూన్ వన్ (Noon Won –1939).

13. Ulysses (యులిసెస్)

ఐరిష్ రచయిత జేమ్సు జాయిస్ రచించిన ప్రఖ్యాత నవల. స్ట్రీమ్ ఆఫ్ కాన్షస్‌నెస్ (Stream of Consciousness) శైలిలో రాసిన రచన. అమెరికన్ పత్రిక 'ది లిటిల్ రివ్యూ' (The Little Review) లో ధారావాహికగా వచ్చిన తర్వాత పారిస్ నుండి పుస్తకరూపంలో ప్రచురించబడింది. ఒకే ఒకరోజున (జూన్ 16–1904) జరిగినట్టు చెప్పిన వాస్తవికవాద నవల. ఈ నవల రాసిన జాయిస్ ఆధునికవాదానికి వైతాళికుడుగా ప్రసిద్ధుడయ్యాడు. ఆ తర్వాత టి.యస్. ఇలియట్ – వేస్ట్‌లాండ్ (Waste Land) 1922లోనూ,

వర్జీనియావుల్ఫ్ – మిసెస్ డాలొనే లోను మోడర్నిస్టు మువ్‌మెంట్‌లో వచ్చాయి.

14. W.H.Auden (డబ్ల్యు.ఎచ్.ఆడన్ 1907–1973)

ఆంగ్లో అమెరికన్ కవి. 1930లో తన మొదటి పుస్తకం పోయెమ్ (poems) 23 సంవత్సరాల వయస్సులో అచ్చువేసుకున్నాడు. లెఫ్ట్‌వింగ్ రైటర్ (Leftwing Writer) గా ప్రసిద్ధుడు. 20వ శతాబ్దపు ప్రముఖమైన ముగ్గురు కవుల్లో ఒకడు. (Yeats, Eliot, Auden) ఈయన మిత్రుల బృందాన్ని – స్టీఫెన్ స్పెండర్, సిసిల్ డే లూయిస్, లూయిస్ మెకనీస్ లని ఆడెన్ గ్రూపు అనేవారు. ఆ గ్రూపుకి ఆయనే నాయకుడు.

15. William Saroyan (విలియమ్ సారోయన్ 1908–1981)

అమెరికన్ నాటక కర్త, రచయిత. ఆర్మేనియన్–అమెరికన్ జీవిత నేపథ్యంతో రచనలు చేశాడు. రచనలు – ది డేరింగ్ యంగ్ మాన్ – 1934 (The Daring Youngman), మై నేమ్ ఈజ్ అరామ్ – 1937 (My name is Aaram), ది హ్యూమన్ కామెడీ – 1943 (The Human Comedy) దీనిని ఫిల్ముగా తీసారు. ఉత్తమకథ పురస్కారం వచ్చింది. పాపా యు ఆర్ క్రేజీ (Papa You are crazy), మమా ఐ లవ్ యూ (Mama I love you) మొదలైనవి.



పత్రికలు, పుస్తకాలు, సంస్థలు

ధంకా (1934) :

మద్రాసు (1934) నుంచి వెలువడేది. బుక్కపట్నం తిరుమల నరసింహాచార్యులు సంపాదకుడు. ధంకాచారి అనేవారు. రాజకీయ సంబంధమైన విషయాలకు, సాహిత్య విషయాలకు సమప్రాధాన్యం యిచ్చిన మాసపత్రిక. 1960 దాకా వెలువడింది.

తెలుగుతల్లి (1938) :

అరసం పత్రిక, సికింద్రాబాద్ నుంచి వెలువడేది. మాస పత్రిక సంపాదకులు రాచమళ్ల సత్యమతీదేవి. 1938 మంది 49 వరకు వచ్చింది. 44–46 మధ్య శెట్టి ఈశ్వరరావు సంపాదకత్వం వహించారు. సంస్కరణాభిలాషతో నడిచేది.

ఆనందవాణి (1939) :

ఉప్పలూరి కాళిదాసు మద్రాసులో (1939) స్థాపించిన వారపత్రిక. విజ్ఞానం, వినోదం, వికాసం కలిగించే రచనలందించిన రచయితలను ప్రోత్సహించేది. 1960లో హైదరాబాద్‌కి కార్యాలయం మారింది. 1970 లోపే ఆగిపోయింది.

తెలుగుస్వతంత్ర (1940) :

1940లో ప్రారంభమైన వారపత్రిక. ఖాసా సుబ్బారావు స్థాపకుడు, సంపాదకుడు గోరాశాస్త్రి (గోవిందుని రామశాస్త్రి). ప్రఖ్యాత సాహితీవేత్తల రచనలు ఇందులో వచ్చేవి. గోరా శాస్త్రి నిర్వహణలో పత్రిక ఎంతో పేరు పొందింది.

సృజన (1966) :

నవంబర్‌లో త్రైమాసిక పత్రికగా ప్రారంభమై 1971 నుంచి మాసపత్రికగా మారింది. వరంగల్ నుంచి వెలువడేది. సంపాదకుడు పెండ్యాల వరవరరావు. సాహిత్య ఉద్యమాలకు దిక్సూచిగా నిలబడింది.

కళాకేళి (1968–71) :

సాహిత్య మాసపత్రిక, సంపాదకుడు ఆవంత్స సోమసుందర్. పిఠాపురం నుండి వెలువడేది.

లక్ష్మణరాయ సంచిక (1944) :

కొమర్రాజుల వేంకట లక్ష్మణరావు (1877–1923) బహుభాషా పండితుడు, చరిత్ర పరిశోధకుడు. మునగాం జమీందారుకి దివాను. 'లక్ష్మణ రాయవ్యాసావళి' రెండు భాగాలుగా అచ్చయింది.

కొండుభట్టీయం (1906) :

గురజాడ రచన (నాటకం), అసంపూర్ణం. తనకాలపు సమాజంలోని అవకతవకల్నీ అవినీతిని చిత్రించాడు. వైదికవృత్తిలో ఉంటూ పరమభ్రష్టుడైన కొండుభట్టుకథ – ఇందులో మంజువాణి వేశ్య – మరో ప్రధానపాత్ర.

సుభద్ర (1913) : గురజాడ రచన – ఇది అసంపూర్ణం.

అర్జునుడు, సుభద్రల కల్యాణ కథవస్తువు. సంప్రదాయ పద్యకావ్యమైన రచనలో కొత్త ఒరవడి కనిపిస్తుంది.

మాటామంతీ – గురజాడ వ్యాసాలు :


1. మాటామంతీ	– 24–11–1960	గ్రామ్యశబ్ద విచారణము
2. మాటామంతీ	– 29–12–1910	ఆకాశరామన్న ఉత్తరాలు
3. మాటామంతీ	– –	ఆంధ్ర సాహిత్యపరిషత్
4. మాటామంతీ	– –	వాడుక భాషలు – గ్రామ్యము
5. మాటామంతీ	– –	యిద్దరు రాజులు

నటాలి :

రెండో ప్రపంచ యుద్ధకాలంలో (1939–45) అబ్బూరి రామకృష్ణారావు గారు స్థాపించిన నాటక సంస్థ. మిత్ర రాజ్యాల విజయం కోసం ప్రచారం చేయడం ఈ సంస్థ కార్యక్రమం. అందులో భాగంగా మద్రాసులో 2–4–1944 లో కన్యాశుల్కం ప్రదర్శించారు.

వాహిని :


మంచి సినిమాలు తీసిన నిర్మాణ సంస్థ. అధినేత బి.ఎన్.రెడ్డి, తొలిచిత్రం 'వందేమాతరం' (1939).



Received Your Letter...

- Chaganti Somayjulu

A Collection of Letters between Chaso and Friends)



Madras
August 25th

Sri Sri.

నీ ఉత్తరం అందింది... చాగంటి సోమయాజులు

కూర్పు : చాగంటి తులసి

Price : Rs. 350/-

Print Point, Vzm_220456